నవంబర్, 2009

వెల: రు.8/-

కథాకేళి

తెలుగు కథానికల
సమాహారం

Dr. NIRMALA DEVI
J.C.T. HOSPITALS, ELURU

NIMMY

Packaged Drinking Water

R.O. Processed • U.V. Treated • Ozonized

ఆరోగ్యకరమైన వాతావరణంలో మంచి నాణ్యతలతో సుశిక్షితులైన సిబ్బంది పర్యవేక్షణలో తయారుచేస్తున్నాం.

ఆర్డర్లపై 20 లీ. బబుల్ టాప్స్,
1 లీ., 1/2 లీ. బాటిల్స్, 200 ఎం.ఎల్. పౌచెస్
నిమ్మి ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్
మీరు కోరిన చోటికి అందించగలము



Sri Kanaka Mahalaxmi

TECHNOSYS AQUA MINERALS & FOODS

R.S.No. 804, VATLURU,
Near CRR Engg. College, ELURU. W.G.Dt.

కేవలం రు.1,000/- పెట్టుబడితో డీలర్‌షిప్.
సంప్రదించండి...
Ph.: 98854 51933
98854 51939, 08812-236029

వివాహాది శుభ కార్యక్రమములకు ఆర్డర్‌పై సప్లయి చేయబడును

KRSA101M

Dr. POTLURI VENKATA DURGA RAO BDS, MDS.
Dental Surgeon & Periodontist

Dr. POTLURI SRILATA BDS.
Dental Surgeon



Treatment Spectrum

- Dental X Ray ■ Intra oral camera Diagnosis ■ Ultrasonic Scaling
- Gum diseases & loose teeth.... Flap surgery & bone grafting (Periodontal Surgery)
- Replacement of missing teeth by fixed or removal (Crown & Bridge prosthesis)
- Complete dentures ■ Dental implants ■ Pediatric dentistry ■ Root Canal treatment
- Correction of proclained or irregularly arranged teeth (Orthodontic Treatment)
- Cosmetic dentistry ■ Tooth color dental fillings ■ Ceramic lamination ■ Bleeching ■ Dental tattoo ■ Esthetic surgery
- Correction of facial deformities ■ Extractions
- Major & Minor Oral Surgery ■ Dental lasers

Ttreatment done under complete hygenic conditions & thorough sterilisation

Special care & attention to senior citizens, medically comprimised patients

MAHANAGAR SUPER SPECIALITY DENTAL CARE

THE ORAL & DENTAL HEALTH CARE CENTRE

8-2-293/K/306/1, 1st Floor, Srinagar Colony Main Road
Kamalapuri Colony x Roads, Opp: Bawarchi Restaurant
Hyderabad - 500 073

☎ 23541997 Res: 23813838

Equipped with State of the Art Instruments to resolve the Dental Problems with the help of Experienced Doctors

రచనలకు రచయితలకు సూచనలు

'కథాకేళి'లో ప్రచురణకు రచనలు పంపేవారు క్రింది విషయాలు గమనించవలసిందిగా మనవి.

★ సరదాగా చదువుకోవడానికి ఉపయోగపడుతూనే ఎంతో కొంత సమాజహితం కోరే కథలకు, హాస్యకథలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

★ అనువాద / అనుసరణ కథలు అనుమతించబడవు

★ కథ సైజుపై ఎలాంటి నియమాలూ లేనప్పటికీ చిన్న కథలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

★ రచనల ఒరిజినల్ వ్రాత ప్రతులు మాత్రమే పంపించాలి. జెరాక్స్ కాపీలు అనుమతించబడవు.

★ రచనలు అరఠావు లేదా ఎ4 సైజు పేపరుపై ఒక్కవైపునే వ్రాసి, వీలైనంత వరకూ కొట్టివేతలు, దిద్దివేతలూ లేకుండా ఉండాలి.

★ నచ్చిన కథకు అవసరమైన మార్పులు చేసుకునే హక్కు మాకు ఉంటుంది

★ ప్రచురించిన ప్రతి కథకూ పారితోషికం ఇవ్వడమే గాక ఆ నెల నుంచి సంవత్సరం పాటు పత్రికను ఉచితంగా పంపిస్తాం.

కార్టూన్లు, జోక్స్:

★ కార్టూన్లు, జోక్స్ నిరభ్యంతరంగా పంపవచ్చు (కార్టూన్స్ 11x7 సైజుకి వచ్చేలా బ్లాక్ & వైట్‌లో ఉండాలి.)

పుస్తక సమీక్షలు:

★ పుస్తక సమీక్షల నిమిత్తం కొత్తగా విడుదలైన పుస్తకాలు మాత్రమే (రెండు కాపీలు) పంపాలి.

★ విడుదలైన నెలరోజులలోపుగా పంపించాలి.

సభలు / సమావేశాలు:

★ సాహిత్య కార్యక్రమాల వార్తలు, ఫొటోలు కూడా పంపవచ్చు.

★ కార్యక్రమం జరిగిన తేదీ, స్థలం మొదలైన వివరాలతో కార్యక్రమం జరిగిన 15 రోజులలోపుగా పంపించాలి.

★ ఫొటో వెనుక సందర్భం, ఫొటోలోని వ్యక్తుల పేర్లు వివరంగా వ్రాయాలి.

సంపుటి : 4
సంచిక : 7
నవంబర్, 2009
ఎడిటర్: యం. నాగకుమారి

కథాకేళి
మాసపత్రిక

'తెలుగు'కి 'తెగులు'!

'దేశభాషలందు తెలుగు లెస్స...', 'తేనెకన్న తియ్యనైనది తెలుగు భాష...' ఇటువంటి వాక్యాలు చూసి మనం పొంగిపోతూంటాం. గర్వపడుతూంటాం. కానీ ఇవన్నీ ఇప్పుడు సభలు, ఉపన్యాసాలకే పరిమితమైపోతున్నాయని అనేక సంఘటనలు ఋజువు చేస్తున్నాయి.

ఇంగ్లీష్ మీడియం పాఠశాలల మోజు ఇప్పుడు కొత్తేమీ కాదు. తెలుగు మీడియం పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులందరి పిల్లలూ దాదాపు ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లోనే చదువుతుంటారనేదీ జగమెరిగిన సత్యం.

పెరుగుతున్న సాంకేతికాభివృద్ధి, గ్లోబలైజేషన్ పుణ్యమా అని ఇంగ్లీష్ చదువుకున్న ప్రాముఖ్యతనీ కొట్టి పారేయలేం. ఉన్నత చదువులకు వెళ్లేవారికి ఇంగ్లీష్ మీడియం అవసరం ఎంతైనా ఉందనే విషయమూ కాదనలేని సత్యం.

అయితే తమ భావాలను కనీసం మాతృభాషలో కూడా స్పష్టంగా వ్యక్తం చేయలేని చిన్నారులపై బలవంతంగా ఇంగ్లీష్‌ని రుద్దాలనుకోవడం ఎంతవరకూ సమంజసం? ఈ సమస్య ఇప్పుడు కొత్తదేమీ కాదు. అనేక ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో తెలుగు మాట్లాడితే జరిమానాలు విధించే సంస్కృతి చాలా కాలంగా ఉన్నదే. అయితే అది ఇప్పుడు శృతిమించి, మెడలో బోర్డులు వేలాడదీయడం వరకూ వచ్చింది. తెలుగు మాట్లాడుతున్న పసివాళ్ల మెడలో 'ఐ నెవ్వర్ స్పీక్ ఇన్ తెలుగు' అని వ్రాసిన బోర్డులు వ్రేలాడదీయడం వెనుక పాఠశాల యాజమాన్య ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోకూడదు. సంబంధిత ఉపాధ్యాయులను ఉద్యోగం నుంచి తొలగించడం అనేది కేవలం కంటి తుడుపు మాత్రమే.

అసలు మన ప్రభుత్వ విధానాలు తెలుగుని ప్రోత్సహించే విధంగా ఉన్నాయా? ఇది మన నాయకులు తమను తామే ప్రశ్నించుకోవలసిన అంశం. పాఠశాలల్లో 'మా తెలుగు తల్లికి...' పాడిస్తే దీనికి పరిష్కారం లభిస్తుందనుకోవడం తెలివితక్కువతనమే కాదు - రాజకీయ చిచ్చుకు ఆజ్యం పోసినట్లే. తొందరపాటు ప్రకటనలు కాదు - చిత్తశుద్ధి గల కార్యాచరణ కావాలి.

ముఖచిత్రం: 'బాలల చాచాకు బంగరు జేజేలు' చిత్రకారుడు: డా॥ ఉదయ్
కథలకు చిత్రాలు: పాణి, ఎ.వి.ఎమ్., చందు పేజి లే-అవుట్: గిరిధర్

Printed, Published and Owned by M. Rama Rao and Printed at Ratna Printing Works, 28-19-29, Janda Street, Arundel Pet, Vijayawada - 2. A.P. and Published at 29-25-43A, Vemuri Vari Street, Suryarao Pet, Vijayawada - 520 002. A.P. Editor: M. NAGAKUMARI



దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన శిరంశెట్టి కాంతారావుగారి కథ 'నేలమీది జాబిలి' మానవీయ కోణాన్ని స్పృశిస్తూ హృదయాన్ని కదిలించే ఆర్ద్రతతో నిండివుండి బహుమతికి వందశాతం న్యాయం చేకూర్చుంది. మీ ఎంపిక చాలా బావుంది. మిగిలిన కథలు ఎప్పుడెప్పుడు చదువుతామా అని ఎదురుచూసేలా చేసింది. అక్టోబర్ నెల కథలన్నీ బావున్నాయి.

– సి. రాజారాం, నెల్లూరు
– కోలా సుబ్రహ్మణ్యం, విజయవాడ
– కలిదిండి మాలతీలత, హైదరాబాద్

వి.వి. సుబ్బరాజుగారి 'ఓ క్లియరెన్స్ సేల్ కథ' సమాజంలో పెళ్లిళ్ల విషయంలో మారుతున్న ధోరణులకు అద్దంపట్టింది. సమస్యకి హాస్యాన్ని జోడించి చెప్పిన తీరు బావుంది. అలాగే 'అత్తగారి పెత్తనం కథ' మారితీరాల్సిన అత్తల ధోరణిని ఎత్తిచూపింది. ఈ కథలో కోడలు బాధపడితే, దీనికి విరుద్ధంగా 'ప్రతిబింబాలు' కథలో కోడలి ధోరణికి బాధపడిన అత్తగారు, 'నేనూ ఇట్లాగే కేరియర్ తోసిపారేస్తాలే...' అన్న మనవడి మాటలకు స్పందించి వాస్తవంలో కొచ్చిన కొడుకు, కోడళ్ల తీరు సమాజానికి చక్కని సందేశాన్నిస్తున్నాయి. మనం ప్రేమని పంచితేనే... దాన్ని తిరిగి అందుకోగలమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలి. అప్పుడే వృద్ధాశ్రమాల అవసరం తగ్గుతుంది. కథల ఎంపిక చాలా బావుంటోంది. అభినందనలు.

– కె.వి. సీతారాం, అనకాపల్లి

పాఠకులకు చక్కని కథలు అందించడమే కాకుండా, కథకులను కథాకేళి ప్రోత్సహిస్తున్న తీరు ప్రతి పత్రికా అనుసరించదగ్గదిగా ఉంటోంది. ఇటువంటి కథల పత్రిక పదికాలాలపాటు మనగలగడానికి పాఠకుల స్పందన ఎంతో అవసరం. మనదైన తెలుగుని మనమధ్య ఉంచడానికి చేస్తున్న ఈ చిరు ప్రయత్నాన్ని మనసారా అభినందిస్తున్నా.

– ఎ. రాజమౌళి, కరీంనగర్

దీపావళి సుందరితో వెలసిన తాజా సంచిక బావుంది. కార్టూన్లు బావుంటున్నాయి. శాంతదుర్గ మంగేష్ ఆలయాన్ని రచయిత స్వయంగా దర్శించి వెలువరించిన విశిష్ట కథాంశం ఆకట్టుకుంది. ఎడిటోరియల్, రాజకీయకేళి బావున్నాయి.

– వాస్తు రామచంద్ర, నెల్లూరు

దీపకన్య ముఖచిత్రంతో వెలువడిన అక్టోబర్ సంచిక దీపావళిని ముందుగానే ముంగిట నిలిపింది. కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా మొదటి బహుమతి పొందిన 'నేలమీది జాబిలి' బక్కమనుషుల పెద్దమనసుని అందంగా ఆవిష్కరించింది. జాబిలి ఆకాశంలో కాదు నేలమీదా ఉంటుందన్న నిజాన్ని కళ్లకు కట్టింది. కథ చదివిన మనసుని జాబిలి చల్లదనం మెల్లగా తాకింది.

దొంగలు నిజంగానే పడ్డారు మంచి హడావిడి చేసింది. ఏకబిగిన చదివించింది. మనలో చాలా మందికి ఈ ఎక్స్‌పీరియన్స్ ఏదో ఒక సమయంలో ఎదురయ్యే ఉంటుంది. పోలీసులా మజాకానా! వాళ్లని మోసగించడం మామూలు వాళ్లతరమా? కథని నడిపించిన తీరు బావుంది.

– బత్తిన రమణమూర్తి, హైదరాబాద్

ఆడవాళ్ల మనస్సుల్లోకి పరకాయప్రవేశం చేసి బహుశా ఆ రోజుల్లో వాళ్లు ఆలోచించడానికి కూడా సాహసించని రీతిలో వారికోసం ఆరాటపడి రాసిన గోపీచంద్‌గారి 'సంపెంగపువ్వు' సువాసన పరిసరా

కథాకేళి

సంవత్సర చందా
రు. 80/- మాత్రమే

మీ చందాలను ఈ క్రింది చిరునామాకు M.O. చేయండి. (హైదరాబాద్/విజయవాడ/గుంటూరు/తెనాలి చెక్కులు కూడా అంగీకరించబడతాయి).

CRESCENT PUBLICATIONS
29-25-43A, Vemuri Vari Street
Suryarao Pet, VIJAYAWADA - 520 002
Phone: 0866 - 6663666, Fax: 6640666

ల్ని సువాసనభరితం చేసింది. ఆచారాల చట్రంలో బిగిసి ఉక్కిరిబిక్కిరి అవుతున్న అతివలు ఆనాడు ఈ కథ చదివి ఎంత ఉల్లాసభరితులు అయివుంటారో ఊహించుకుంటే గోపీచంద్‌గారి మీద ప్రేమ రెట్టింపు అవుతోంది. ఇటువంటి కథలు చదివే అవకాశాన్ని కల్పిస్తున్న 'కథాకేళి'కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

– బి. రజని, రాజమండ్రి

కె.బి. కృష్ణగారి 'రివర్స్‌గేర్' కథ ఈనాటి ఆడపిల్లలు దొంగ ప్రేమికుల పట్ల ఎంత అలర్ట్‌గా ఉండాలో హెచ్చరిస్తోంది. తల్లిదండ్రుల కళ్లుకప్పి ఏదో సాహసం చేస్తున్నామనుకునే ఆడపిల్లలు తాము వెళ్లే మార్గం గురించి మరోసారి ఆలోచించ వలసిన అవసరాన్ని ఈ కథ చెబుతోంది. 'అంద మైన మలుపు' సినిమాటిక్‌గా ఉంది. 'నేనుసైతం...' సమాజానికి ఏదైనా చేయాలనే తపనగల వ్యక్తులను కర్తవ్యోన్ముఖులను చేయడానికి ప్రోత్సహిస్తోంది. ఆలోచనే కాదు... ఆచరణా ముఖ్యమని అందరూ గుర్తించి మన అడుగులు అటుగా పడాలి. ముఖ చిత్రాలు 'కథాకేళి' ప్రత్యేకతను చాటుతున్నాయి.

–సృజని నిమ్మగడ్డ, చిలకలూరిపేట

'కథాకేళి' కొత్త రచయితలను ప్రోత్సహిస్తున్న తీరు నిజంగా అభినందించదగ్గ విషయం. తమ రచనలను అచ్చులో చూసుకోవడం చాలామందికి నెరవేరని కలే. అటువంటి వారిని ప్రోత్సహించి కొత్తవారికి అవకాశం కల్పిస్తున్న కథాకేళిని తప్పక అభినందించి తీరాలి.

– వై. యశోదాదేవి, విజయవాడ

తాత్కాలిక ఆకర్షణలకు లొంగిపోయి నిస్సహాయులుగా, నిర్భాగ్యులుగా మిగిలిపోతున్న ఆడవాళ్లని చూస్తే జాలేస్తుంది. ఎవరికివారు స్వతంత్రులైన చిన్న కుటుంబాలు, ఆజమాయిషీ, ఆలోచన చెప్పే పెద్దవారికి కుటుంబాలలో చోటులేకపోవడం ఎంత లోటో 'శిధిలాలయంలో శివుడు' కథలో రాజేశ్వరి పాత్ర తెలుపుతోంది. రాజేశ్వరి కథ చదివి కోపం రాలేదు. జాలే వేసింది. ఎవరు వీళ్లకి మంచిచెడ్డా చెప్పి మంచిదారి చూపించగలరు?

– మాకిరెడ్డి శ్రీలక్ష్మి, రమణ, పంగిడి

ఈ సంచికలోని కథల వరుస

మానవుని మూల్యం
ముమ్మనేని నాగేశ్వరరావు 10

పరమాణువు [illegible]
[illegible] 14

నీలిచందమామ
వాణిశ్రీ 20

అమ్మ బామ్మర్దీ
జె. మాలతి 25

చదువు విలువ
వై.కె. మూర్తి 30

ఐదు మూడు లేదా పగ
ఇచ్ఛాపురపు రామచంద్రం 34

కామేశం - శిష్యుల సన్మానం
కొత్తపల్లి ఉదయ్‌బాబు 39

[illegible]
[illegible] 44

ధర్మపెబువు
బి.వి.ఎస్. లక్ష్మి 52

ఆకలి
మ. రుక్మిణీగోపాల్ 55

ఎండలు ఎండలు
అమృతపాణి 58

విపంచి
కోకా విమలకుమారి 64

సన్మానంలో బ్రేక్
కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి 69

సుమ చెప్పింది
బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు 72

సిపాయి కథలు
కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 75

నమ్మాల్సిందేనండోయ్!
డా॥ సాయి అయితిక 78

వందేళ్ల ప్రగతిపథంలో తెలుగు కథానిక 89

రాష్ట్ర కాంగ్రెస్‌లో ఆసక్తికర పరిణామాలు

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి హఠాన్మరణంతో రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలలో ఆసక్తికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన రోశయ్య 'వటుడింతై...' అన్న రీతిలో నానాటికీ బలపడుతూ్ఉండడం, ఆయనకు అధిష్టాన వర్గం సంపూర్ణ ఆశీస్సులు అందిస్తూ, మీ వెనుక మేమున్నాం అని భరోసా ఇవ్వడంతో రాష్ట్ర కాంగ్రెస్ కథ ఎటువంటి ఆసక్తికరమైన మలుపులూ లేకుండా సాఫీగా సాగిపోతోంది. దీనికి తోడు 'నిదానమే ప్రదానం' అనే పంథాలో రోశయ్య తన చేతికి ఏమీ అంటకుండా అంతా పైవారిదయ అనే రీతిలో ప్రవర్తిస్తూండడంతో వైరి వర్గాలకు ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది.

తప్పనిసరి పరిస్థితుల్లో అధిష్టానానికి తలవంచిన జగన్ అయిష్టంగానే అయినా రోశయ్యకు మద్దతు ప్రకటించారు. అంతమాత్రాన సమస్య తీరిపోలేదన్నట్లుగా తదనంతరం రకరకాల ప్రకటనలూ వెలువడ్డాయి.

ఏమైనప్పటికీ ఇక కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సి.ఎల్.పి) నాయకుడిగా రోశయ్య ఎన్నిక సాఫీగా జరిగిపోతుందనుకొంటున్న తరుణంలో జగన్ వర్గం తమ ఉనికిని తెలియజేస్తూ ఒక అస్త్రం సంధించింది. అది... మంత్రి 'కొండా సురేఖ' రాజీనామా.

రోశయ్య సర్కారులో మంత్రిగా పనిచేయ

రాజ్‌భవన్‌లో గవర్నర్‌కి తన రాజీనామాను సమర్పిస్తున్న కొండా సురేఖ

జ్యోతి

లేనంటూ నిర్భయంగా ప్రకటనలు గుప్పించిన సురేఖకు ఎలాగూ ఉద్వాసన తప్పదని ఊహిస్తున్న సమయంలో ఆమె రాజీనామా జగన్ వర్గానికి మేలు చేస్తుందా? కీడు చేస్తుందా? అనే విషయంలో జగన్ వర్గంలోనే ఏకాభిప్రాయం లేదు. రాజీనామా వల్ల ఆమె మంత్రి పదవిని కోల్పోవడం తప్ప ఆ వర్గానికి ఒరిగేదేమీ లేదని ఆమె వర్గం వారే వాదిస్తున్నారు. అదీ కాక అమె తన రాజీనామాను నేరుగా గవర్నర్‌కి కాక ముఖ్యమంత్రికి ఇచ్చి ఉంటే రోశయ్య ఆమెను అనునయించే ప్రయత్నం చేసి ఉండేవారు. కానీ ఆమె సంప్రదాయానికి విరుద్ధంగా తన రాజీనామాను గవర్నర్‌కి అందజేయడం వల్ల ఆ అవకాశం కూడా లేకుండా పోయింది.

కొండా సురేఖ రాజీనామా వ్యవహారం అంతా మీడియా పుణ్యమేనని కొంతమంది పెద్దలు శెలవిస్తున్నారు. 'ప్రతి విషయానికీ మీడియావైపు వేలెత్తి చూపించడం రాజకీయనాయకులకు ఫ్యాషనైపోయిందనే విషయానికి ఇదో ఉదాహరణ. రాజీనామా విషయమై మీడియా వెంటాడడం వల్లనే రాజీనామా చేయవలసి వచ్చిందట...

రాష్ట్రంలో ఒక ప్రక్క వరదల నష్టాల నుంచి కోలుకోలేని అభాగ్యులు, మరోప్రక్క రకరకాల జ్వరాలతో బాధపడుతున్న ప్రజలూ సమస్యలతో సతమతమవుతున్న సమయంలో ఈ విధంగా రాజకీయాలను నడపడం కూడా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు దూరం చేస్తుందనే విషయాన్ని గుర్తించకుండా తమ తమ స్వప్రయోజనాల కోసం ప్రాకులాడడం ఎంతవరకూ సమంజసమో ఎవరూ ఆలోచించడం లేదు.

త్వరలో హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాట ఆ పార్టీ విజయావకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తుందనేది నిర్వివాదాంశం. అయినప్పటికీ జగన్ వర్గం తమ పట్టుదలను వీడే అవకాశం కన్పించడం లేదు.

జగన్‌కి పి.సి.సి. అధ్యక్ష పదవి... అంటూ పుకార్లు షికార్లు చేయడం, పులివెందుల ఉప ఎన్నికపై ఇప్పటి నుంచే ఉత్కంఠ... ఇవన్నీ అధిష్ఠానవర్గానికి సవాల్‌గా నిలిచే అంశాలే అయినా, అధిష్ఠానం ఈ విషయాల్ని తేలికగానే తీసుకున్నట్లుగా కన్పించడానికి ప్రయత్నిస్తోంది.

రాజీనామాల పరంపర కొండా సురేఖతో ఆగిపోతుందా, ఇంకా కొనసాగుతుందా అనేది తేలవలసి ఉంది. అధిక సంఖ్యలో మంత్రులూ, ఎమ్మెల్యేలూ రాజీనామాలకు సిద్ధపడితే పరిస్థితి ఏమిటనేది కూడా ఆలోచించవలసిన విషయం.

అయితే శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మరణించినప్పటి నుంచి ఇప్పటి వరకూ పరిస్థితిలో చాలా మార్పు వచ్చిందనేది వాస్తవం. వై.ఎస్. జగన్‌కి మించిన నాయకుడు లేడని ఆనాడు ప్రకటించిన వారే ఇప్పుడు జగన్ అనుభవం సరిపోదని, రోశయ్య అనుభవజ్ఞుడనీ శెలవిస్తున్నారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తలతో మంత్రుల ధిక్కార స్వరాలలో తీవ్రత సైతం తగ్గింది. అసలు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడానికి జగన్‌కి ఉన్న అర్హత ఏమిటనే ప్రశ్న కూడా ప్రజల హృదయాలలో మెదలడం ప్రారంభమైంది. తండ్రి హఠాన్మరణంపై పెల్లుబికిన సానుభూతి ఒక్కటే ఆయనను ముఖ్యమంత్రిని చేయడానికి సరిపోదనే భావం కూడా పెరుగుతున్నట్లే కన్పిస్తోంది. ఈ దిశలోనే 'తొందరేముంది...? జగన్‌కి ఇంకా ఎంతో భవిష్యత్ ఉంది'నే వాదన కూడా ప్రారంభమైంది. వీటన్నిటికీ తోడు అధిష్ఠానవర్గాన్ని రెచ్చగొట్టకూడదనే సత్యం కూడా అవగతమవుతోంది.

ప్రస్తుతం జగన్ వర్గం ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకున్నా అది శ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి కష్టించి తీసుకువచ్చిన కాంగ్రెస్ పూర్వ వైభవాన్ని మసకబారేటట్లే చేసే పరిస్థితి కనబడుతోంది.

తెలుగు కథానికకి వందేళ్లు

ముమ్మనేని నాగేశ్వరరావుగారు మంచి ఫొటోగ్రాఫర్ అనే విషయం ఆయన స్మారక సంస్థ ప్రచురించిన మొదటి సంపుటిని చూస్తే అర్థమైంది. ఆయన స్వస్థలం రేపల్లె దగ్గర నగరం అనే గ్రామం. ఆయన జాతీయోద్యమంలో పాల్గొన్నారు.

నాగేశ్వరరావుగారు గొప్ప కథానికా విమర్శకులు. భారతిలో 'తెలుగు కథా సాహిత్యం', 'కథలు వ్రాయడం ఎందుకు?' లాంటి చక్కటి వ్యాసాలు వ్రాసారు. 1938 నాటికే తెలుగు కథానికా సాహిత్యంలో బూతుశాతం పెరుగుతోందనే ఆవేదన వ్యక్తం చేసారు. ఆ కాలంలో వచ్చిన కథానికల్ని గొప్పగా విశ్లేషించారు. అనువాదాలు చేసేటప్పుడు మూల రచయిత పేరుని తప్పక పేర్కొనాలి. లేకపోతే సాహిత్య చౌర్యం అవుతుంది అన్నారాయన. నిజమే కదా!

'కళాకారుడు ఆత్మప్రేరణవల్లనే కళని సృష్టిస్తాడు'. ఇది సర్వసమ్మతం. ఈ ప్రేరణలేనిదే ఏ పనీ సాధించలేం. ఈ ఆత్మప్రేరణ సంఘానికి అనుకూలంగా ఉండాలి... కళను, జీవనాన్నీ వేరుచేయలేం. జీవంలేని కళ, కళలేని జీవనం వ్యర్థం, నిస్సారం. కళ జీవనానికి రెండడుగులు ముందు నడుస్తూంటుంది. జీవనంలో కలసిమెలసి ఉన్నట్లే కనిపిస్తుంది. కథలు ప్రచారం కొరకు రాయకూడదు. వ్రాస్తే కళ నష్టమై పోతుంది. కథలు కళావిహీనమై పోతాయి. భారత, రాజనైతిక వాదాల్లో 'రోటీ వాదం' ముఖ్యమైనది. తర్వాత స్వాతంత్ర్య వాదం. ఈ రెండు వాదాల ప్రభావం సాహిత్యానికి గ్రాహ్యం. పీడిత మానవత్వాన్ని కథా వస్తువుగా తీసుకోవాల'ని కూడా నాగేశ్వరరావు గారన్నారు.

ఈయన 1943లో ప్రజామిత్రలో ప్రచురించిన 'మానవుని మూల్యం' అనే ఈ కథానికని చదవండి. ఆయన వ్యక్తిత్వం, భావజాలం అర్థమవుతుంది.

డా॥ వేదగిరి రాంబాబు

మానవుని మూల్యం



ముమ్మనేని నాగేశ్వరరావు

వీధుల్లో పెంటపోగుల్లోని ఎంగిలి విస్తళ్లు వెతుక్కుంటూ కుక్కలతో పాటు అతనూ దొరికిన రొట్టెముక్కలు పోగుచేసుకొంటూ సైడుకాలువ పక్కన కూర్చొని అమృత తుల్యంగా తింటూండే వాడు. అతను గుడ్డివాడు, మందభాగ్యుడు. జారి పోతున్న యౌవనం. వెడల్పాటిరొమ్ముల్లోనూ, కండలు తిరిగి శుష్కించిపోతున్న చేతుల్లోనూ అతని పూర్వోన్నత్యాన్ని చిత్రిస్తోంది. అతనికి వుండడానికి ఇల్లు, తనువు కప్పుకోవడానికి పీలికపోగులు అయినాలేవు. అతను రోడ్డుచివర కూర్చుని తరచుగా అరుస్తుండేవాడు – 'అన్నదాతలారా! కొంచెం మంచినీళ్లు తాగించండ'ని కాని నేటి సభ్యమానవుల దగ్గర ఇంత తీరిక వుందా అందరి మాటలూ వింటూండడానికి?

నిత్యమూ నేను కాలేజికి వెళ్లుతూ అతన్ని త్రోవలో చూస్తూండేవాడిని. చాలాసార్లు మనస్సులో అనుకున్నాను. జాలివేసి 'కొంచెం నీళ్లు తాగిద్దామా' అని. పాపం ఎంత దప్పికతో వున్నాడో! కాని స్నేహితులు చూస్తేనో? వాళ్లు నన్ను గురించి ఏమనుకుంటారు? ఎగతాళి చెయ్యరూ? దోవనుపోయేవాళ్లందరూ అతని నీడనుగూడ స్పృజించకుండా దూరంగా తొలిగి పోతుండగా చూస్తుండేవాడిని. పొరుగున ఎప్పుడు దొంగతనం జరిగినా ముందుగా యితనినే లోకులు అనుమానించేవారు. ఎప్పుడైనా దొంగలు పట్టుబడకపోతే పాపం – యితన్నే జైల్లో

తోసేవారు.

* * *

ఓ రోజున అతను ఎవరితోనో చెప్పుతుండగా విన్నాను – అసలతను పుట్టు గ్రుడ్డికాదట. అతను పదుచుదనంలో వుండగా యీ పట్నంలోనే ఒక మిల్లులో పని చేస్తూండేవాడట. పగలు – రాత్రి విద్యుత్ బల్బుల కాంతిలో నించొని పనిచేస్తున్నందువల్ల కండ్లకు జబ్బు వచ్చింది. ఇదే కారణంగా మిల్లు పనిలోంచి వెళ్లగొట్టబడ్డాడు. తరవాత ఎంత ప్రయత్నించినా ఎచ్చటా పనిదొరకలేదు. రాను రాను కడుపుమంటతో బాటు కళ్లు గూడ యీ పాడు ప్రపంచాన్ని చూడమని ప్రతిజ్ఞ చేసి విశ్రమించినయ్.

పాపం ఇప్పుడతను దోవపక్కని కూర్చొని బిచ్చం అడుక్కుంటూ వున్నాడు. ఉదయం మొదలు సాయంత్రం వరకూ దాతలందరినీ దీవించి, దేవుడందరికీ మేలు చేయాలని ప్రార్థిస్తూ వున్నప్పటికీ ఏ అన్నదాతయినా కనికరించి అతని చేతిలో ఒక కానీ పెట్టినట్టు కనిపించదు. దానం

పొందడానికి పాపం అతని దగ్గర ఏమైనా ఆకర్షణ వుంటేగాదూ!

* * *

... ఈ విధంగా అతని జీవితం నడిచిపోతోంది. మానవుడు విపత్తుల్ని సహిస్తూ దానికి అనుకూలంగా జీవించడానికి అలవాటు పడుతూ వుంటాడు.

క్రిస్మసు సెలవులకు నా ఆర్టిస్టు మిత్రుడు కలకత్తానించి మా ఇంటికి వచ్చాడు. ఆ రోజునే అతను ప్రస్తావించిన మీదట మధ్యాహ్నంపూట పట్నం చూడ్డానికి బయల్దేరాం.

మిట్టమధ్యాహ్నపు ఎండలో తిరుగుతూ పొట్టపూజ చేసుకోవడానికి మేము ఒక హొటలు వైపుకు నడిచాం. ద్వారం దగ్గర వెళ్లి చూస్తిని గదా "వీధుల సామ్రాట్టు" ఆ గుడ్డి బిచ్చగాడు పెంటపోగు దగ్గర కూర్చుని ఏమో వెతుకుతున్నాడు, తనకన్నా ఆత్రంతో పొట్టకక్కుర్తికి పరుగెత్తి వస్తున్న కుక్కల్ని కర్రతో అదిలిస్తూ. నా నేత్రాలు యీ ఘృణీత దృశ్యాన్ని చూడ్డం యిష్టపడక హొటల్లో పేర్చివుంచిన ఫలహార సామాగ్రుల్ని చవిచూడ్డంలో లీనమైంది. ఏమోగాని, ఇందులో ఏమి చిత్తాకర్షణ కనిపించిందో నా మిత్రుడు పదినిముషాల వరకూ అతనివంక చూస్తూ నించున్నాడు – ఆ దృశ్యాన్ని తన మెదడులో భద్రపరచుకుంటున్నట్టు...

ఇంటికి వచ్చిన తరవాత నా మిత్రుడు ఆ బిచ్చగాడిని గురించి ఏమేమో చెప్పుకొంటూ



విశాఖపట్నం పౌర గ్రంథాలయంలో ప్రముఖ రచయిత యం. రామకోటి రచనలపై సాహిత్య సమాలోచన కార్యక్రమం సందర్భంగా సాహితీవేత్తలు శ్రీయుతులు సి.ఎస్. రావు, వరాహాలశెట్టి – రచయిత రామకోటిని సన్మానిస్తున్న దృశ్యం. ప్రముఖ కవి గరిమెళ్ల నాగేశ్వరరావు కూడా చిత్రంలో ఉన్నారు.

వచ్చాడు. ఆ దృశ్యం నేటి ప్రగతిశీల కళాకృతుల్లో ప్రథమస్థానం పొందుతుందంటూ తనేదో భావావేశంలోకి వచ్చినట్టు మాటిమాటికీ చెప్పాడు. వెళ్లబోతూ తప్పక యీ దృశ్యాన్ని చిత్రించి అఖిలభారత ప్రదర్శనంలోకి ఈయేడే పంపిస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

ఆ దృశ్యాన్ని చూచినప్పటినించీ అతనిలో ఏమి కళాశక్తులు పొంగినవో నాకు తెలియ లేదు. సంవత్సరాల పర్యంతం చూస్తూ వస్తున్న నాలో ఎందుకూ కొరగాని జాలిమాత్రం పుడుతుండేది. కాలక్రమేణ యీ విషయమే నేను మరచిపోయాను.

* * *

వసంతఋతువు ఆరంభం కావడంతోనే మా కాలేజీపార్టీ అర్థశాస్త్రం స్టడీ చెయ్యడానికి వివిధ నగరాల పర్యటన చేద్దామని నిశ్చయించింది. ఆ ప్రకారం కన్సెషన్ టికెట్లు తీసుకొని అందరమూ బయలుదేరాం.

సభ్య కేంద్రాలనిపించుకునే వివిధ నగరాలు చూచిన తర్వాత బొంబాయి పట్నం చేరుకున్నాం. అచ్చట ఆ యేడు అఖిలభారత ప్రదర్శనం జరుగుతున్నది.

మిత్రమండలి ముస్తాబై ప్రదర్శనం చూడ్డానికి బయలుదేరింది. వినోద వస్తువులన్నీ చూచిన తర్వాత చిత్ర ప్రదర్శన చూడ్డానికి బయల్దేరాం. ద్వారంలో అడుగుపెట్టేటప్పటికి ఎప్పటినుంచో విస్మృతిలో పడివున్న సంగతి నాకు జ్ఞాపకం వచ్చింది. నా మిత్రుడు ఈ ప్రదర్శనానికి తన చిత్రాన్ని పంపిస్తానన్నాడు. కుతూహలంతో నలువైపులా దృష్టి ప్రసారించాను. దూరాన ఒక చిత్రం క్రింద పెద్ద అక్షరాల్లో వ్రాయబడివుంది. "ఈ సంవత్సరం ప్రథమ పారితోషికం ఈ చిత్రానికి ఇవ్వబడింది" అని.

> నువ్వు ప్రజలను అంచనావేయడం ప్రారంభిస్తే ఇక నీకు ఎప్పటికీ వారిని ప్రేమించడానికి సమయం దొరకదు.
>
> నిన్ను నీవు మెరుగుపరచుకోవడానికి ఎక్కువ సమయం వెచ్చించు. అప్పుడు ఇతరులను విమర్శించడానికి సమయమే ఉండదు.

నాలో ఎక్కడలేని ఉత్కంఠ పొంగి వచ్చింది చిత్రం చూద్దామని. కాళ్లు తమంతటతామే ముందుకు నడిచాయి. గడిచిన స్మృతులు తెర మీదికి ఒకటొకటిగా వస్తున్నాయి. వేలమైళ్ల దూరాన వున్న మా పట్నపు దృశ్యం కళ్లకు కట్టినట్టు స్మృతికి వచ్చింది.

ఆ అంధబిచ్చగాడు! ఎంగిలి విస్తళ్లు!! దగ్గరకు వెళ్లి చూస్తిని గదా – నా వుద్దేశం నిజమయ్యింది. ఇది నా మిత్రుడు చిత్రించినదే. అంధబిచ్చగాడు అత్యంత దైన్యభావంగల ఆత్రంతో చేతికర్రను పక్కను వదిలి ఎంగిలి విస్తళ్లనుంచి రొట్టెముక్కలు ఏరుకుంటున్నాడు. నాలుగైదు కుక్కలు తమ అధికారాన్ని హరిస్తున్న మానవుని వంక నాలుకలు వేళ్లాడవేసి జాలిగా చూస్తున్నయ్.

చిత్రం గీసినందుకు నా మిత్రుడికి ప్రథమ పారితోషికం దొరికింది. కళా ప్రపంచంలోకి వచ్చేప్పటికి ఆ అంధుడి జీవితానికి ఇంత మూల్యం కాబోలు!!!

చిత్రం క్రింద బంగారు అక్షరాలతో వ్రాసి వుంది. "అసమ సౌందర్యం!" అని.

ఇది చదివేప్పటికి నేను ఆలోచనలోపడి ఏమీ నిర్ణయించుకోలేకపోయాను. ఏది సౌందర్యం? ఈ చిత్రమా లేక అంధ బిచ్చగాని జీవితమా? ●

దీపావళి కథల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ

పరమాణువు



డా॥ కాలువ మల్లయ్య

"జగజ్జేత అలెగ్జాండర్ నాకు ఆదర్శం. దేశ రాజకీయాలనే మలుపుతిప్పగల సత్తా నాకుంది. నావెంట కోట్లమంది జనం... నా మాటే వేదం... వాక్కే శిలాశాసనం... నేను కనుసైగ చేస్తే చాలు... ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్న ప్రజావాహిని... డబ్బు, అధికారం అన్నీ అనుభవించాను నేను. రాజకీయాలను శాసించాను. నా మాటకు ఎదురన్నదే లేదు. నా దగ్గరకు వచ్చారా మీరు...? నేను యమలోకం రావాలా?... నన్నెవరనుకుంటున్నారు...? ఏంటిది...?" కోపంగా అన్నారు రావుగారు.

బొలబొలా నవ్వారు యమభటులు... ఆ నవ్వు పరమ భయంకరంగా ఉంది... వాళ్ల చేతుల్లోని రంపపు కత్తులు మరింత భయంకరంగా ఉన్నాయి.

హ... హ... హహ... హహ... హహ... యమభటులింకా నవ్వుతూనే ఉన్నారు.

"ఏం నవ్వది?... ఇందులో నవ్వే విషయమేముంది? ఆపండి... అసలు మీరిక్కడికెందుకొచ్చారు? మిమ్మలనెవరు పంపారు? నాకు యమలోకమా? హు..." మరింత కోపంగా అన్నారు రావుగారు.

"మానవా! పూర్వకాలంలో నువ్వు మీ రాష్ట్రానికి అధిపతివే కావచ్చు, కాని నువ్విప్పుడు మనిషివి కూడా కాదు... చనిపోయినవాడివి... ప్రేతాత్మవి. నీ చుట్టూ ఇప్పుడెవరూ లేరు చూడు..." అన్నారు భటులు.

నలుదిక్కులా చూసాడు రావు. "అవును. ఎవరూ లేరేంటి...? నా బంధువులు, నా వాళ్లు, స్నేహితులు వంధిమాగధ జనమంతా ఏమయ్యారు...?" ఆశ్చర్యపోతూ అన్నాడు.

వికటాట్టహాసం చేసారు భటులు...

"నీ తోటి రాజకీయవాదులంతా ఖాళీ అయిన సింహాసనం కోసం కొట్టుకు చస్తున్నారు... ఎవరికివారే తామే ప్రభువులుగా ప్రకటించుకుంటున్నారు. నీ ప్రాణం అనంతవాయువుల్లో కలవగానే సమీకరణాల్లో మునిగితేలుతున్నారు. నీ బంధువులు, భార్య, సంతానం ఆస్తులు స్వాధీనం చేసుకోవడంలో తలమునకలై ఉన్నారు. ఈ విషయం నీకు తెలుసా?" అన్నాడు భటులు.

"ఏ విషయం...?" ఆతురతతో అడిగారు రావుగారు...

"నేను నీకు చికిత్స చేస్తున్న డాక్టర్‌లో ప్రవేశించి, ఇలా అనిపించాను... 'మీ ప్రభువు కోసం ఎవరైనా ప్రాణాలిస్తే అతడు బతుకుతాడు' అన్నారు డాక్టర్‌గారు... ఒక్కరూ ముందుకు రాలేదు. ఇప్పుడు చెప్పు... నీ వాళ్లెవరో?"

రావుగారి ముఖంలో రంగులు మారుతున్నాయి.

"ఇవన్నీ మాట్లాడుతూ కూర్చునే సమయం కాదిది. పద..." అన్నాడు కత్తి ఝుళిపిస్తూ మరో భటుడు...

"ఏంటి? నేను నరకం రావాలా? రాజును నేను. నాకు నరకమా? నేను రాను..."

"రాననడానికి నువ్వెవరు...? మా ప్రభువు యమధర్మరాజు ఆజ్ఞ జారీ చేసాడు. మేమొచ్చాం. వాదనలు కట్టిపెట్టి మాతో రా... పాశంతో బంధించి తీసుకుపోయే పరిస్థితులు కల్పించకు... నడువ్" గట్టిగా అన్నాడు భటుడు.

వాళ్లననుసరించక తప్పలేదు రావుగారికి.

అతల... వితల... పాతాళలోకాలను దాటి యమలోకం చేరుకున్నారు వాళ్లు...

యమలోకం యమ బిజీగా ఉంది... పిడికెడేసి మీసాలతో సింహాసనంపై గంభీరంగా కూర్చున్నాడు యమధర్మరాజు. అతనికి కొంత దూరంలో నేలపై పరుచుకున్న పరుపులో చిత్రగుప్తుడున్నాడు... అతని ముందో బల్ల... దానిపై

దఫ్తరాలు (ఫైళ్లు). పక్కన గుట్టలు గుట్టలుగా కట్టలు... ఏవో లెక్కలు వేస్తున్నాడు చిత్రగుప్తుడు.

అటూఇటూ చూసారు రావుగారు... యమ లోకపు భటులు, ఇతరులు అంతా ఎవరిపనుల్లో వాళ్లు నిమగ్నమై ఉన్నారు... పాపులు కొందరు శిక్షలనుభవిస్తున్నారు. మరుగుతున్న నూనెలో వేయించబడుతున్న వాళ్లు, ఎర్రగా కాలిన పెనంపై దొర్లించబడుతున్నవాళ్లు... కొరడా దెబ్బలు తింటున్న వాళ్లు... జైలు గదుల్లో ఊచ లు లెక్కబెడుతున్న వాళ్లు... రకరకాల శిక్షలను భవిస్తున్న పాపులు.

రావుగారు, యమభటులు యమరాజు చూపుకోసం ఎదురుచూస్తున్నారు...

"ప్రభూ... ప్రభూ..." పలుమార్లు పిలిచారు భటులు. విధినిర్వహణలో నిమగ్నుడై ఉన్న ప్రభువు వాళ్ల మాటలను వినిపించుకోలేదు... వాళ్ల దిక్కు కన్నెత్తి కూడా చూడడం లేదు.

"మాజీ ప్రభువైన తనపై ఇంత నిర్లక్ష్యమా?" తనలో తానే గొణుక్కున్నాడు రావుగారు... పాలకుడుగా తిరుగులేని అధికారాలు చలాయిం చిన తనకే ఇంత పరాభవమా...?

అతనికి కోపం వస్తోంది.

అసహనంగా కదులుతున్నాడు... "మనం వచ్చి చాలా సేపయ్యింది... యమరాజు ఇటు వైపు కన్నెత్తయినా చూడటం లేదు... మీలోకం లోనూ ఇంత ఆలస్యమా?" భటులతో అన్నాడు.

పకాపకా నవ్వారు భటులు.

"ఆలస్యం గూర్చి మీరా మమ్ములనడిగేది? మీ దగ్గర ఫించను రావడానికి ఎన్నేండ్లు పడు తుంది? మీ కోర్టుల్లో ఉన్న కేసులు పరిష్కారం కావడానికి ఒక జీవితకాలం సరిపోతుందా?"

భటుల మాటలతో రావుగారి నోరు మూత బడింది... యమరాజు చూపుకోసం ఎదురు చూస్తున్నారు వాళ్లు.

"ప్రభూ...! ప్రభూ...!" మళ్లీ పిలిచారు భటులు.

ఈసారి తలపైకెత్తి చూసాడు యమధర్మ రాజు. భటులు, రావుగారు అతనికి నమస్కరిం చారు.

ఏమిటన్నట్టు తల పంకించాడు ప్రభువు... "ప్రభూ...! రావుగారనే ఈ జీవిని మీ ముందు ప్రవేశపెడ్తున్నాము... ఇతనికి తాను విశాల ప్రాంతాన్ని చాలాకాలం ఏలానన్న అహంకార ముంది. ఇతని సంగతి చూడండి" అన్నాడో భటుడు.

"రాజా...? అంటే...? ఏ గోళానికి రాజి తను? ఈ విశ్వంలోని ఏ ప్రాంతానికి...? చిత్ర గుప్తా! ముందు ఈ జీవి ఎవరో తెలుసుకో..."

రచయిత పరిచయం

డాక్టర్ కాలువ మల్లయ్య కరీంనగర్ జిల్లాలో జన్మించారు. 30 సంవత్సరాలకు పైగా సాహితీ వ్యాసంగంలో ఉన్న వీరు 650కి పైగా కథలు, 15 నవలలు, 350 వ్యాసాలు, 'తెలుగులో ప్రగతిశీల కథా సాహిత్యం' అనే అంశంపై Ph.D. గ్రంథం వ్రాసారు. వీరి రచనలపై రెండు Ph.D., అయిదు M.Phil. లూ వచ్చాయి. వివిధ పత్రికల నుంచి, సంస్థల నుంచీ 60కి పైగా అవార్డులు, బహుమతులూ లభించాయి. కథా సంపుటాలు, కవితా సంకలనాలు, నవ లలూ 12 వెలువడ్డాయి



బాధ్యతను చిత్రగుప్తుని కప్పగించాడు యమప్రభువు... ఇద్దరు భటులు, రావుగారు చిత్రగుప్తుని దగ్గరకు వెళ్లి నిల్చున్నారు.

అతన్ని ఎగాదిగా చూసాడు చిత్రగుప్తుడు...

"అతల... వితల... పాతాళ... సర్వలోకాల్లోని జీవరాశుల లెక్కలు నాదగ్గరున్నాయి... గుట్టలుగా పేరుకుపోయున్న ఈ దఫ్తరాల్లోంచి ఈ జీవి వివరాలు సేకరించాలంటే కష్టమే..." అన్నాడు.

"మీరూ అదే మాట్లాడుతున్నారా? సువిశాల భూమిని... తెనుగు భాషా ప్రాంతాన్ని మూడు వేల ఆరువందల యాభై రోజులకు పైగా పాలించిన రాజును నేను... నా పేరు వార్తాపత్రికల్లో రాని రోజు లేదు... వివరాలు మీదగ్గర లేవా? అవమానం... అవమానం..." అన్నారు రావు గారు...

అతన్ని కింది నుంచి పైవరకూ చూసాడు చిత్రగుప్తుడు. "భటులారా...! ఈ జీవి మాట్లాడు తున్నదేంటి...? మన దగ్గర కోట్ల జీవరాశు లున్నాయి... ఈ జీవి ఏ తెగలో కొస్తాడు...? చెప్పు జీవా? నువ్వెవరు...?" అన్నాడు...

"నేను మనిషిని... మనుష్యజాతి మాది..."

"మనిషి.. మనుష్యజాతి... సరే... సరే..." ఫైళ్లు తిరగేస్తూ అన్నాడు చిత్రగుప్తుడు... "ప్రపంచంలో ఎన్ని జీవరాశులున్నా మెదడుతో పాటు ఆలోచన శక్తున్న జీవి ఒక్కటే... ఆ మనుషుల ఫైళ్లలో వెతకండి ప్రభూ..."

"ఆల... ఆల... మంచి ఆధారం దొరికింది. ఓహో.. మెదడున్న పశుజాతి అన్న మాట. ఈ మనిషి మనుగడ నాగరికమైన తర్వాతే పాపభారం పెరిగింది... కాలుష్యం పెరిగింది. ఉష్ణోగ్రత పెరుగుతోంది... భూగోళాన్ని నాశనం చేస్తున్నవాడా ఇతను..."

చిత్రగుప్తుని మాటలకు వణికిపోతున్నారు రావుగారు... "నేనేం చేయలేదు. నేనేం చేయలేదు..." అన్నాడు.

"నేను నిన్నొక్కడిని అనడం లేదు మనిషీ.. మీ జాతిని..." అని, ఇంతకూ ఇతనిదే లోకం...?" అన్నాడు...

"భూగోళమొక్కటే కదా ప్రభూ మనుష లుండే చోటు..." అన్నాడు భటుడు.

"అయితే ఆ భూగోళంలో ఈ మనుష దుండే చోటెక్కడ?"

రావుగారికి సహనం నశిస్తోంది. తానేంటో కూడా ఎవరికీ తెలియకపోవడం అతనికి కోపంగా ఉంది...

"మాది ఆసియా ఖండం... అందులో ఓ దేశం భారతదేశం... ఆ భారతదేశంలోని ఓ రాష్ట్రం తెలుగు రాష్ట్రం..." వివరణ ఇచ్చాడు రావుగారు...

ఫైళ్లు తిరిగేస్తున్నాడు చిత్రగుప్తుడు... "జంబూ ద్వీపే... భరతఖండే... ఇందులో... మీ రాష్ట్రం పేరే లేదు గదా...!"

'ద్రవిడ దేశంగా రాసుంటుంది ప్రభూ..." అన్నాడు భటుడు.

"ఆల... ఆల... దక్కను పీఠభూమిలోని ప్రాంతం... సరే కానీ జీవీ నువ్వేలిన నేలపై భాష..."

"తెలుగు..."

"తెలుగా...? ఆ భాషనేది ఒకటుందా...? మీ దేశ పార్లమెంటులోను, మీ పాలనా విభాగం లోనూ ఆ భాషను వాడుతున్న దాఖలాలు లేనేలేవే... ఈమధ్య మీ పిల్లలు కూడా దానిని చదువుతున్నట్టు లేరు..." అన్నాడు చిత్రగుప్తుడు.

"అవునవును..." తలవంచుకున్నారు రావు గారు.

"అంతనేలను పాలించిన నా పేరెక్కడా లేదా...?" అన్నాడు.

వాళ్లను గమనిస్తున్న యమధర్మరాజు "చిత్ర గుప్తా...! భటులారా! ఈ జీవికి విశ్వాన్నంతా చూపించు... ఆ తర్వాతే నాదగ్గరకు తీసుకు రండి..." అన్నాడు

"చిత్తం ప్రభూ...!" అన్నాడు చిత్రగుప్తుడు. రావుగారికి దివ్యదృష్టిని ప్రసాదించాడు యమ రాజు.

నక్షత్రాలు... కోట్లాది నక్షత్రాలు... ఎన్నెన్నో కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న నక్ష త్రాలు... సూర్యుని కంటే పెద్దవి కొన్ని, చిన్నవి కొన్ని... కోట్లాది నక్షత్రాల్లో ఒకటైన సూర్యుని నుండి విడిపోయిన చిన్నశకలం ఏర్పడిన సౌర కుటుంబం... కోట్లాది సంవత్సరాలు మండి చల్లారిన భూగోళం. సౌర కుటుంబంలో తొమ్మి ది గ్రహాలు... బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో...

నవగ్రహాల్లో భూమి ఒకటి. ఇందులో మూడు పాళ్లు నీరు... ఒక్క పాలు మాత్రమే భూమి, ధృవాలు... చల్లని ప్రదేశాలు...

సముద్రంలో లెక్కలేనన్ని జీవాలు... భూమి పై అనేక ఖండాలు, అనేక జీవులు... కులా లు... మతాలు... నాగరికతలు... సంస్కృ తులు... మనుషులు... భాషలు... జాతులు...

సౌరకుటుంబం ఏర్పడి 4567 బిలియన్ సంవత్సరాలయిందని అంచనా... 32 మిలి యన్ సంవత్సరాల తర్వాత భూమి, చంద్రుడు ఏర్పడ్డాయని అంచనా... లెక్కలేనన్ని జీవులు...

"మానవా! విశ్వాన్ని చూడటం అయిపో యింది కదా! ఇక పోదాం పద... యమధర్మ రాజు దగ్గరికి" అన్నాడు చిత్రగుప్తుడు.

"హతమయ్యె నితాంత గర్వమున్... హత మయ్యె..." తనలో తాను గొణుక్కుంటూ ప్రభు వు దగ్గరికెళ్లాడు రావుగారు...

"మానవా...! అండ పిండ బ్రహ్మాండాలను, సమస్త విశ్వాన్నీ తిలకించావు గదా! ఇప్పుడేమని పిస్తోంది నీకు... నువ్వెవరో, నీ స్థానమేంటో అర్థమయిందా...?" అన్నాడు యమధర్మ



రాజు...

"అర్థమయింది... నన్ను నేను అన్వేషించుకుంటున్నాను..."

"ఇప్పుడు చెప్పుమరి... నువ్వు జీవించిన కాలమెంత...?"

"బుద్బుదప్రాయమంత కూడా కాదు..."

"నువ్వేలిన నేలెంత?"

"బిందువంత..."

"నీకు తెలిసిందెంత?"

"అణువంత కూడా కాదు..."

"ఇప్పుడు చెప్పు నువ్వేంటో...?"

"సముద్రంలో నీటిబిందువుని..."

"నీటి బిందువువా? నీటి బిందువులో అనేక పరమాణువులున్నాయని నీకు తెలియదా? నువ్వు నీటిపాదువంతటి వాడివా మానవా?"

"కాదు... కాదు... నేను నీటి బిందువంతటి వాడనీ కాను... ఇక ఏమాత్రమూ విభజింపడానికి వీలులేనంత పరిమాణం కలవాడిని. నేనో పరమాణువుని".

"పరమాణువు విభజింపబడుతుందని మీ మనిషే కనిపెట్టాడు. ఈ విషయం చదువుకోలేదా...?" నవ్వుతూ అన్నాడు యమధర్మరాజు.

"అయితే నేనో ఎలక్ట్రాన్‌ని... ప్రోటాన్‌ని... న్యూట్రాన్‌ని... నిజానికి నేనేమీ కాను... శూన్యాన్ని... శూన్యాన్ని..."

అరిచినట్లుగా అన్నారు రావుగారు...

"ఇప్పుడు నీలోని అహంకారం పూర్తిగా పోయింది. కానీ మనిషీ! నిన్ను నువ్వంత తక్కువ చేసుకోక..."

"ఏంటి ప్రభూ మీరనేది...?"

"ఈ సృష్టిలో నువ్వో పరమాణువన్న మాట నిజం... పరమాణువు అత్యంత చిన్నదే... కానీ, అది విస్పోటనం చెందితే ఉద్భవించే శక్తి అమోఘం... ఆ శక్తి లోక కల్యాణానికి ఉపయోగపడేది... లోక వినాశనానికి కాదు... అర్థమయింది కదా మానవా...?" అంటూ సభ చాలించాడు యమధర్మరాజు.

వాణిశ్రీ

కొలీగ్ పెళ్లికి విజయవాడ వెళ్లాడు కృష్ణ. పెళ్లి పెనమలూరులో ఒక కళ్యాణమండపంలో. లగేజి హోటల్లో పెట్టి బయల్దేరాడు. రాత్రి తొమ్మి దింటికి పెళ్లి. అంతా భోజనానికి డైనింగ్ హాల్లో కి బయల్దేరుతూంటే తనూ లేచాడు.

"ఏయ్ కృష్ణా!"

తనని పిలిచింది ఎవరా అని ఆశ్చర్యంగా చూశాడు. అతను మల్లేశ్వర్రావు. తను విజయ వాడలో టెన్త్‌క్లాస్ చదివినప్పుడు క్లాస్‌మేట్.

"మల్లీ!... నువ్వా?" అంటూ కౌగిలించు కున్నాడు.

ఇద్దరూ చాలాసేపు కబుర్లు చెప్పుకున్నారు. మర్నాడు లంచ్‌కి తమ ఇంటికి రమ్మని కృష్ణని ఆహ్వానించాడు మల్లేశ్వర్రావు. వాళ్లిల్లు తనకు తెలియదంటే, తనే హోటల్‌కి వచ్చి తీసుకెళ్తాన న్నాడు.

అన్నట్లే ఉదయం పదింటికి హోటల్‌కి వ చ్చాడు మల్లేశ్వర్రావు. అతని ఇల్లు కానూరులో ఉంది. రెండొందల గజాల స్థలంలో ఇండిపెం డెంట్ ఇల్లు కట్టుకున్నాడు. ముచ్చటగా వుంది ఇల్లు. అందరినీ పరిచయం చేసాడు.

తండ్రి గోపాలరావు మునిసిపాలిటీలో పని చేసి రిటైరయ్యాడు. తల్లి మాణిక్యమ్మ. భార్య గీత, ఇద్దరు పిల్లలు. మల్లీశ్వర్రావుకి పెళ్లికావ ల్సిన చెల్లెలు శోభ వుంది.

లంచ్ చేసిన తర్వాత "శోభ పెళ్లి చేయాల నుకుంటున్నానోయ్! హైదరాబాద్‌లో ఏదైనా మ్యాచ్ చూడు. నీలాగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లని భరించే స్తోమత లేదు. చిన్న ఉద్యోగస్థుడైనా, మంచి కుటుంబమైతే చాలు" అన్నాడు మల్లేశ్వ ర్రావు.

"మీ చెల్లెల్ని సరిగా చూడలేదు... ఒకసారి పిలువు మాట్లాడతాను" అన్నాడు కృష్ణ.

"శోభా!" అని పిలిచాడు.

"ఏమిటన్నయ్యా!" అంటూ వచ్చింది శోభ. అప్పుడు పరీక్షగా చూసాడు కృష్ణ.

శోభ చామనఛాయగా వున్నా... ముఖం కళగా వుంది.

ఎత్తుకు తగ్గ లావుతో పొందికగా వుంది.

"నా ఫ్రెండ్ కృష్ణ...!" అని మల్లేశ్వర్రావు చెప్పబోతూండగా "పరిచయం చేసావుగా అన్న య్యా!" అంది శోభ నవ్వుతూ.

"మావాడు నీతో మాట్లాడతాను అంటే పిలి చాను" శోభ ఇబ్బందిగా నిల్చుని నేల చూపులు చూస్తోంది.

"శోభా! ఏం చదువుకున్నావు?" అడిగాడు కృష్ణ.

"బియస్సీ హోమ్‌సైన్సండీ" అన్నది శోభ కళ్లెత్తి అతనివైపు చూస్తూ.

"ఎమ్మెస్సీ చేయడం లేదా?"

"లేదండీ"

"ఏం?"

శోభ ఏం మాట్లాడలేదు.

"పెళ్లిచెయ్యమని అమ్మ గొడవ..." అని మల్లేశ్వర్రావు ఏదో చెప్పబోతూండగా శోభ

సిగ్గుపడి నెమ్మదిగా అక్కడ్నుంచి వెళ్లిపోయింది.

"ఎంత చదివించినా కట్నం ఇచ్చి పెళ్లి చేయాల్సిందేగా! మళ్లీ పైచదువులకు డబ్బు ఎక్కడ్నుంచి వస్తుందని అమ్మ గొడవ. అందుకే...!"

"అర్థమైందిలే" అన్నాడు కృష్ణ.

కొంచెంసేపైన తర్వాత కృష్ణ ఇంట్లో అందరి దగ్గరా సెలవు తీసుకుని బయల్దేరాడు.

"నేను చెప్పిన విషయం మర్చిపోకోయ్" అని గుర్తుచేసాడు మల్లేశ్వర్రావు.

కృష్ణ తలవూపాడు.

* * *

రెండు నెలల తరువాత కృష్ణ ఫోన్ చేసాడు.

"మల్లీ! మీ చెల్లాయికి ఒక సంబంధం చూసాను. కుర్రాడి తల్లిదండ్రులు విజయవాడ వస్తున్నారు. మీ చెల్లెల్ని చూపించు. వాళ్లకి నచ్చితే మిగతా విషయాలు మాట్లాడదాం" అని వాళ్లు ఎక్కిన రైలు, సీట్ల వివరాలు చెప్పి స్టేషన్లో రిసీవ్ చేసుకోమని చెప్పాడు.

"మరి అబ్బాయి రావడం లేదా?"

"రావడం లేదు. అతని అమ్మానాన్నలకి నచ్చితే చాలట"

"అదేమిటి? మా చెల్లాయి అతన్ని చూడొద్దా?"

"అతని ఫొటో తెస్తున్నారులే. కావాలంటే మీరు హైదరాబాద్ వచ్చి చూడొచ్చు. అదీగాక అతని ఇల్లూ వాకిలీ అదంతా మీకూ నచ్చాలి



'నేలగంధం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి శ్రీ పాపినేని శివశంకర్. చిత్రంలో కవి కె. శివారెడ్డి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య, పుస్తక రచయిత శ్రీ దర్భశయనం శ్రీనివాసాచార్య

గదా! అదంతా తర్వాత. ముందు ఆ ముసలి వాళ్లకి మీ చెల్లెలు నచ్చనీ" అన్నాడు కృష్ణ.

"సరే!" అన్నాడు మల్లేశ్వర్రావు.

మర్నాడు మల్లేశ్వర్రావు స్టేషన్‌కి వెళ్లి భావ నారాయణని, జానకిని ఇంటికి తీసుకొచ్చాడు. వాళ్లు ఇల్లంతా కలియతిరిగి ఇంట్లో వాళ్లందరి తోనూ చనువుగా మాట్లాడారు. హైదరాబాద్ నుంచి తెచ్చిన పుల్లారెడ్డి స్వీట్లు, యాపిల్స్ ఇచ్చారు. పిల్లలకి ఆడుకునే బొమ్మలు గిఫ్ట్‌ప్యాక్‌లలో ఇచ్చి వాళ్లని ఆశ్చర్యపరిచారు. శోభతో కాసేపు ముచ్చట్లు చెప్పారు.

సాయంకాలం ట్రైన్‌కి టైమైందని బయల్దేరారు.

"అబ్బాయి మీ వెంట రాలేదు..." నసిగాడు మల్లేశ్వర్రావు.

"కుదర్లేదులే..." అన్నాడు భావనారాయణ నవ్వుతూ.

"అది కాదండీ... ఫొటో మీకిచ్చి పంపుతానన్నాడే కృష్ణ..!" అన్నాడు మల్లేశ్వర్రావు.

"అదా!..." అంటూ హేండ్‌బ్యాగ్ నుంచి ఒక కవరు తీసి అతనికి ఇచ్చాడు. మల్లేశ్వర్రావు కవరు తీసి చూడకుండానే వాళ్ల వెంట బయల్దేరి స్టేషన్‌కెళ్లి ట్రైన్ ఎక్కించి వచ్చాడు.

అతను ఇంటికి వచ్చేసరికి అంతా ఎదురు చూస్తున్నారు.

"అదేమిటండీ... పెళ్లికొడుకు ఫొటో పంపమంటే మీ ఫ్రెండ్ తన ఫొటో పంపాడేమిటి?" అన్నది గీత ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ.

"అదేంటి?..." అంటూ ఫొటో అందుకున్నాడు.

అది కృష్ణ ఫొటో.

"ఏదో పొరపాటు జరిగివుంటుంది. భావ నారాయణ కొడుకు ఫొటో బదులు తనది పంపాడు. తారుమారై వుంటాయి ఫొటోలు. నేను కనుక్కుంటాలే" అన్నాడు మల్లేశ్వర్రావు.

వెంటనే కృష్ణకి ఫోన్ చేసాడు.

"కృష్ణా! భావనారాయణగారిని, జానకమ్మ గారినీ ట్రైన్ ఎక్కించి వచ్చాను" అన్నాడు.

"గుడ్" అన్నాడు కృష్ణ.

"అది సరే... వాళ్లబ్బాయి ఫొటో పంపిస్తున్నానన్నావు. నీ ఫొటో ఇచ్చి వెళ్లారే వాళ్లు".

"ఔనోయ్! వాళ్లబ్బాయిని నేనే" అని పకపక నవ్వాడు కృష్ణ.

"వాళ్లు మా కృష్ణ అమ్మానాన్నంటోయ్. కృష్ణే పెళ్లికొడుకు" అని గావుకేక పెట్టి అందర్నీ ఆశ్చర్యపరిచాడు మల్లేశ్వర్రావు.

అందరూ నోళ్లు తెరిచారు.

కృష్ణ ఫొటోవైపే తదేకంగా చూస్తూ సిగ్గుపడుతోంది శోభ.

* * *

శోభనం రోజు రాత్రి పాలగ్లాసుతో గదిలోకి వచ్చి సిగ్గుపడుతూ నిల్చుంది శోభ.

"రా... శోభా! అలా నిలబడిపోయావేం?" అన్నాడు కృష్ణ.

శోభ అతని దగ్గరికి వచ్చి పాలగ్లాసు అందించింది. కృష్ణ ఆమె చేతిని అందుకుని తన పక్కన కూర్చోబెట్టుకున్నాడు. ఆమె తల వంచుకుని నేలచూపులు చూస్తోంది. ఆమె గడ్డం కింద చేయిపెట్టి పైకెత్తాడు. ఆమె కళ్లల్లోకి చూసాడు.

"ఏదైనా మాట్లాడు?" అన్నాడు.

"ఏం మాట్లాడను?"

"ఏదైనా! నీ ఇష్టం"

"నేను మీకెందుకు నచ్చాను?" సూటిగా అతని కళ్లల్లోకి చూస్తూ అడిగింది.

"నిజం చెప్పనా? అబద్దం చెప్పనా?"

"ముందు అబద్ధం చెప్పండి"

"నీ వంట నాకు బాగా నచ్చిందోయ్!"

"సరే! ఇప్పుడు నిజం చెప్పండి"

"నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ని. కోటి రూపాయలు కట్నం ఇస్తామని సంబంధాలొచ్చాయి. హైదరాబాద్‌లో ఎన్నో మంచి మంచి సంస్థలలో ఉద్యోగాలు చేస్తున్న అందగత్తెలు వున్నారు. వాళ్లందర్నీ వదిలిపెట్టి కట్నం అంటూ ఏమీ తీసుకోకుండా సాదాసీదా సంబంధం ఎందుకు చేసుకున్నానని నీ మనసుని ఎన్నో ప్రశ్నలు తొలుస్తున్నాయి. కదూ?" అన్నాడు కృష్ణ.

శోభ తలవూపింది.

"ఎందుకంటే నువ్వు మధ్యతరగతి చందమామవి" అన్నాడు కృష్ణ.

"చందమామ తెల్లగా వుంటుంది" అన్నది శోభ.

"ఏం? నల్లగా వుండగూడదా?" అని నవ్వాడు కృష్ణ.

"మీరు నిజం చెప్పడం లేదు" గోముగా అన్నది.

"మధ్యతరగతి అమ్మాయి బాధ్యతగా మెలుగుతుంది. హద్దుమీరకుండా ఇతరులు ఏమనుకుంటారో అని సంకోచిస్తూ విలువలు కాపాడుతుంది. జీవితాంతం భర్తతో కాపురం చేయాలనే దృక్పథంతో జీవిస్తుంది. నువ్వు మధ్యతరగతి అమ్మాయివి కావడం వల్లనే నచ్చావు. కుటుంబమంటే మూడు తరాలవాళ్లు నివసిస్తున్నదని

మనం ప్రేమించే వారి కోసం మన అహంభావాన్ని వీడడం ఎంతో మంచిది. ఎందుకంటే ఆ అహంభావం వల్ల మనం ప్రేమించే వారినే వదులుకోవలసి వస్తుంది కనుక.

అర్థం అంటారు. అది మీ కుటుంబంలో కనిపించింది. మీ వదిన అత్తమామల్ని కన్న తల్లిదండ్రులకంటే మిన్నగా ఆదరించడం నన్ను ఆకట్టుకుంది. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన నువ్వు ఆ విలువలు కాపాడతావని నమ్మకం కలిగింది" చెప్పాడు కృష్ణ.

శోభ తన అదృష్టానికి మురిసిపోయింది. ఆమె కళ్లు చెమర్చాయి. కృష్ణ ఆప్యాయంగా ఆమెను కౌగిలించుకున్నాడు.

"శోభా! నీకు మరొక విషయం కూడా చెప్పాలి. నాతో పనిచేస్తున్న కొలీగ్స్ చాలామంది సంతోషంగా లేరు. చాలామంది ప్రేమపెళ్లిళ్లు పెటాకులవుతున్నాయి. ఉద్యోగాలు చేస్తున్న అమ్మాయిల్లో సూపర్ ఇగో పెరిగిపోతోంది. భర్తతో సర్దుకుపోవడం లేదు. హక్కుల గురించి మాట్లాడుతున్నారు కానీ కుటుంబ బాధ్యతలు ఆలోచించడం లేదు. మధ్యతరగతి ఏ విషయంలో అయినా సర్దుకుపోతుంటారు. వాళ్లకు కష్టసుఖాలు తెలుసు. డబ్బులో పుట్టిపెరిగిన వాళ్లకు కష్టసుఖాలు తెలియవు. కోరికలు పెంచుకుంటూ కష్టాలు కొని తెచ్చుకుంటున్నారు" అన్నాడు కృష్ణ.

"నేను చాలా అదృష్టవంతురాలినండీ మీ వంటి భర్త దొరకడం..." అంటూ కృష్ణ రెండు చేతులూ తీసుకుని కళ్లకు అద్దుకుంది శోభ.

"ఈ నీలి చందమామ జీవితాంతం తోడుగా వుండాలనే స్వార్థం నాది" అంటూ ఆమెను ప్రేమగా దగ్గరికి తీసుకున్నాడు కృష్ణ. ●

‘అమ్మ బొమ్మడి’

జె. మాలతి

అన్నం తినబోతూంటే గేటు తీసుకుని పోస్ట్ మాన్ రావటం కనిపించింది.

‘అన్నంలో పప్పు కలపండి... నెయ్యి వేస్తాను’ అంది రాజేశ్వరి. చటుక్కున లేచి చెయ్యి కడుక్కుని టవల్‌తో తడుచుకుంటూ గుమ్మం లోకి వచ్చాను.

‘విశ్వనాథం అంటే మీరేనా?’

తల ఆడించాను.

‘మీకు మనియార్డర్ ఉంది. ఇంటూ మార్కు లున్న చోట సంతకాలు చెయ్యండి’ అంటూ మనియార్డర్ ఫారమ్ ఇచ్చి డబ్బులు తీస్తున్నాడు పోస్ట్‌మాన్.

విశ్వనాథం మూతి మూరెడు పొడుగు చేసు కుని నవ్వుకుంటూ సంతకాలు చేశాడు.

‘కథలు రాస్తారాండీ మీరు?’ అడుగుతూ డబ్బు’అందించాడు పోస్ట్‌మాన్. ‘వినతి’ పత్రిక నుంచి తరచూ మనియార్డర్ తీసుకుంటున్నారు కదా. అందుకని...’ తిరిగి అతనే అన్నాడు.

‘ఔను’ మీరు చదువుతుంటారా?’

‘ఎక్కడండీ... తిరిగి తిరిగి ఈ ఉత్తరాలూ, మనియార్డర్‌లూ బట్వాడా చేసేసరికి కాళ్లు నొప్పులైపోయి ఇక ఏం చదవలేను. పత్రికల పేర్లవీ మాత్రం తెలుసు’ అంటూ నమస్కారం చేసి వెళ్లిపోయాడు పోస్ట్‌మాన్.

మనియార్డర్ డబ్బు ఆరొందలూ రాజేశ్వరికి ఇచ్చి మళ్లీ అన్నం ముందు కూర్చున్నాడు విశ్వనాథం.

‘ఎంత... ఆరొందలా?’ అంటూ మళ్లీ లెక్క చూసింది రాజేశ్వరి.

‘ఔను, ఆ మధ్య వరసగా ‘పిల్లల కథలూ –పిట్ట కథలూ’ అంటూ ‘వినతి’ పత్రికలో ఆరు వారాలు వేసారు కదా... ఆ డబ్బు పంపించారు’ అన్నాడు పులుసులోని ములక్కాడలు నము లుతూ.

‘ఆరు వారాలు వేసుకుని ముష్టి ఆరొందలి చ్చారా?’ అంటూ మూతి విరిచింది రాజేశ్వరి.

‘ఆరొందలు... చీర కొనుక్కో...’

‘ఆరొందలు... ఆరువేలు అన్నట్టు మాట్లాడ తారే’ అంటూనే ఆ డబ్బు తీసుకెళ్లి దాచుకుంది రాజేశ్వరి.

ఆ సాయంకాలం రాజేశ్వరి తమ్ముడు వేణు అక్కాబావల్ని చూడటానికి వాళ్లింటికి వచ్చాడు.

‘ఒరేయ్ వేణూ మీ బావగారి రచనలు పత్రికల్లో పడుతున్నాయిరా. ఇవాళే ఆరొందలు

మనియార్డర్ వచ్చింది, తెలుసా?' అంది రాజేశ్వరి వేణుకి కాఫీ ఇస్తూ ఆమె ముఖం మతాబులా వెలిగిపోతోంది.

'నిజంగానా, బావగారూ? మరి ఇన్నాళ్లూ మీరు రాస్తున్నట్టు చెప్పలేదేం? చెప్తే మేమూ సంతోషిస్తాంగా... ఇంతకీ ఏ పత్రికలో రాస్తున్నారేం?' అడిగాడు వేణు.

'ఆ... అంత ఏం రాసిపడిపోలేదులే. వుత్తినే కూచుంటున్నానుగా రిటైరయ్యి... అని పిల్లల కథలు రాసాను.'

'అయ్యో, పిల్లల కథలా? మీ ప్రిస్టేజికి భంగం. మంచి మంచి పెద్ద కథలూ, నవలలూ రాయండి. పేరుకి పేరూ, డబ్బుకి డబ్బూ. ఫలానా సీరియల్ వారం వారం వస్తోంది, మా బావగారు విశ్వనాధంగారు రాసారు అని చెప్పుకోవటానికి మాకెంతో గర్వంగా వుంటుంది. పెద్దపెద్ద కథలైనా రాయండి. ఇంతకీ ఏ పత్రికలో వేసారో చెప్పేరు కాదు.'

“వినతి' పత్రికటరా. రోజూ మధ్య రాత్రి లేచి కాయితాలూ, పెన్నూ తీసుకుని బరుకుతూంటే ఏమిటో అనుకున్నా. రాస్తున్నట్టు నాకే తెలియదు.'

'ఆ పత్రిక పేరెక్కడా విన్నట్టు లేదే...'

'నువ్వేం వింటావులే. నీకూ, మీ అక్కకీ సాహిత్యపు వాసన అసలు పడదు. ఇక ఆ విషయం వదిలెయ్. ఏదో ఊసుపోక నేనట్లా రాస్తుంటాను. పెద్ద స్కేలున్న నవలలూ, సీరియల్సూ రాయటానికి నేనేం యండమూరినా, మల్లాదినా?'

'కోపం వద్దు బావగారూ. నేనూ, మా అక్కా ఎలాగూ పుస్తకాలు చూడంగాని, మీరు రాస్తున్నారంటే మేం చదవనూ చదువుతాం – మా చుట్టుపక్కల వాళ్లందరి చేతా బలవంతంగా కూడా చదివించి తీరతాం. వేణా మజాకా... వేణు అంటే ఏమిటనుకున్నారు... మీకయితే బావమరిదిని కాని, బైట మన లెవెల్ ఎక్కువే...!

'నువ్వూ, మీ అక్కా చాలా గొప్ప వాళ్లేలే వోయ్. అలా ఒప్పుకోకపోతే నాకు ఫుడ్ దొరకదు.'

'సారీ అండీ బావగారూ, నేను మిమ్మల్ని ఏమైనా హర్ట్‌చేస్తే... కానీ ఒకటి చెపుతున్నా. మీకు రాసే టాలెంట్ ఎంత లేకపోతే మీరు రాసినవి వరుసగా ఆరు వారాలు... సిక్స్‌వీక్స్... వేసుకుంటారు? నేననేదేమంటే ఇక మీరు పిల్లల కథలు, పిల్లి కథలూ మానేసి కథలు రాసి మరింత లైమ్‌లైట్‌లోకి రండి. పేరు ప్రఖ్యాతులు వస్తాయి, డబ్బు కూడా ఎక్కువొస్తుంది.'

'విన్నారా మా తమ్ముడు చెప్పింది. మీరు టాలెంట్ వుండీ అలా జావకారి పోతారేం?'

'సరే బావగారూ, ఏదో పనిమీద ఇటుగా వెళ్తూ మిమ్మల్ని ఇద్దర్నీ చూచి పోదామని వచ్చాను. మళ్లీ రాత్రి వస్తాను. వచ్చినప్పుడు మంచి పత్రికలు రెండు మూడు తెస్తాను. వాటికి రాసి ఓవర్ నైట్ పెద్దరచయిత అయిపోండి.' అంటూ బైకెక్కి తుర్రుమన్నాడు వేణు.

ఆ రాత్రి రాజేశ్వరి, విశ్వనాధం భోజనం చేసి టి.వి. చూస్తూండగా మళ్లీ వచ్చాడు వేణు... భుజానికో బ్యాగ్ తగిలించుకుని.

'బావగారూ, బావగారూ! చూశారా మీ కోసం మంచి మంచి పత్రికలు ఎన్ని తెచ్చానో... వీటి అడ్రస్‌లు నోట్ చేసుకుని ఏ పత్రికలో ఏటైపు కథలు వేస్తున్నారో చదివి తెలుసుకుని, వాటికి కథలు రాయండి.' అంటూ కట్ట పుస్తకాలు అక్కడ పడేసాడు.

వేణుకి పుస్తకాలు చదవడం, కొనడం రెండూ అలవాటులేదు. అట్లాంటిది ఇప్పుడిన్ని పత్రికలు తెచ్చాడంటే తన కోసమేగా!

డ్యామ్ ప్లీజ్ అయిపోయాడు విశ్వనాథం.

'భోంచేసేవురా, రాత్రి పదవుతోంది.' బావ



గారికి ఇంత సేవచేస్తున్నాడు తమ్ముడనే ఆనం దంలో రాజేశ్వరి వేణు భుజమ్మీద చెయ్యివేసి లాలనగా అంది. 'ఇంకా లేదక్కా కానీ ఇంటి దగ్గర లావణ్య తను భోంచేయకుండా నా కోసం చూస్తుంది కదా, అందుకని ఇక వెళ్తాను. బావగారూ, కొత్త పత్రికలకి రాయండే... వస్తాను. బై' అంటూ కనుమరుగయ్యాడు వేణు.

* * *

'బావగారూ, పత్రికలన్నీ చూసారా? ఏమైనా నా కథ రాయటం ప్రారంభించారా?' అన్నాడు ఆ మర్నాడు.

'ఆ... ఆ... నువ్విచ్చిన పత్రికలన్నీ చూసానోయ్. అందులో 'శాంతి' 'ఆంధ్రరాణి' పత్రికలు రెండూ చాలా బాగున్నాయి. ఆ రెండు పత్రికల్లో కథల పోటీలు కూడా ప్రకటించారు.

వాటికి...'

'అద్గదీ... చురుకుదనమంటే అలా వుండాలి. కథలపోటీకి రాస్తే పత్రికల వాళ్లు తప్పకుండా చూస్తారు. ప్రైజ్ కూడా రావచ్చు.

'దాన్లో కథకి ఫస్టుప్రైజ్ అయిదువేలు, సెకండ్ ప్రైజ్ మూడు వేలూను...'

'మరి ఇకనేం... వెంటనే కథకు శ్రీకారం చుట్టండి, మీరు రాసి కాపీచేసి నాకివ్వండి. నేనే పోస్ట్‌చేస్తాను. ఆ రెస్పాన్స్‌బిలిటీ నాది.'

'ఇదిగోనోయ్. ఇప్పుడే మొదలెడుతున్నాను. పోటీ గడువుతేదీ ఆరురోజులే వుంది. నేను కాపీ చేసి నీకు రేపిస్తాను. ఆర్.ఎమ్.ఎస్. లో సాయంకాలం పోస్ట్ చెయ్యి.'

పడీ పడీ కథరాసి కాపీ చేశాడు విశ్వనాథం.

ఆ పని అయిపోగానే 'ఆంధ్రరాణి' పత్రిక చూసాడు. అక్కడా ఉగాది కథల పోటీకి గడువు తేదీ అదే వుంది. 'సరి, ఇక ఆలస్యం ఎందుకు?' అనుకుని దానికి కూడా ఇంకో కథ రాసి, అదీ కాపీ చేసాడు.

రెండూ ఒకే రోజులో రాసి, కాపీ చెయ్యటం వల్ల నడుం పట్టేసింది. అయినా పట్టువిడువక కవర్ల కోసం వెదికాడు. ఎట్లాగో అయిదు కవర్లు దొరికాయి. అందులో నాలుగు తీసి రెండు పత్రికలకీ రెండు కథల కాపీస్ లోపలపెట్టి, ప్రచురించని పక్షంలో రిటర్న్ చేయడానికి వీలుగా ఇంకో రెండు కవర్లకి తన అడ్రస్‌రాసి వేణు వస్తే ఇవ్వటానికి రెడీ చేసాడు.

ఆ వయసులో ఇన్ని పనులు చేసేసరికి బి.పి. రైజయినట్లు అనిపించింది.

'ఏయ్ రాజీ, ఫ్రిజ్‌లో చల్లటినీళ్లూ, అయిస్ క్రీమ్ తెచ్చి ఇవ్వవే. బి.పి. పెరిగినట్లుంది. రాజీ, ఏయ్ రాజీ...'

'ఇప్పుడేగా పిలిచారు... ఈ లోపల ఇల్లు పీకి పందిరి...'

'మాటకిమాట అప్పజెప్పే లక్షణం పోదు – నా మందుల పెట్టె పట్రా. బి.పి. పెరిగినట్టుంది. విను ముందూ...'

చెప్పినట్టుగానే సాయంకాలం ఏడున్నరకి వేణు వచ్చాడు.

'ఏం బావగారూ, కథలు రెడీయేనా?'

'రెడీయే లేరా. పాపం రాసి రాసి బి.పి. పెరిగినట్టుంది. స్లీపింగ్ పిల్ వేసుకు పడుకున్నారు. రెండు కవర్లూ ఇవిగో స్టాంపులన్నీ సరిగా అంటించి వెయ్యమన్నారు.'

కథలు పోస్ట్‌అయ్యాయి. పోటీగడువుతేదీ దాటిపోయింది.

ఏమేం బహుమతులు వస్తాయోనని మురిసిపోతున్నారు వాళ్లిద్దరూ.

రెండు పోటీల్లో బహుమతులు వస్తే ఉంగరమొకటి, దుద్దులజత ఒకటీకొని రాజేశ్వరికి ప్రెజెంట్ చేస్తానని ప్రమాణం చేసాడు.

ఆ రోజు రాజేశ్వరి పనిమనిషి చేత బూజులు దులిపిస్తోంది.

'ఎక్కడ బడితే అక్కడే కాయితాలూ, కవర్లూ. ఇవన్నీ అయ్యగారికి ఇయ్యవే.' అని కాగితాలు విశ్వనాథానికి ఇప్పించింది. ఆ కాగితాలు చూసుకున్న విశ్వనాథం బావురుమన్నాడు.

'ఏమయింది, ఏమయింది' అంటూ రాజేశ్వరి వచ్చింది.

'ఒకే కథ రఫ్ కాపీ, ఫెయిర్ కాపీ – రెండు కాపీలూ రెండు పత్రికలకీ పంపించానే.'

'అయితే రెండింట్లోనూ ప్రైజ్‌లు వస్తాయిగా.'

'నీ మొహం... వేణుని రమ్మని ఫోన్ చెయ్యి'

* * *



'ఏం బావగారూ, ఏమయింది, ముందు ఆరామ్‌గా కూచోండి. నాకేం అర్థమవలా అక్క ఫోన్లో చెప్పింది...' అడిగాడు వేణూ వస్తూనే.

'అదికాదురా వేణూ. రెండు పత్రికలకీ రెండు కథలూ రాసి ఫెయిర్ కాపీస్ కూడా రాశాను. అయితే కవర్లో పెట్టినప్పుడు ఒకే కథ కాపీలే రెండు పత్రికలకీ పంపించాను. ఇప్పుడు ఎవరు కథ వేస్తారో, ఎవరు వెయ్యరో ఇద్దరూ ఒక పత్రికకి తెలీకుండా ఒకరు వేస్తే నా పేరు బ్లాక్ లిస్ట్‌లోకి వెళ్లిపోతుందేమోనని భయంగా వుంది.'

'ఏం భయంలేదులే బావగారూ. ఏ పత్రిక లో ముందుపడితే. ఇంకో పత్రిక వాళ్లకి 'సారీ' అంటూ మనం చేసిన పొరబాటు చెప్పేద్దాం - అంటే ఫోన్లోనో లెటర్ ద్వారానో.'

'ఏమో నాకు మాత్రం చాలా ఆదుర్దాగా వుందోయ్.'

'సరే నాకు అంతకన్నా అర్జెంట్ పన్లు న్నాయ్. వెళ్లొస్తా... బావగారూ.'

'ఎట్లా పాడు చేసుకున్నానో. ఇక ఏ పోటీ లోనూ నాకథని ఎంటర్‌టైన్ చెయ్యరు.' అని గొణుక్కుంటూ రాత్రంతా పక్కమీద అశాంతిగా దొర్లాడు విశ్వనాథం.

మర్నాడు పొద్దున్న విశ్వనాథం వాకింగ్ నుంచి వచ్చేసరికి 'ఫోన్ చేసాడు వేణు. మీ కథలు రెండూ వాడసలు పంపనేలేదట. ఆ రోజు మీ కథలు పట్టుకుని స్టేషన్‌కి వెళ్తాంటే దోవలో వాడి ఫ్రెండ్ కనబడి వాళ్ల ఆఫీసరు కొడుక్కి సీరియస్‌గా వుందంటే హాస్పిటల్‌కి వెళ్లాడట. ఆ తర్వాత రెండు రోజులూ ఆ పనిమీదే తిరుగుతూ మీ కథల సంగతే మరచిపోయాడట. జ్ఞాపకం వచ్చి మూడోరోజు చూసేసరికి పోటీ గడువు తేదీ దాటిపోయిందట.'

బావగారికి ఏ మొహం పెట్టుకు చెప్తానని చెప్పలేదట. 'బావగారిని ఏమనుకోవద్దని చెప్ప క్కా' అని చాలా బతిమాలాడు పాపం.'

'అమ్మ బామ్మర్దీ!!' అనుకున్నాడు విశ్వ నాథం.

చదువు విలువ

వై.కె. మూర్తి

అలారం మోగగానే దోమతెరలో నుంచి చేయి బయటికిపెట్టి, అలారం ఆఫ్ చేసింది రాధ. శబ్దం ఆగిపోవడంతో వాతావరణం ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారినట్లు అనిపించింది. పక్కన పడుకుని హాయిగా నిద్రపోతున్న భర్త మోహన్‌ని చూస్తే ఒక్క క్షణం మనసులో అసూయ కలిగింది. 'ఆయన అదృష్టవంతుడు కాబట్టి మరో గంటసేపైనా హాయిగా పడుకుంటాడు' అనుకుంది.

ఆడపడుచు లీల గదిలో లైట్ వెలుగుతోంది. ఆమె ఎంసెట్‌కి తయారవుతోంది. లీలని చూస్తే రాధకి చిన్నతనం గుర్తుకొస్తుంది. చిన్నప్పుడు తనూ భవిష్యత్తు గురించి ఎన్నో కలలుకంది. ఆ కలలు ఆచరణలోకి రాకుండానే కలలుగా మిగిలిపోయాయి. పదవ తరగతిలో 86 శాతం మార్కులతో స్కూలు ఫస్ట్ వచ్చింది రాధ. తర్వాత ఇంటర్‌లో చేరింది. రెండో సంవత్సరంలో వుండగానే ఇంట్లో తన పెళ్లి గురించి మాట్లాడుకోవడం చూసి కంగారు పడింది. పెళ్లి తన చదువుకి అడ్డంకిగా నిలుస్తుందని, ఇప్పుడే వద్దని చెప్పాలనీ ఆమె అనుకోలేదు. పెళ్లి ఏదో ఒకరోజు జరగక తప్పదని, తన కలలోని రాజకుమారుడి రూపంలోనే పెళ్లికొడుకు ఉంటాడనీ అనుకుంది. కానీ...

వంటింట్లో స్టౌపై కాఫీపెట్టింది. పొద్దున్నే లేచి అంట్లుతోమడం విసుగ్గా వుంది. తను అనుకున్నదొకటి, జరుగుతున్నది మరొకటి. టీవీలో జాగింగ్ చేస్తున్న అమ్మాయిల్ని చూస్తూ తలుపుతెరుచుకుని వీధిలోకి పరుగెత్తుకెళ్లి చల్లటి గాలిలో స్వేచ్ఛగా, హాయిగా తిరగాలనిపిస్తుంది రాధకి. కానీ అలా చేయలేదు.

లీల కోసం కాఫీ తయారుచేసి తీసుకెళ్లింది. కాఫీ గ్లాసు తీసుకెళ్లి లీల టేబుల్ మీద పెట్టింది. ఆమె కన్నెత్తి కూడా దానివైపు చూడలేదు. 'తనకు తప్ప ఈ ఇంట్లోని వారెవరికీ తన విషయం పట్టదు. ఇంట్లో వారందరికీ ఎవరు మూడ్స్ వాళ్లకుంటాయి. ఎవరి ఇష్టాలు వారివి. వారందరికీ కావలసినవి చేసి అందివ్వడానికి తప్ప తనకంటూ వేరే కోరికలేవీ ఉండకూడదు కాబోలు' అనుకుంది. కానీ అంతలోనే 'ఛఛ అనవసరంగా ఆ అమ్మాయిని గురించి ఆలోచించి మనసు పాడుచేసుకోవడం ఎందుకు? ఎలాగూ ఒకటి రెండేళ్లలో పెళ్లిచేసుకుని వెళ్లిపోతుంది. తర్వాత ప్రశాంతంగా వుండవచ్చు' అనుకుంది.

డాక్టర్ అవ్వాలనే తన కోరిక తీరనందుకు రాధ అప్పుడప్పుడూ బాధపడుతూ ఉంటుంది. మరోసారి 'పోన్లే లీల అయినా తను అనుకున్న చదువు చదవగలుగు'తోందని మనసు స్థిమితపర్చుకునేది. లీలకి చదువు చెప్పించే భారం తన భర్త మోహన్ మీద పడటంతో ఆర్థిక ఒత్తిళ్లు బాగా పెరిగాయి. అత్తగారికి లీల అంటే వున్న ప్రేమ, గారాబం, తనని పురుగులా తీసేయడం, లీల మొండితనం... ఇవన్నీ ఆమె పెళ్లితోనే పరిష్కారమవుతాయని, అప్పుడు తను, అత్తగారు కలిసిమెలిసి హాయిగా వుండవచ్చు

నని' తనకు తానే సర్దిచెప్పుకుంటుంది రాధ.

క్రితం రోజు రాత్రి పొద్దుపోయేదాకా అత్త గారు, తన భర్తా చిన్నగా మాట్లాడుకున్నదాన్ని బట్టి ఆ శుభ ఘడియలు త్వరలో వచ్చే సూచ నలు కనిపించాయి. ఆమాట కొస్తే తాను తెలివి తేటలు, అవగాహన, నేర్పరితనం కలిగివున్న అమ్మాయి. అమ్మానాన్నల ఏకైక గారాల కూతు రు. ఇక్కడికి రాగానే తనలోని సుగుణాలన్నీ ఏమైపోయాయో అర్థం కావటం లేదు. ఆత్మ విశ్వాసం కోల్పోయింది. అందరితో నవ్వుతూ, చలాకీగా తిరుగుతూ వుండేది. తాను ఇప్పుడు ఎలావుందో...! ఎప్పుడైనా మోహన్ తన ఫ్రెండ్స్‌ని ఎవరినైనా పరిచయం చేస్తే ఎక్కడలేని తడబాటు వచ్చేస్తుంది.

అప్పుడప్పుడూ వినిపి స్తున్న తల్లీ కొడుకుల మాట లను బట్టి వీళ్లు లీల కోసం ఒక ఆర్మీ ఆఫీసర్ సంబం ధం చూస్తున్నారు. వాళ్లు బాగా ఉన్నవాళ్లు. పైగా అతను కట్నం తీసుకోడట. ఆ సంబంధం వదులుకోవడం వీళ్లకి ఏమాత్రం ఇష్టం లేదు.

మూడురోజుల తర్వాత లీలని చూసుకోవడానికి పెళ్లివాళ్లు వస్తున్నారన్న మాట విని రాధ చెవి లో అమృతం పోసి నట్లయింది. తన కష్టాలు ఇంత త్వ రగా తీరతాయ నుకోలేదు.

లీలను చూసుకోవడానికి పెళ్లి వారొస్తారు, ఇల్లు శుభ్రంచేయమని అత్తగారు చెప్పడంతో మునుపటి రాధగా మారిపోయింది. 'మీరేమీ కంగారు పడకండి అత్తయ్యా... అన్నీ నేను చూసుకుంటాను' అని భరోసా ఇచ్చింది.

వాళ్లు వచ్చి కూర్చునే గదిని అందంగా, ఆకర్షణీయంగా · అలంకరిస్తుంటే 'కాసేపు విశ్రాంతి తీసుకోమ్మా అలసిపోయావ్' అని అత్త గారు అనడం ఆవిడలో వచ్చిన మార్పుని సూచి స్తోంది.

తన భార్యలోని చలాకీతనం, నేర్పరితనాన్ని మోహన్ మొదటిసారిగా చూస్తున్నాడు. ఆరోజే పెళ్లివారు వచ్చేది. లీలలో ఏమాత్రం ఉత్సాహం లేదు. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నా... తల్లి, అన్నయ్య పట్టించుకునే స్థితిలో లేరు. చదువు, పరీక్షలు, భవిష్యత్తు ఇలాంటి మాటలు ఆ తల్లీ కొడుకులకు పట్టవు. వాళ్ల ఉద్దేశంలో మంచి భవిష్యత్తు అంటే ఆ వచ్చే పెళ్లికొడుకుతో లీల పెళ్లి జరగడం మాత్రమే.

కొద్దిసేపట్లో పెళ్లివారు వస్తారనగా లీలని తయారుచేద్దామని ఆమె గదిలోకి వచ్చింది రాధ. రాధని మింగేసేలా చూస్తూ 'వదినా నన్ను విసిగించకు. నువ్వు నన్నేం తయారుచేయనక్కర్లేదు. వెళ్లిపో' అని అరిచింది. అది చూసి మరేం మాట్లాడడానికి ధైర్యంచాలక ఆ పని అత్తగారికి అప్పజెప్పింది. సరిగ్గా నాలుగవుతూండగా పెళ్లి కొడుకు రవీంద్ర తన అమ్మ, అన్నా వదినలు, ఇద్దరు చెల్లాయిలతో కలిసి వచ్చాడు. వారంతా మంచి, మర్యాద, సంస్కారం ఉన్నవాళ్లలానే వున్నారు. చెల్లెళ్లిద్దరూ మహా ఉత్సాహంగా, చలాకీగా వున్నారు. అతని వదిన ఎంతో కలుపుగోలుగా, ఆప్యాయంగా మాట్లాడుతోంది. అంత మంచివాళ్లు లీలకు దొరకుతున్నందుకు రాధకి అసూయగా అనిపించింది. కానీ మరుక్షణమే ఛీఛీ... ఇలా ఆలోచిస్తున్నానేమిటి? అనుకుంది. వాళ్లంతా ఎప్పట్నుంచో తెలిసిన వాళ్లలాగా మాట్లాడుతున్నారు.

ఇంతలో అత్తగారు లీలని తీసుకురమ్మని



హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్‌లో మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సగ్గు రాజయ్య కథల సంపుటి 'లండన్ కోటు'ని ఆవిష్కరిస్తున్న పద్మభూషణ్ డాక్టర్ సి. నారాయణరెడ్డి. చిత్రంలో రఘుశ్రీ, గ్రంథకర్త, డా॥ ఎన్. గోపి, ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ, అంబల్ల జనార్దన్ ఉన్నారు.

సైగచేశారు. లీల గదిలోకివెళ్లింది రాధ. బలికి సిద్ధంగా వున్న మేకపిల్లలా కూర్చునివుంది లీల. పిలిచిన వెంటనే అయిష్టంగానే లేచి వదినగారి వెంట వచ్చింది. అలాంటి సమయంలోనూ ఆ అమ్మాయి తన సహాయం అవసరం లేనట్టు ప్రవర్తించడం రాధకు కొంచెం బాధకల్గింది. 'ఇలాగే తనను చూసుకోవడానికి వచ్చారు. చూసారు, నచ్చానన్నారు. పెళ్లిజరిగిపోయింది. అంతే... ఆనాటి కుమారి రాధ ఈనాడు శ్రీమతి రాధగా మారిపోయింది. అప్పుడు తను... ఇప్పుడు లీల' అనుకుంది రాధ.

లీల రావడంతోనే అందరి చూపులూ ఒక్క సారిగా ఆమెపైకి మళ్లాయి. రవీంద్ర లీల అందాన్ని రెప్పవెయ్యకుండా చూస్తున్నాడు. వాళ్ల ముఖాల్లో కదలాడుతున్న భావాలను బట్టి వాళ్లందరికీ లీల నచ్చిందని అర్థమవుతోంది. అత్తగారు, శ్రీవారు ఊపిరి పీల్చుకున్నట్లు కని పించారు రాధకు. అక్కడ తాను ఒకదాన్ని ఉ న్నాననే స్పృహ కూడా లేకుండా వాళ్లందరూ ఎలా మాట్లాడేసుకుంటున్నారో అనుకుంది రాధ. హఠాత్తుగా ఏదో గుర్తుకువచ్చినదానిలా లేచివెళ్లి రవీంద్ర ప్రక్కన కూర్చుని రవీంద్రవైపు తిరిగి 'మీతో ఒక విషయం మాట్లాడదామను కుంటున్నాను' అంది.

'చెప్పండి'

'మా లీలకి చదువంటే మహా ఇష్టం, ఎం సెట్ రాస్తోంది. డాక్టరవాలని చిన్నప్పటి నుంచీ ఆమె కోరిక. ఆ కోరిక తీరేలా మీరు చూడగ లరా?' సూటిగా అడిగింది.

రవీంద్ర కొన్ని క్షణాలు మౌనంగా ఉన్నాక 'అక్కయ్యగారూ లీల కలలు ఇకనుండి నా కలలు అవుతాయి. నేనెలాగూ మూడేళ్లపాటు అమెరికాలో వుండాలి. ఈలోగా ఇక్కడ లీల చదువుకోవచ్చు. నేను వచ్చేటప్పటికి లీల చదు వు చాలామటుకు అయిపోతుంది' అన్నాడు.

అది విన్న రవీంద్ర వదిన 'అత్తమ్మా! మరిది గారి ఎంగేజ్‌మెంట్ ఇవ్వాళే కానిద్దాం, ఇలాంటి తోడికోడల్ని వదులుకోవడం నాకెంతమాత్రం ఇష్టంలేదు' అంది.

'నువ్వు కరెక్ట్‌గా చెప్పావ్. రవీంద్ర అమెరికా వెళ్లిపోవాలి కాబట్టి త్వరగా ఎంగేజ్‌మెంట్ కానిచ్చేద్దాం' అన్నారు రవీంద్ర అమ్మగారు.

'పట్టుచీర, పూలు, పండ్లు, కొబ్బరికాయ... అన్నీ సంప్రదాయం ప్రకారం తీసుకొచ్చి తాం బూలాలు పుచ్చుకున్నారు. భోజనాలైన తర్వాత వచ్చిన వాళ్లంతా ఎక్కడివాళ్లక్కడకు వెళ్లిపో యారు. సర్దుకోవడానికి రాధ వంటింట్లోకి వెళ్లింది. పనిచేసుకుంటుంటే ఎవరో వెనక నిలబడినట్లు అనిపించి వెనక్కి తిరిగి చూసింది. చెమ్మగిల్లిన కళ్లతో లీల నిలబడివుంది.

'ఏమైంది లీలా? ఎందుకలా వున్నావు?' ఆప్యాయంగా అడిగింది.

'వదినా! ఎవరూ చేయని సాహసం చేసి నా కోరిక తీర్చావు. నీకు ఎలా థ్యాంక్స్ చెప్పాలో తెలియడం లేదు' అంది మనస్ఫూర్తిగా.

'పిచ్చిదానా... నేనేం గొప్పపని చేసాను?' అయినా నువ్వేం నాకు పరాయి దానివి కావు గా. ఒకప్పుడు నేను కూడా నీలాగే డాక్టర్ కావా లని ఆశపడ్డాను. కానీ నాకప్పుడు ఎవరూ సహా యంగా నిలవలేదు. అందుకే చదువు విలువ నాకు బాగా తెలుసు.'

'వదినా! నువ్వు చేసిన సహాయం వల్ల నాలో కొత్త ఉత్సాహం పుట్టుకొచ్చింది. నువ్వు చేసిన ఉపకారానికి జీవితాంతం ఋణపడి ఉంటాను' అంది లీల వదిన భుజంపై తలవాలుస్తూ. ●

పెదవు మోడు తేడా పెగ

ఇచ్ఛాపురపు
రామచంద్రం

ఆ బల్లకి నాలుగువైపులా ఉన్న నాలుగు కుర్చీలలో కూర్చున్నవారు సినీనిర్మాత నిరంజన్, దర్శకుడు దర్పణ్, సంగీత దర్శకుడు రాగేశ్వరరావ్, సినీరచయిత శ్రీనివాస్ ఉరఫ్ శ్రీ.

బల్లమీదున్నది మందు సీసా. ఫారిన్ విస్కీ బాటిల్. అందుకే ఆ ఠీవీ, గర్వమూ. దాని పక్కన విధేయంగా ఒదిగి ఉన్నవి సోడాబుడ్లు, మంచుముక్కలు గల ఫ్లాస్కు.

మంచింగ్‌కి ముక్కలను కడుపులో దాచుకొని, ఏమీ ఎరగని నంగనాచిలా కనబడుతున్న హాట్ ప్యాక్.

సినిమాలో ఎక్స్ట్రాల్లా – మరింత ఒదిగొదిగి ఉన్నవి – గ్లాసులు, ప్లేట్లు, చెంచాలూ, సిగరెట్ పెట్టెలూ, నిప్పుపెట్టె.

కుర్రాడువొచ్చి బుద్ధిగా గ్లాసులు సిద్ధం చేశాడు. గ్లాసులు సిద్ధం చేయడమంటే అప్పటికే అవి అతి శుభ్రంగా ఉండి తళతళలాడుతున్నా, మరోసారి కడిగి తుడిచినట్లు నటించడం, గ్లాసుల్లో మందూ, సోడా, మంచుముక్కలూ వేసి... ప్లేట్లలో మంచింగ్ ముక్కలుంచి... సిగరెట్లూ అగ్గిపెట్టే అందుబాటులో ఉంచడమన్నమాట.

మూత తీసేసరికి బుస్సుమంటూ పొంగుతూ తన్ను కొచ్చింది సోడా. అంతకంటే పొంగిపోతున్నారు వీళ్లు నలుగురూ. ఔను... నాలుగు నెలల గ్యాప్ తరువాత కూర్చుంటున్నారు మరి. కిందటి సినిమా తీసి నాలుగు నెలలు అయిపోయింది. అది బాగానే ఆడింది. అయినా తదుపరి చిత్రం తీయలేకపోవడానికి కారణం... వాళ్లు నలుగురూ నలభై ఐదుకి పైబడినవారే.

మందు, విందు, పొందు లాంటి కొన్ని విషయాలలో ఎంత కుర్రవాళ్లు, ఆధునికులూ, ఫాస్టో... మరికొన్ని సందర్భాలలో అంత ముసలివాళ్లూ, పాతచింతకాయ పచ్చడీ, నత్తలూ. సినిమా తియ్యడానికి 'కథ' ఉండాలంటాడు ఆ దర్శకుడు! స్క్రిప్ట్ సిద్ధంకానిదే షూటింగ్ మొదలు పెట్టనంటాడు. ఇది వొట్టి పాత సినిమా యుగం మనస్తత్వం కాదూ? ఈ రోజుల్లో సినిమా తీసే యడం పూర్తయ్యాకే కథ ఉండడంలేదు కదా. సినిమా తియ్యక ముందు స్టోరీ ఏమిటి? అది హిస్టరీయే కదా! తెలుగు సినిమా చరిత్రలో ఇప్పుడు తెలుగు సినిమా? అంటే బాలక్రిష్ణో, చిరంజీవో, నాగార్జునో అంతే కదా? సినిమా మొదలెట్టాలే కానీ క్లాప్‌బోయ్

అయినా చెప్పేస్తాడు కథ. ఈ సత్యాన్ని ఆ చతుష్టయం అంగీకరించరుగాక అంగీకరించరు. ఆరు పాటలూ, ఐదు ఫైట్లూ, హీరోయిన్‌ది ఓ స్నానమూ, హీరో హీరోయిన్లు కిందామీదా పడడాలు మూడు – వెరశి తెలుగు సినిమా ఉరఫ్ యూత్ పిక్చర్... అనే ఆధునిక సినీసూత్రాన్ని జీవితంలోకి తెచ్చుకోకపోబట్టే ఆ రచయిత నాలుగు నెలలు తీసుకొని గానీ కథ రాయలేకపోయాడు. రచయిత కథ రాయలేకపోయాడు కనుక మిగిలిన శాఖల వాళ్లకి పనిలేకపోయింది. ఎట్టకేలకు రచయిత కథ రాసి తెచ్చాడు కనుకనే ఈ సిట్టింగు, ఉత్సాహం, మందూ, ఎట్సెట్రాలు. పెద్దవిషయాలు మందు మీదే కదా తేల్చుకునేది.





"సబ్జక్టేమిటి?" రెండో రౌండు ముగిశాక అడిగాడు దర్శకుడు.

"ప... గ..." నోట్లో చికెన్ పీస్ ఉండడం వల్ల మధ్య గ్యాప్ వొచ్చింది పదంలో.

"ప... గ... ఐదూ మూడూ" మేధావిలా నవ్వాడు సంగీత దర్శకుడు.

"ఐదూ మూడూ! అదేమిటీ?" అడక్కుండా ఉండలేకపోయాడు నిర్మాత.

"సరిగమపదని... లో ఐదు ప మూడోది గ. ఐదూ మూడూ అంటే ప.గ." నవ్వాడు సం.ద. తన తెలివితేటలకి తానే మురిసిపోతూ.

"సరి...!" విసుక్కున్నాడు నిర్మాత సిగరెట్ అందుకుంటూ. "ఒకటీ రెండూ..." మళ్లీ నవ్వాడు సం.ద. "అంటే... స... రి..."

"చాలు" కసురుకున్నాడు నిర్మాత.

మూడో రౌండుకి శుభారంభం చేస్తూ "ఇక మనం కథలోకి వెళ్దామా?" అడిగాడు దర్శకుడు.

'తప్పకుండా. రెడీ... స్టెడీ... స్టార్ట్" అంటూ రచయిత వైపు చూసాడు నిర్మాత. మందు గుక్క తాగి... సిగరెట్ అంటించి... జేబులోనుంచి ఒక కాగితం తీసి లాంచనప్రాయంగా ఒకసారి దానివైపు చూసి... సరస్వతీ నమస్తుభ్యం చదివి (ఇది రచయిత గారి సెంటిమెంటు, ఏదైనా రాసే ముందు కాని, తను రాసింది చదివే ముందు కాని విధిగా సరస్వతీ నమస్తుభ్యం చదువుతాడు) గంభీరంగా అన్నాడు. "ఇది ప్రధానంగా

పగ కథ."

నిర్మాత కుర్రాడిని పిలిచి "ఇది సీక్రెట్‌గా ఉంచవలసిన మ్యాటరు. కిటికీ తలుపులు మూసెయ్. బయటినుంచి ఎవరూ వినకుండా జాగ్రత్తగా చూడు" అని అదేశాలిచ్చాడు. రచయిత చెప్పే కథ పైవాళ్ల చెవిన పడిందో, వాళ్లు తమ కంటే ముందు బొమ్మతీసేస్తారని... యీ రంగుల లోకమంతా మాయామేయ జగమనీ అతని భయం. అందులో కొంత నిజమూ, అనుభవమూ లేకపోలేదు. అలాగే బోయ్‌కి జాగ్రత్త చెప్పి - నిర్మాత తన కుర్చీలో సర్దుకుని కూర్చున్నాడు. దర్శకుడు కూడా బుద్ధిమంతుడిలా దృష్టినంతటినీ రచయిత ముఖంమీదే పెట్టి ఉంచాడు.

కథ జరుగుతూంది... సీసాలో మందు తరుగుతోంది. గ్లాసుల శబ్దాలూ... అగ్గిపుల్లలు గీసిన శబ్దాలూ మినహా అక్కడ నిశబ్దంగా ఉంది. రచయిత అలాంటి వాతావరణంలో కథ చెబుతున్నాడు.

సిగరెట్లు తగలబడుతున్నాయి వారినోళ్లలో. కథ కంచికో కాటికో వెళ్లడానికి దగ్గరపడుతూంది. సీసాలో మరో రౌండుకి మాత్రం సరిపడే విస్కీ, అలాగే పరిమితంగా సిగరెట్లు ఉండగా 'కథ అయిపోయింది' అని చెప్పేసాడు రైటర్.

"కథ - ఎక్సలెంట్..."

"వండర్‌ఫుల్..."

"మార్వలస్..."

రచయితలో చాలా ఆనందమూ, కొంచెం గర్వమూ. మీసం మెలివెయ్యడానికి అతను నున్నగా గీసుకున్నాడు. సరిగ్గా ఆ క్షణంలో... రచయిత తన కథని తిరుగులేదనుకుంటున్న తరుణంలో... అతని బుగ్గమీద... దోమ!

"కరవడానికి కాదులే. కలవరపడకు".

"మరి? దోమంటే కరవడమూ, సంగీతం పాడడమే కదా?" అడిగాడు రచయిత.

"ఇప్పుడు మాత్రం కరవడానికి కాక నీ కళ్లు తెరిపించడానికే నీ బుగ్గమీద వాలాను."

"నా కళ్లు మూసుకుపోయాయనా? తెరిపించడం? మందు మరీ అంత తాగలేదులే."

"మందు మూత కాదు. గర్వంతో కళ్లు మూత. పగ మీద గొప్పకథ రాసేసానని నువ్వు తెగ గర్వపడిపోతున్నావు! నువ్వు రాసిన కథ కంటే వెయ్యి రెట్లు గొప్ప కథలో పాత్రను నేను" సంగీతం పాడినట్లు చెప్పింది దోమ. "సబ్జక్ట్ పగే."

"సరే. చెప్పు. బాగుంటే వాడుకుంటాను."

"మత్కుణం... అంటే నల్లి. నీకు తెలిసి ఉండకపోవచ్చు. సుమారు ఏభై అరవయ్యేళ్ల క్రితం నల్లులదే రాజ్యమంటే నమ్ము. సినిమా హాలులో కుర్చీలు, బస్‌లలో సీట్లు, మంచాలు... సోఫాలు... పరుపులు... నల్లిలేని చోటే ఉండేది కాదు. నల్లి కుట్టని నరుడే ఉండేవాడుకాదు... అంటే నమ్ము నరమానవా. పరిస్థితి ఎంత విషమించిందంటే- "నల్లుల బాధ నారాయణుడికి కూడా వద్దు. పగలు పనితోచనివ్వవు, రాత్రి నిద్రపోనివ్వవు వీటిని సమూలంగా అంతం చెయ్యకపోతే మన నరజాతి అంతు చూసేటట్లున్నాయి. వేడినీళ్లు పోయడం, మంచాలు వగైరాలను ఎండలో వెయ్యడం... కిరసనాయిలు పొయ్యడం... ఎన్ని చేసినా వీటిని కడతేర్చలేకపోతున్నాం" అంటూ జనం మీటింగులు వేసి మరీ చర్చించేవారు. "నల్లుల బాధ లేకుండా చేసే చిట్కా" అని వార్తాపత్రికలలో ప్రకటనలు వచ్చేవి. ఒకరు ఆ చిట్కా పంపమని పది రూపాయలు - ఆ రోజుల్లో పదిరూపాయలంటే పైపైన లేవు - పంపగా... ఆ కంపెనీ నుంచి



వచ్చిన పాకెట్‌లో ఒక సీసా ఉంది. దానిలో నల్లటి ద్రవం. 'ఈ ద్రవాన్ని ఒక్క చుక్క నల్లి నోట్లో వెయ్యండి పెదవులు లాగి. ఈ విషం దాని పొట్టలోకి వెళ్లడమే తడవుగా అది చస్తుంది. చచ్చితీరుతుంది. ఒకవేళ ఏ కారణంగా అయినా నల్లిచావకపోతే దీనితో మేము పంపుతున్న రెండురాళ్లలోనూ చిన్నదానిమీద నల్లిని ఉంచి, పెద్దరాయితో కొట్టండి. మూడో దెబ్బకు కూడా నల్లి చావకపోతే నేలమీద పడుకోబెట్టి కాలిబొటన వేలితో గట్టిగా నలిపి చంపెయ్యండి' అని చిట్కా రాసిన కాగితం కూడా పంపారు. దీనినిబట్టి ఆ కాలంలో నరుడికి ఎంత ప్రాణసంకటమయిందో అర్థంచేసుకోగలరు..." ఆగింది దోమ.

రచయిత అర్థం చేసుకోగలనన్నట్లు తల ఊపాడు.

దోమ మళ్లీ చెప్పసాగింది. "మనిషి

నల్లిని శత్రువుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికమీద నల్లీ సంహారిణి అదే... మత్కుణ మారణాయుధం అనదగిన డి.డి.టి. పౌడర్‌ని కనిపెట్టి ప్రయోగించాడు. దీనితో నల్లిజాతే అంతరించిపోతుందని తెలిసింది. అంతే... కొన్ని మత్కుణాలు దేవుడి గురించి తీవ్రమైన తపస్సు చేసాయి. సామూహిక మానభంగం, సామూహిక భోజనం, సామూహిక భజన అంటారే... అలాగ... సామూహిక తపస్సు చేసాయి వేలకొద్దీ నల్లులు.

ఇలాంటి సామూహిక తీవ్రతపస్సు – దేవుడికి కూడా కొత్తే. అంచేత కొంచెం కంగారుపడి – తొందరగానే ప్రత్యక్షమైపోయి "నల్లుల్లారా! ఏమి మీ కోరిక?" అని అడిగాడు.

మనుషుల మీద పగబట్టిన నల్లులు 'మా జాతి అంతరించిపోతోంది. మాకు మనుషుల మీద పట్టరాని కసిగా, పగగా ఉంది. కొత్తజాతి నొకదానిని సృష్టించండి మా అంశతో. మేము ఎగరలేకపోబట్టి నరులు మమ్మల్ని హింసలు పెట్టి చంపగలిగారు. అంచేత – మీరు రూపొందించబోయే కొత్తజాతికి రెక్కలుండాలి. ఎగ

గలగాలి. మనిషిని నల్లి కుడితే బాధేతప్ప వ్యాధి కలగలేదు. కాని కొత్తజీవులు కుట్టాయో మని షికి వ్యాధులు కూడా రావాలి వాటి ద్వారా. సర్వాంతర్యాములై ఎక్కడపడితే అక్కడ ఉండ గలగాలి. కాటుతోనే కాక సంగీతంతో కూడా మనిషిని హింసపెట్టగలగాలి. అప్పటికి గానీ మా మత్కుణ జాతి పగ తీరదు' అని ముక్త కంఠంతో విన్నవించాయి.

"ఎంత పగ! ఎంత పట్టుదల! ముచ్చటే స్తూంది చూస్తూంటే... మీ మాటలు వింటుంటే కాని... పగ అడగించుటెంతయు శుభంబు..."

"వొద్దు భగవంతుడా! నీతులు వద్దు. ఎంత గుండె మండితే మేమిలాటి కోరిక కోరతామో ఒక్కసారి ఆలోచించు. మేం కోరిన వరం ప్రసా దించు. తపస్సు తక్కువైతే ఆ మాట చెప్పు"

"లేదు... లేదు... సామూహిక తపస్సు కదా... ఎక్కువే అయింది. సరే మీ కోరిక తీరు స్తాను. కానీ... మరో జీవరాశిని... జాతిని సృష్టించి మాత్రం కాదు. ఇప్పటికి అనామకంగా ఉన్నాయి దోమలు. అనకాపల్లి, విజయనగరం లాంటి కొన్ని ఊళ్లలో తప్ప దోమలకు పెద్దగా గుర్తింపు లేదు. కాని... యికపై దోమలు అన్ని చోట్లా వీరవిహారం చేసేయడం మొదలు పెడతాయి. దోమలు మనిషికి చాలా పెద్ద సమస్య అవుతాయి. మీరు తీర్చుకుందామను కుంటున్న పగ, ప్రతీకారం అవి తీర్చుకుం టాయి. సంతోషమేనా? సంతృప్తేనా?" అడి గాడు దేవుడు.

"ఓ! అది మరీ మంచిది. మా చేతులకు మట్టి అంటుకోకుండా... అదేలే... మాకు పాపం రాదు... మా పగా తీరుతుంది." అని ఆ నల్లి తపస్వులు అంగీకరించగానే దేవుడు తథాస్తు అంటున్నట్లు చేతులు ఆడించి ఆకాశం ఎగిరి మాయమైపోయాడు.

ఓసారాగి, "నరుడా! దోమలు యీ రోజుల్లో మనుషులని ఎన్నివిధాల పీడించి వదులు తున్నాయో నీకు తెలుసుకదా!" అడిగింది దోమ.

"తెలియకేం? రాసుకోనివ్వవు, చదువుకో నివ్వవు, మాట్లాడుకోనివ్వవు, ఝుమ్మంటూ సంగీతం పాడుతూ మనిషి చుట్టూ ముసురు కుంటాయి. కొన్ని దోమలవల్ల జ్వరాలు వస్తు న్నాయి. నెలసరి సరుకులతో దోమలను దూరం గా ఉంచే సాధనాలు... దోమల చక్రం లాంటివి తెచ్చుకు తీరవలసిందే రాత్రి నిద్రపోవాలంటే. ఆర్థికంగా యిలా వేధిస్తున్నాయి. ఏంచేసినా అజేయంగా ఉండిపోతున్నాయి తప్ప మనిషికి లొంగడం లేదు."

"రామకృష్ణ పరమహంస శిష్యులు బలరాం బోస్ అనుకుంటాను వారి పేరు... వీరు కూడా దోమల వలన భంగపడినవారే. దోమల బాధ వలన తపస్సు సాగించలేనివారే", అంటే దోమ లకి తిరుగులేదనే కదా?"

"నిస్సందేహంగా..." ఒప్పేసుకున్నాడు రచ యిత.

"చూసావా? పగ... ప్రతీకారం కథ అంటే ఏ రేంజిలో ఉండాలో. ఇకమీదట మెదడుకి మరింత పదునుపెట్టు... ఓ.కె.? నామాటలు విన్నావు కదా అని కుట్టకుండా పోతున్నాను" అని దోమ అతని బుగ్గ మీంచి ఎగిరిపోయింది.

"కథ బాగానే ఉంది కానీ తెలుగు తెరకి పనికిరాదు" గొణుక్కున్నాడు రచయిత.

"ఏమిటి కవిగారూ మీలో మీరే మాట్లాడు కుంటున్నారు?" అడిగాడు నిర్మాత.

"ఏమీ లేదు. కథబాగానే ఉందికదా... ఆ గ్లాసు నింపవయ్యా కుర్రాడా! సీసాలో మరో రౌండుకి వచ్చేంత ఉంది కదా?" అంటూ సిగ రెట్ అంటించాడు సినీరచయిత. ●

కామేశం - శిష్యుల సన్మానం

అర్థరాత్రి దాటడానికి రెండునిమిషాలుంది.

నిర్మానుష్యమైన బైపాస్ రోడ్డుమీద నిర్దాక్షిణ్యంగా కామేశాన్ని వదిలేసి, చక్కా పోయింది హైటెక్‌బస్.

లగేజితో రోడ్డుదాటి తమ పట్టణంలోకి వెళ్లే మార్గంవైపు కదిలాడు కామేశం.

మంకీక్యాప్, ఒంటి చుట్టూ కప్పుకున్న శాలువాతో చిన్నసైజు డైనోసార్ ఆకారంతో మీదకు వస్తున్న అతన్ని చూసి చలికి ముడుచుకున్న ముసలికుక్క ఒకటి మొరగబోయి మానుకుంది.

అసలే కుక్కలంటే భయపడే కామేశం అంత ఘోర చలిలోనూ గబగబా మంకీక్యాప్, కప్పు



కొత్తపల్లి ఉదయ్‌బాబు

కున్న శాలువా తీసేసి, చేతిలో ఉన్న బ్యాగ్‌లో కుక్కేసి తానూ ప్రస్తుత సమాజంలో హూందాగా వ్యవహరిస్తున్న వ్యక్తిలా నిలబడ్డాడు.

అతని నిజస్వరూపం చూసిన కుక్క మళ్లీ మొరగబోయి, కరెంటుషాక్ కొట్టిన గేదెలా అతను చలికి వణకడం చూసి, తననేదో చేయ బోతున్నాడు అనుకుని అక్కడ నుంచి దూరంగా నిర్మానుష్యంగా ఉన్న బస్‌స్టాప్ షెల్టర్‌లోకి పారి పోయి, సుఖంగా పడుకుంది.

అమ్మయ్య! అనుకుంటూ చదువుతున్న ఆంజనేయ దండకం ఆపాడు కామేశం.

అంతలోనే అతనికి అనుమానం వచ్చింది.

ఆంజనేయ దండకం సగమే పూర్తిచేసి ఆపే స్తే స్వామికి కోపం వచ్చి మరలా ఆ ముసలి శునకరాజాన్ని ప్రేరేపిస్తాడేమో అనుకుని, "స్వామీ! తొందరగా ఓ ఆటోనో, లారీనో వచ్చి నన్ను వూరిలో మెయిన్‌రోడ్డు మీద పడేలా చేయ వయ్యా! రేపు మంగళవారమే నీకు అష్టోత్తరం చేయిస్తాను" అని ముందుగా మొక్కుకుని, ఆంజనేయ దండకాన్ని పూర్తిచేసాడు కామేశం.

కరుణామయుడైన ఆ స్వామి కృప వల్ల వెంటనే ఓ లారీ వచ్చి ఆగింది అతని ముందు.

"ఏం సార్! ఎక్కడిదాకా?" అడిగాడు డ్రైవర్ స్థానంలో ఉన్న వ్యక్తి.

"ఓవర్ బ్రిడ్జి దాటి అవతలకు వెళ్తుందా?" అడిగాడు కామేశం.

"అవతలకు ఎల్లదుగానీ... రండి! బ్రిడ్జి మీద దింపేత్తాను" అన్నాడు అతను.

బ్రతుకు జీవుడా అనుకుంటూ... సుఖ నిద్రలో ఉన్న ముసలి కుక్క మీదపడి కండ పీకేస్తుందేమో అన్నంత వేగంగా తన మూడు పాతికకేజీల శరీరాన్ని లారీ కేబిన్‌లో కుదేసాడు కామేశం.

డ్రైవర్ వెనుకే పొడుగాటి బెంచీ లాంటి దానిమీద విక్రమార్కుడి ఫ్రెష్ శవంలా నిద్రపో తున్న శాల్తీ కాళ్ల మీద కామేశం పడటంతో ఆ శాల్తీ ఓసారి కప్పుకున్న తెల్లదుప్పటి తీసి, కోప్పడిపోయి విప్పార్చిన నేత్రాలతో కామేశాన్ని మరోసారి పైనుంచి కింద దాకా పరిశీలించి తిరిగి శవాకారం దాల్చాడు.

"క్లీనర్‌నాకొడుకండి. మీవూరే. నిద్రకాగ లేదు... ఎదవ సచ్చినాడు" అన్నాడు డ్రైవర్!

"అలాగా!" అన్నాడు కామేశం ఏమనాలో తెలీక!

"అదిసరేగాని ఏడనుంచొత్తన్నారండీ?" అడిగాడు డ్రైవర్.

"గుంటూరు నుంచి"

"ఏం పనిమీద ఎల్లారు సారు?"

"నేను ఓ చిన్న కవినిలే!" అన్నాడు కామే శం.

కామేశం వైపు తిరిగి పకపకా భళ్లున సీసా పగిలిన శబ్దంతో నవ్వాడు వాడు.

కామేశం మళ్లీ ఆంజనేయ దండకం అందు కున్నాడు - ఘుప్పుమని ముక్కుకు తగిలిన వాసనతో. కల్లువాసన పడదు కామేశానికి.

"అంటే సినిమా పాటలు గానీ రాత్తారా బాబూ!"

"అవి రాయను గానీ కవిత్వం రాస్తాను"

"ఎందుకొచ్చిన కవిత్వం గానీ 'యిప్పటి కింకా నా వయసు - నిండా పదహారే..., అ... అంటే అమలాపురం...' అట్టాంటి పాటలు రాయండి బాబూ! డబ్బుకి డబ్బు; పేరుకు పేరు..." అన్నాడు వాడు.

"నాకు అలాంటి పాటలు యిష్టం ఉండవు!" ఆంజనేయ దండకం మధ్యలో ఆపితే మళ్లీ స్వామికి కోపం వస్తుందేమో అన్న భయంతో

అన్నాడు కామేశం.

"కవి అన్నాక అన్ని రకాలూ రాయాలి కదండీ మరి. కవిత్వం రాస్తానంటిరి గదా! అమ్మాయిల మీద రాస్తారా!"

"ఊహు రాయను. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అన్యాయాల మీద, అక్రమాల మీద వ్రాస్తాను."

"దానివల్ల ఎవరికి లాభం?"

"అందరికీ లాభం!"

"ఎలా? లంచంలేందే దేశంలో పనే జర గదు. మీరు మీ కవిత్వంతో దారి సూపగలరా? ఆడదాన్ని మగాడు ఎన్నోఇధాలుగా అన్నాయం సేత్తున్నాడు. మీరు మీ కవిత్వంతో పరిస్కారం సూపించగలరా! మీరు సూపించారనే అనుకుం దాం... దాన్ని సదివి బాగుపడే వోడు ఎవడేనా ఉన్నాడా? ఎందుకూ పనికిరాని కవిత్వం రాసే కన్నా అందరూ సదివో, పాడుకునో సంతోషపడే కవిత్వం రాయొచ్చు కదండీ! ఏటో! సదూకు న్నారు! పైగా మీరెందుకు రాత్తారో మీకే తెల్వా దు" అన్నాడు డ్రైవింగ్ మీద దృష్టి సారిస్తూ.

ఒక్క క్షణం ఆ మాటలతో ఆంజనేయదండ కం చదవడమే మర్చిపోయాడు కామేశం. సరిగ్గా తాను హాజరై వస్తున్న సభావేదిక మీద కూడా ఒక పత్రికాధిపతి ఇదే విషయాన్ని ఎత్తి సూటిగా ప్రశ్నించాడు. "ఈవేళ పుంఖాను పుంఖాలుగా ఎందరో కవిత్వం రాస్తున్నారు. వాళ్లు ఎందుకు రాస్తున్నారు? తమ కవిత్వంతో ఎవరిని ప్రభావితం చేస్తున్నారు? ఎందరిని చైతన్యమూర్తుల్ని చేస్తున్నారు? దయచేసి వ్రాస్తు న్న కవులు అందరూ ఈ ప్రశ్నను తమకు తాము గా వేసుకుని, ఇక మీదట కవిత్వం రాయమని విజ్ఞప్తి చేస్తున్నాను."

లారీ ఒక్క కుదుపుతో ఓవర్ బ్రిడ్జి మీద ఆగడంతో ముందుకు తూలి వెనక్కు జరిగిన కామేశం ఏం చేయాలో తోచక "పట్టుకోసం నిద్రపోతున్న శాల్తీని గట్టిగా పట్టుకున్నాడు. అంతలో సద్దుకుని, లారీ డ్రైవరుకి డబ్బులిచ్చి దిగిపోతూ అన్నాడు "నువు చాలా తెలివైనవాడి వయ్యా!".

"ఉన్నోళ్లంతా ఎదవలైతే మనకెదురేంటీ అంట!" గుండమ్మకథలో ఎన్టీఆర్ డైలాగులాంటి చూపు చూసి నవ్వాడు.

కామేశం దిగడం చూసి క్లీనర్ టక్కున లేచికూర్చున్నాడు.

"ఆయన ఎవరనుకున్నావ్?" అన్నాడు డ్రైవర్‌తో.

"నాకేం తెల్సెహె!" విసుక్కున్నాడు డ్రైవర్.

"మా గురువుగారు. లెక్కలు సాలా బాగా సెప్తారు. మనమే సెదు తిరుగుళ్లు తిరిగి సదువు సెడదొబ్బుకున్నాం. లెక్కల పరీక్షపోయింది. కనిపించినప్పుడల్లా "పరీక్ష కట్టి పాసయిపోరా సన్నాసీ! మీ అమ్మ కనిపించినపుడల్లా కళ్ల వీళ్లె ట్టుకుంటాది. నువు వినిపించుకు తగలడవు!" అని కేకలేస్తా ఉంటారు.

"మరి నమస్కారం పెట్టచ్చు గదరా ఎద వా!" టెంకి మీద ఒక్కట్టిచ్చాడు డ్రైవర్.

"మళ్లీ కేకలేస్తారని భయం. పదపద! పోనీ" అని తొందర చేసాడు క్లీనరు. క్రిందకు దిగి మంకీ కాప్ పెట్టుకుని, శాలువా ఒంటికి చుట్టు కుంటున్న కామేశం అంతా విన్నాడు.

"ఓరి గణపతిగా! నువ్వా? సినిమాల ప్రభా వంరా! గురువు గారిని గౌరవించే సంస్కారాన్ని మీలో చంపేస్తున్నాయిరా అవి! మీరు వాటిని పట్టుకునే తగలడిపోతారు. అందుకే మీ బ్రతు కులు ఎదగవు! హు!" అనుకుంటూ ఓవర్ బ్రిడ్జి మీదగా నడక ప్రారంభించాడు.

అపుడే ట్రైనింగ్ పూర్తిచేసుకుని డ్యూటీలో చేరిన సైనికుల్లా తమ కాంతి విన్యాసాన్ని ప్రదర్శి స్తున్నాయి మెర్క్యురీ దీపాలు – ఓవర్ బ్రిడ్జిమీద.

సరిగ్గా ఓవర్ బ్రిడ్జి మీదకు వచ్చేసరికి ఎదు రుగా వస్తున్న ఓ నవ యువకుడు "అరె! కామే శం మాష్టారూ! సార్! సార్! బాగున్నారా సార్? ఎలా ఉండేవారు ఎలా అయిపోయారు సార్?" అన్నాడు కళ్లనీళ్లు పెట్టుకుని, చేతులు కట్టుకుని.

తనను కరెక్ట్‌గానే గుర్తు పట్టిన ఆ శాల్తీ ఎవరో గుర్తుకు రాలేదు కామేశానికి. అయోమ యంగా చూస్తూనే "ఎలా అయిపోయానయ్యా! నేను బాగానే ఉన్నానే!" అన్నాడు – ఒంటి కాలిపై బరువంతా ఆనించి రెండో కాలు వూపు తూ నిలబడి.

"ఏం బాగుసార్! జుట్టు రెండు చెంపలా నెరిసిపోయింది. సన్నగా రివటలా ఉండేవారు కాస్తంత ఒళ్లు చేసేరేమో! కానీ మిమ్మల్ని చూస్తుంటే గండె తరుక్కుపోతోంది సార్! ఎలా ఉండేవారు ఎలా అయిపోయారు?" అంటూ కళ్లు తుడుచుకున్నాడు ఆ కుర్రాడు గాద్గదిక స్వరంతో.

"వయసు మీద పడుతోంది నాయనా! ఏం చేయగలం చెప్పు? ఏభైఏళ్లొచ్చాయి!" అన్నాడు కామేశం.

"అంటే మా డాడీ ఏజ్! అయినా యింత యంగ్‌గా, యాక్టివ్‌గా ఎలా కన్పిస్తున్నారు సార్? సరిగ్గా పదిహేనేళ్లయింది సార్ మిమ్మల్ని చూసి. ఎంత బాగా లెక్కలు చెప్పేవారు సార్ మీరు? మీరంటే హడలి చచ్చిపోయేవాళ్లం సార్! 'ఎ ప్లస్ బి హోల్‌స్క్వేర్' సూత్రం చెప్పలేదని అరగంట గోడకుర్చీ వేయించారు సార్. యిప్ప టికీ ఆ సూత్రం మర్చిపోలేదు సార్! ఏ స్క్వేర్ ప్లస్ బీస్క్వేర్ సార్! అప్పటి నుంచీ మీరు కనిపిస్తే ఈ సూత్రం చెప్పేసి మీచేత శభాష్ అనిపించు కోవాలని నా కోరిక సార్! మీరే మా నిజమైన గురువుగారు సార్!" అంటూ మూడుసార్లు వంగి కాళ్లకు నమస్కారం చేసాడు ఆ వ్యక్తి.

పోలికలను బట్టి అతను శిష్యుడని గుర్తుకు వచ్చాడుగానీ, పేరు గుర్తుకురాలేదు కామేశా నికి.

"మీ పేరు పేపర్లో చూసినప్పుడల్లా 'ఈ సారే నన్ను ఏకాంబరం అని పిలిచేవారు' అని మా ఆవిడతో ఎన్నోసార్లు చెప్పాను సార్! నాతో అంటే అన్నావు గానీ యింకెప్పుడూ ఎవరితో అనమాక! నీకెటూ పరువులేదు. ఆయన పరువు కూడా తీస్తావెందుకు అని మా ఆవిడ నన్ను గదమాయించింది సార్!" బడబడా వాగేస్తు న్నాడు వాడు.

"చక్కటి మాట అంది" అని మనసులో అనుకుని "అది సరే! పెళ్లి చేసుకున్నావన్నమాట! మరి ఉన్న వూళ్లోనే ఉండి నన్ను పెళ్లికి పిలవ లేదేమోయ్! యింతకీ అమ్మాయిది ఏ వూరు? ఏం చేస్తోంది?" పెద్దరికంగా అడిగాడు కామే శం.

వాడు చేతుల్లో మొహం దాచుకుని బావురు మన్నాడు.

కామేశం కంగారు పడిపోయాడు.

యిపుడు ఏ పోలీసయినా చూసాడంటే వాడి దగ్గర ఏ డబ్బో లాక్కుని చిన్న పిల్లాడినిచేసి ఏడిపిస్తున్నాడనుకొని పట్టుకుంటే తన పరువు?

యిక వేరే గతిలేక వాడిని నిలువెల్లా పొదివి పట్టుకుని ఓదార్చాడు.

"సరే లేరా నాన్నా! నన్ను పెళ్లికి పిలవనం దుకు ఏమీ అనుకోనులే! వూరుకో. ఇది రోడ్డు. అలా ఏడిస్తే నిన్ను నేను ఏమైనా చేస్తున్నాననుకుంటారు!" అన్నాడు. వాడు తలెత్తి చొక్కాపైకి లాక్కుని దాని కొసతో కళ్లు తుడుచుకున్నాడు.

"అందుకోసం కాదు సార్ నేను ఏడ్చింది. దాన్ని పువ్వుల్లో పెట్టి చూసుకున్నా సార్! ఏది కావాలంటే అది కొనిచ్చాను. నాతో చెప్పాపెట్ట కుండా నా బట్టల షాపులో సేల్స్ బాయ్‌తో లేచిపోయింది సార్! అప్పటి నుంచి యిది ఎక్కు వైంది!" అన్నాడు బొటన వేలుతో మందు సిగ్నల్ చూపుతూ.

అప్పటికి గానీ అర్థం కాలేదు అదంతా మందు ప్రభావమేనని. 'నీకు అన్నీ ఎక్కువయ్యే అది లేచిపోయిందిరా నాన్నా!' అని మనసులో అనుకుని "అయ్యో పాపం! ఎంత అన్యాయం జరిగింది నీకు... సరే వస్తానోయ్! యిప్పటికే చాలా లేటయింది" అని కదలబోయాడు కామే శం.

అనకొండలా చుట్టేసాడు ఏకాంబరం కామే శాన్ని.

"యింత కాలానికి కనిపించారు. పది నిమి షాలు కూడా మాట్లాడకుండా వెళ్లిపోతారా సారూ!" అంటూ లేచి నిలబడ్డాడు.

చెమట పట్టిన పైజామా లాల్చీ జేబులోంచి నోట్ల దొంతర తీసి చేత్తో పట్టుకుని చూపిస్తూ అన్నాడు."చూడండి సార్! రోజూ యింతలా సంపాదించి పెడుతున్నా యీనాటి ఆడదానికి సంతృప్తి, సంతోషం లేవు సార్! పోతేపోయింది లెండి సార్! డైలీ కలక్షన్ కట్టడానికి వంద తక్కువైంది! యిది పట్టుకెళ్లి కట్టకపోతే మా యజమాని సంపేస్తాడు సార్! ఓ వంద ఉంటే సర్దండి సార్!" అన్నాడు ఏకాంబరం.

"వూరు నుంచి వస్తున్నవాడిని డబ్బులుంటే రిక్షామీదే యింటికి పోదునుకదయ్యా!" అన్నాడు కామేశం తప్పించుకునే ఉద్దేశంతో.

"మీరు అట్టానే అంటారు సార్! మీరు, మీ ప్లానింగ్ నాకు తెల్వదా. యిచ్చెయ్యండి సార్! ప్లీజ్ యిచ్చెయ్యండి సార్!" ఆల్కహాల్ స్మెల్‌తో మీదమీదకు యించుమించు దాడి చేస్తున్నట్టు వస్తున్న వాడి సువాసన భరించలేక కామేశం జేబులోంచి వంద తీసి వాడి చేతుల్లో పెట్టాడు.

"చూసారా! యిందాక లేవన్నారు? పిల్లల దగ్గర గురువుగారు అబద్దాలు సెప్పచ్చా! థ్యాంక్స్ గురువుగారూ. ఓ పాలు అడ్రసు తెలుసుకుని తమ యింటికి వస్తాలెండి. మీకు ఎప్పటికైనా సన్మానం చేసుకోవాలని నా కోరిక! ఉంటాను గురువుగారూ. థ్యాంక్స్ గురువుగారూ. మా గురువుగారెంత మంచారో!" అంటూ పాదాభి వందనం చేసి, చేతులు తీసుకుని కళ్లకద్దుకుని చివరగా ఏమనుకున్నాడో ఏంటోగాని, గట్టిగా వాటేసుకుని బుగ్గను ముద్దెట్టుకుని బై గురువు గారూ!" అంటూ వెళ్లి వందగజాల దూరంలో ఆపి రెడీగా ఉన్న బైక్ మీద ఉన్న మనిషి వెనక కూర్చున్నాడు ఏకాంబరం.

"పదరా! గురువుగారి పేరు చెప్పుకుని ఫుల్ ఏసేద్దాం. మళ్లీ షాపు కట్టేత్తారు. థాంక్స్ గురు గారూ బై!" అనగానే బైక్ ముందుకు దూసుకు పోయింది.

కామేశం మ్రాన్పడిపోయాడు.

"ఓరి నీ బండబడా! యిది నీ తాగుడు కోసమా? పైగా నాకు సన్మానం చేస్తావా! యిపు డు సన్మానించావుకదరా! అక్కడ లారీలో వాడు ... ఆ గణపతి గాడు... యిక్కడ యిపుడు నువ్వు... చేసారు కదరా సన్మానం. ఇన్ని వేల మంది శిష్యులకు చదువు చెప్పానే గానీ యిలా ఎవరూ సన్మానం చెయ్యలేదురా నాయనా!

యిక్కడే వుంటే ఆ'వంద' తాగేసి, మళ్లీ యింకో వందకోసం వచ్చినా వస్తాడు! అమ్మో!" అనుకుంటూ అంగకు రెండు అంగలు బోనస్ గా వేసుకుంటూ యింటిదారి పట్టాడు కామే శం!!! ●

దీపావళి కథల పోటీలో
కన్సొలేషన్ బహుమతి
పొందిన కథ

ఆ దృశ్యం చెదరిపోనీయకు

అతి తక్కువ సమయంలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి డా॥ రవి. సైకియాట్రిస్ట్‌గా ఆయన తీసుకునే ఫీజు కూడా నామమాత్రమే. అలా కూడా జనం హృదయాల్లో ఒదిగిపోయాడు.



ఒక స్వచ్ఛంద సంస్థ రవికి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఆరోగ్య శాఖ మంత్రిగారి చేతుల మీదుగా ఆ గౌరవ పురస్కారం రవికి దక్కబోతోంది. పట్టణంలోని సైకియాట్రిస్టులందర్నీ పిలిచి వేదిక ఏర్పాటు చేసారు. డాక్టర్ రవి మీదున్న అభిమానంతో జనం కూడా బాగా పోగయ్యారు.

సన్మాన ఘట్టం ముగియగానే తనకి అత్యవసర కాన్ఫరెన్స్ ఉందని, తన సందేశం అందించి మంత్రివర్యులు హుటాహుటిన వెళ్లిపోయారు.

డాక్టర్ రవిని మాట్లాడమని కోరారంతా.

హుందాగా లేచి నిలబడిన రవి చెరగని

చిరునవ్వుతో మైకు ముందుకు చేరి గొంతు సవరించుకున్నాడు. ఆహుతులంతా నిశ్శబ్దమై పోయారు.

అందరికీ వందనం!

నేడు జనజీవన శైలి మారింది. జీవితంలో ఎదగాలనే తపన పెరిగిపోయింది. ఆ ప్రయత్నంలో మనిషి మానసిక సంఘర్షణకు లోనవుతున్నాడు. ఇటువంటి మానసిక సంఘర్షణే నేటి మానవుడి అసలు సమస్యవుతోంది.

ఆధునిక జీవనం మనకు తెలియకుండానే మానసిక వ్యాధులను మోసుకొస్తోంది.

భారతదేశంలో మధుమేహం, గుండె జబ్బుల తర్వాత అధిక సంఖ్యాకుల్ని పట్టి పీడిస్తున్నవి మానసిక సమస్యలే. మన రాష్ట్రంలోనైతే మానసిక వ్యాధులతో బాధపడుతున్నవారి సంఖ్య ఎనభై లక్షలకు పైనేనని ఒక సర్వేలో తేలింది. వీరిలో ఎనభై శాతం విద్యావంతులే కావడం గమనించాల్సిన విషయం. ఈ సందర్భంగా మీకొక కథ చెబుతాను.

ఇది నిజ జీవిత కథ. అందరికీ అవసరమయ్యే కథ... అంటూ కొన్ని క్షణాలు ఆగి, తిరిగి చెప్పసాగాడు. చక్కని కథలు చెప్పి పేషంట్స్‌ని మారుస్తుంటాడాయన.

* * *

వర్షం సన్నగా కురిసి కాసేపట్లో వెలిసింది.

తడిసిన నేలంతా అమ్మ చేతిలోని పెరుగన్నపు ముద్దలా అయింది.

ఎనిమిదేళ్ల తేజ చిట్టి పొట్టి చేతుల్లో థర్డ్‌క్లాస్ రీడరైతే ఉంది కాని, వాడి చూపంతా బయటి వైపే. కిటికీ నుంచి తొంగి తొంగి చూస్తున్నాడు... పంజరంలోని పక్షి కూనలా. వాడి ధ్యాసంతా ఆటపైనే. ఎంచక్కా ఆడుకోవాలనే. అపుడపుడూ వర్షంలో తడుస్తూ ఆడుకోవడమంటే సరదా వాడికి.

ఈ టైంలో నాన్న బయటికి వెళ్తే బావుణ్ణనుకున్నాడు. తథాస్తు దేవతలుంటారంటారుగా... అలా అనుకున్నదే తడవు ఆ అబ్బాయి కోరిక నిజమైంది.

వర్షం ఆగిపోగానే రామ్మూర్తి డ్రెస్ వేసుకొని

ఎనుగంటి వేణుగోపాల్

బయటికెళ్ళి పోయాడు.

క్షణమాలస్యం లేకుండా తేజ బుక్‌ని టీపాయ్ మీద పడేసి రెక్కలు వచ్చినట్టు రివ్వున బయటికెగిరిపోయాడు. మట్టిలో మట్టితో ఆడుకోవడమంటే భలే ఇష్టం వాడికి. నాన్నగారేమో చీవాట్లేస్తారు.

'మురికి వెధవలా ఏమిటా పిచ్చాటలు?' అంటూ తెగ కోపం చేస్తారు.

అమ్మమ్మో మంచిది. "బాలకృష్ణుడే బాల్యంలో మట్టి తిన్నాడు. మట్టితోనే కదండీ మనిషికి అనుబంధం. మట్టి తినని శైశవం, మట్టితో ఆడని బాల్యం ఉంటుందా?" అంటూ భలేగా వెనకేసుకొస్తుంది.

నాన్న వినరు. ఆయనకవేం పట్టవు. ఎదుటివారి ఇష్టాయిష్టాలతో పన్లేదు. చదువు... చదువంటూ అస్తమానం పోరుపెడతారంతే.

"పక్కింటి వివేక్‌గాడు చూడు... ఎప్పుడూ ఫస్టొస్తాడు" అంటూ వాడితో పోలుస్తారు. తేజకది నచ్చదు.

తండ్రి అలా అనేసరికి. రోషం పెన్సిల్ మొనలా పొడుచుకొస్తుంది.

తేజ క్లాసులో వీకేం కాదు. ఫిఫ్త్ లోపు ర్యాంక్ వస్తూంటుంది. కానీ ఫస్ట్ రావడం మాత్రం కష్టమవుతోందా కుర్రాడికి.

నాన్నేమో "ఫస్ట్ రానపుడు వేస్ట్" అంటూ విసుక్కుంటుంటారు. బాధొస్తుంది. చిన్న పిల్లాడు కదా... ఏమంటాడు? పేపర్ రేపర్‌లో దాగిన చాక్లెట్‌లా ముడుచుకుపోతాడంతే.

ఆకాశంలో గుమిగూడిన రకరకాల గాలిపటాల్లా ఒకేచోట చేరిన పిల్లల చెంతకు చేరాడు తేజ. ఉత్సాహంగా ఆ గుంపులో కలిసిపోయాడు.

రచయిత పరిచయం

ఎనుగంటి వేణుగోపాల్ ఉద్యోగరీత్యా జగిత్యాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్సెస్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఎమ్మే-లిట్ చేసిన వీరి కథలు 80 వరకూ వివిధ పత్రికల్లో ప్రచురించబడ్డాయి. 'ఆంధ్రభూమి'లో ఒక సీరియల్ వచ్చింది. 'అమ్మానాన్న', 'గోపాలం' అనే రెండు కథాసంపుటాలు వెలువడ్డాయి. తండ్రి శ్రీ రాజమల్లయ్య తెలుగు పండితులు కావడంతో తనకూ తెలుగు సాహిత్యంపై మక్కువ ఏర్పడిందని చెబుతున్న వేణుగోపాల్ గారి 'అమ్మానాన్న' కథ సంపుటిపై పరిశోధనా గ్రంథం వెలువడబోతోంది. కథలే కాక వీరు అనేక కవితలు, వ్యాసాలు, జోక్స్ కూడా వ్రాసారు.

తేజ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు.

అయిదు నిమిషాలు అలా గడిచాయో లేదో దూరాన్నుండి స్కూటర్ శబ్దం వినబడింది.

"ఆ స్కూటర్ శబ్దం నాన్నగారిదే. వేల శబ్దాల మధ్యనైనా ఆ సౌండ్‌ని ఇట్టే గుర్తుపట్టొచ్చు. అప్పుడే రారనుకుంటే వెంటనే తిరిగొచ్చాడేంటబ్బా! ఆలోచిస్తూనే మంచు మీద స్కేటింగ్ చేసినంత వేగంగా వెనుదిరిగాడు తేజ.

బాత్రూమ్‌లో దూరి, బురదంటిన కాళ్ళను గబగబా కడిగేసుకున్నాడు. ఏమీ ఎరగని వాడిలా ఎప్పట్లా పుస్తకం పట్టుక్కూర్చున్నాడు.

తండ్రి లోనికి వచ్చాడు.

రామ్మూర్తి వాడిచూపులు వేడివేడిగా కొడుకు

మీద పడనే పడ్డాయి.

"మళ్లీ గది దాటావా?" తేజ వైపు గుడ్లు రుమి చూసాడు.

"లే...లేదు నాన్నా! రీడింగ్ చేస్కుంటున్నా" భయాన్ని కప్పేసుకుంటూ బదులిచ్చాడు.

వెధవా! నీ మోకాలు కంటిన బురదే చెప్తోంది. పైగా అబద్ధాలు కూడానా!" రుసరుసలాడాడు.

"ఛఛ! హడావుడిలో సరిగ్గా చూసుకోలేదు. ఇప్పుడిలా దొరికిపోయా" తనలో తానే గొణుక్కుంటూ తలొంచుకున్నాడు.

వేడి సోకి కరిగిపోతున్న ఐస్‌క్రీమ్‌లా అయింది తేజ వాలకం. పని హడావిడిలో వదిలేసాడు కానీ... "వాడు ఆడుకోవడానికెళ్తే ఇంట్లో నువ్వేం చేస్తున్నావంటూ" తల్లీ కొడుకులిద్దర్నీ కలిపి మరీ క్లాసు పీకేవాడు.

చెప్పినట్లు వినకపోతే వీరంగం చేసే రకం రామ్మూర్తి. అందుకే భర్త నైజం తెలిసి కలుగజేసుకోలేదు సుమిత్ర. తలూపడం తప్ప ఎదురు వాదించదామె.

* * *

ఆ రోజు ఆదివారం.

ఉదయమనగా ఇల్లు దాటిన తేజ చీకటి వేళ ఇంటికి చేరాడు.

హాల్లోనే ఎదురుపడిన తల్లి "ఎక్కడికెళ్లావు చిన్నా?" ఆత్రంగా అడిగింది.

"క్రికెట్ మ్యాచ్ జరిగిందమ్మా!" బదులిచ్చాడు.

"మధ్యాహ్నం భోంచేయలేదు" గుర్తుచేసింది సుమిత్ర.

"అక్కడే టిఫిన్ చేసానమ్మా" చెప్పాడు.

"లేటవుతుందని చెప్పి వెళ్లొచ్చుగా?" చిరుకోపం ధ్వనించినా అనురాగం రాగమైందా తల్లి గొంతులో.

"కాసేపు ఆడివద్దామనుకొన్నాను. వెళ్లాక తెల్సింది... ఫ్రెండ్స్ వేరే కాలేజి వాళ్లతో మ్యాచ్ ఫిక్స్ చేశారని. సారీ మమ్మీ!" నొచ్చుకున్నాడు తేజ.

సుమిత్ర పెదవి విప్పబోయింది.

అక్కడే ఉన్న రామ్మూర్తి భార్యకా ఛాన్సివ్వలేదు. తను కలుగజేసుకున్నాడు.

"నీకీ క్రికెట్ దురదేంట్రా? గేమ్స్ పిచ్చి మన ఇంటావంటా లేదు" పెళుసుగా అన్నాడు. ఆయన మాట తీరే అంత. సౌమ్యత మచ్చుకు కానరాదు.

ఆ కాలంలో పైచదువులు చదువుకుంటానంటే పెట్టుబడి పెట్టేంత స్తోమత తన తండ్రికి లేదు. వీడినైనా బాగా చదివిద్దామంటే తనకను గుణంగా ఉండడంలేదు అనే బాధ రామ్మూర్తిది.

తల్లి వెనకాలే మెల్లగా కిచెన్‌లోకి జారుకుంటున్న తేజ తండ్రి మాటలకు మంత్రజలం తగలగానే శిలలా మారిన రాకుమారుడిలా... చప్పున ఆగిపోయాడు.

"సండే కదా ఆడుకున్నాను" మృదువుగా పలికాడు.

"సెలవైతే ఆడుకోవడమేనా? తాటిచెట్టులా పెరగ్గానే సరిపోదు. మెదడు పెరగాలి. మేధస్సు పెంచుకోవాలి. జులాయిలా పొద్దస్తమానం తిరగడం కాదు" అంటూ విరుచుకుపడ్డాడు.

వాడిన పూవులా తేజ తలొంచుకున్నాడు. మౌనం తప్ప మాట్లాడకపోవడం బెటరని తెలుసతనికి.

"టెన్త్‌లో ఫైఫిఫ్టీ ఎక్స్‌పెక్ట్ చేసా. ఫైటెన్

దాటలేకపోయావు. మా కొలీగ్స్ ముందు ఎంత నామోషీగా ఫీలయ్యానో తెలుసా? ఇంటర్‌లో నైనా హార్డ్‌వర్క్ చేస్తావేమోఅంటే బలాదూర్ తిరుగుతున్నావు, ఆడుతున్నావు. ఇంట్లో ఉంటే టీవీ చూడ్డం. పొద్దస్తమానం ఈ వ్యాపకాలతోనే సరిపోతోంది నీకు".

తేజ ఉలక లేదు, పలక లేదు.

"ఛఛ! గొడ్డుకో దెబ్బ, మనిషికో మాట అన్నారు. ఎంత అరిచినా చెవికెక్కించుకో వేంట్రా?" అనాలనుకున్నవన్నీ ఏకబిగిన వదిలే సాడు.

"దీనికన్నా తన్నులు బెటర్. మరిచిపోవచ్చు. కానీ నాన్న అదేపనిగా క్లాసు పీకుతాడు. ఈ మెంటల్ టార్చర్ భరించలేకుండా ఉంది. గాట్లు పడకుండా తూట్లు చేసేస్తాడు నాన్న. ఎవరికో నైంటీ పర్సెంటేజ్ వచ్చి తనకి రాకపోతే కోప్ప డడం దేనికో? ఎవరి టాలెంట్ వారిది. బుర్ర వేడెక్కిపోతూంటే ముఖం చిన్న బుచ్చుకున్నాడు తేజ.

"ఏమన్నా కొయ్యలా బిగుసుకుపోవడం తెలుసు... ఈ కాంపిటీషన్ యుగంలో ఎలా చదవాలో, ఎంతెలా చదవాలో నీతలకెక్కడం లేదింకా. నీలాంటి వాడికి తిండి దండగ. అడిగి నవి మాత్రం అన్నీ కొనిపెట్టాలి నీకు" రామ్మూర్తి ఊగిపోతూనే –

"వెళ్లు... వెళ్లి భోంచెయ్! తిన్నాకయినా కాస్త పుస్తకం పట్టుకొని కుదురుగా కూర్చో" ఆయన స్వరం అనవసరంగా తీవ్రస్థాయికి చేరింది.

తండ్రి అక్షింతలు చల్లుతున్నంతసేపూ ఊపి రి సైతం పీల్చడం మరచిన తేజ అక్కడి నుండి కదలబోతూంటే తిరిగి విన్పించాయి తండ్రి మా టలు...

"ఇక్కడుంటే చేతికి అందేట్టులేవు. మొన్న నేగా కాలేజ్ స్టార్టయింది... ఇక్కడి కాలేజ్ నుండి తీసేసి కార్పొరేట్ కాలేజీలో చేర్పిస్తే సరి... హాస్టల్‌లో ఉంచితే చచ్చుకుంటూ చదువుతావు. ఈ తిరుగుళ్ళు ఉండవు, పిచ్చి పిచ్చి ఆటలూ సాగవు" అనేసి తన పనిలో నిమగ్నమయ్యాడు.

* * *

రామ్మూర్తి అన్నంత పనీ చేసాడు.

"వద్దు నాన్నా! ప్లీజ్... ఎక్కడో పొరుగూర్లో చదవడం నాకిష్టం లేదు" అంటూ తేజ మొత్తు కున్నా తండ్రి విన్లేదు.

జగిత్యాల నుండి తీస్కెళ్లి హైద్రాబాద్ కార్పొరేట్ కాలేజీలో చేర్పించాడు. తనెంత తెలివిమాలిన పని చేసాడో అపుడు రామ్మూర్తికి అర్థం కాలేదు.

ఇంట్లో రోజంతా బద్ధకంగా కూర్చొని కష్ట పడి రాసిన నోట్స్‌నిండా తప్పులేనని స్కూల్‌కి వెళ్లాక దాన్ని చెక్ చేసిన మాస్టారు మందలిస్తే... తిరిగి అణకువగా నోట్స్ రాసుకోవడం మొదలు పెట్టిన విద్యార్థి మాదిరి అయింది రామ్మూర్తి పరిస్థితి.

ఎలాగంటే –

* * *

తండ్రి దురుసు మాటలు మైండ్‌లో రివైం డయినప్పుడల్లా డిస్టర్బ్ అయ్యేవాడు తేజ. "ఇంటర్‌లో నైన్ ఫిఫ్టీకి తగ్గొద్దు' అంటూ తండ్రి వెళుతూ వెళుతూ చేసిన హెచ్చరికలు అతడి చెవుల్లో మార్మోగేవి.

ఏ అర్ధరాత్రో అపరాత్రో ఉలిక్కిపడి నిద్ర లేచేవాడు. తిరిగి ఓ పట్టాన నిద్ర పట్టేది కాదు. నలిగి పోయేవాడు.

పర్యవసానం –



క్లాసులో కునికిపాట్లు... లెక్చరర్ల అవహేళన... తోటి విద్యార్థులతో పోటీ పడలేక, హాస్టల్ వాతావరణంలో ఇమడలేక, నిత్యం సతమతమయ్యేవాడు.

వీటికి తోడు హోమ్‌సిక్! పదే పదే అమ్మ గుర్తుకొచ్చేది.

"చిన్నా, తిండి సరిగా తినరా, నీ ఆరోగ్యం జాగ్రత్త నాన్నా!" అంటూ ఆప్యాయతతో హత్తుకొని నుదుటిన ముద్దాడిన అమ్మ రూపం కనుల ముందు నిలిచేది.

సాంత్వన పొందడానికి అమ్మతో మాట్లాడే వీలు లేదు. తల్లిదండ్రులు పిల్లల్తో ఫోన్ కాంటాక్ట్ చేయకూడదు.

పుస్తకాలు చుట్టూ పిల్లలు గడియారపు ముల్లులవ్వాలి.

ఇంటి ధ్యాస... తండ్రి పదజాలం... తేజ మనసుని అల్లకల్లోలం చేయసాగాయి.

మనసు పోటెత్తింది. ఫలితం...

తేజ అంతరంగం సంక్షోభమయమయ్యింది. తీవ్ర డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాడు.

మూడు నెలలుగా కాలేజీలో ఎవరితోనూ ఒక్కమాట మాట్లాడకుండా... అంతర్వర్తనుడై... మౌనముద్ర దాల్చాడు. విషయమేంటో లెక్చరర్స్‌కి బోధపడలేదు. ఆరా తీసినా ఆ అబ్బాయి ఆంతర్యం వెల్లడికాలేదు. విధిలేక రామ్మూర్తిని పిలిపించి తేజని ఇంటికి పంపేసారు.

కొడుకు మౌనస్థితి, మానసిక పరిస్థితిని గమనించకుండా రామ్మూర్తి ధోరణి యధావిధిగానే కొనసాగింది. "నీ ఫీజు కోసం వేలకు వేలు కట్టాన్రా. డబ్బంతా నేలపాలు చేసావు కదరా!" అంటూ వాపోయాడు.

అదిగో అప్పుడు...

తేజలో మానసిక ఒత్తిడి మరింత తీవ్రతరమయ్యింది.

అతడి చూపులు, వాలకం, నవ్వులు, మాట తీరు తల్లిదండ్రులు గుర్తించే సమయానికి సమస్య జటిలమయింది.

మేధస్సు వేటకు పసి మస్తిష్కం బలి అయింది!

భోరుమని విలపిస్తూ మానసిక వైద్యుడిని ఆశ్రయించారా తల్లిదండ్రులు. చికిత్స ప్రారంభమైంది.

* * *

డాక్టర్ రవి చెప్పడం ఆపాడు.

"ఆ కుర్రాడికిప్పుడెలా ఉంది?" ఉత్సుకతతో అడిగారెవరో సభలోంచి.

"సంపూర్ణంగా ఆరోగ్యవంతుడయ్యాడు. అతనికి ఇష్టమైన చదువు చదివాడు. సమాజం గర్వించేలా ఎదిగాడు. నిజానికీ కథ జరిగి దాదాపు పదిహేను సంవత్సరాల కాలం గడిచి పోయింది" అలుపెరుగని చిరునవ్వుతో బదులిచ్చాడు రవి.

"ఆ అబ్బాయి ఇప్పుడేం చేస్తున్నాడు?" లేచి మరొకరు ప్రశ్నించారు. చేత్తో సైగ చేసి ఆయన్ని కూర్చోమన్నాడు.

"ఆ కుర్రాడిపుడు మనో వైకల్యాలను నయం చేసే మానసిక వైద్యుడయ్యాడు. ప్రస్తుతానికి ప్రత్యక్షంగా మీ ముందే నిలబడి ఉన్నాడు.

ఆ అబ్బాయి... తేజ ఎవరో కాదు...

నేనే!

రవిని – రవితేజని!!

ఒక విస్మయపు తరంగచలనం... విస్ఫోటపు కెరటమై... ఉవ్వెత్తున ఎగిసిపడి... అక్కడి వారి తీరాల్ని ఢీ కొన్నట్టయ్యింది.

సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారంతా.

చప్పట్లు మార్మోగుతూంటే డాక్టర్ రవితేజ తిరిగి కొనసాగించాడు తన ప్రసంగాన్ని...

"ఒక సైకియాట్రిస్ట్‌గా సభాముఖంగా నే చెప్పదల్చుకున్నదొక్కటే!

బాల్యాన్ని రక్షించండి. పిల్లల్ని ఇష్టపడి చదవనీయండి. కష్టపెట్టకండి. కేవలం చదువే జీవితమనే భ్రమ కల్పిస్తూ, ఒత్తిడి తేకండి. ర్యాంకులంటూ రాపిడి చేయకండి. నచ్చిన రంగంలో ఎదగమని ప్రోత్సహించండి. ఎలా జీవిస్తే సమాజంలో ఉన్నతంగా ఉంటామో విశ్లేషణ చేయండి. మానవీయ విలువల్ని అందించండి. రాత్రనక, పగలనక చదివితే స్కూల్లో ఎక్కువ మార్కులు పడతాయేయో గానీ... మానవతా విలువల్తో జీవిస్తే... సమాజంలో మంచి మార్కులు పడతాయి.

పిల్లలకు తెలిసే రీతిలో, అర్థమయ్యే పద్ధతిలో చెబితే సరిపోతుంది. హర్ట్ చేస్తే ముక్కలయ్యేది పసిహృదయాలేకాదు... పెద్దల మనసులు సైతం కలత చెందుతాయి.

అందుకే –

చిన్నారుల గుండె సవ్వడిని ప్రేమగా ఆలకించండి!

బాల్యం ఒక మధురస్మృతి – దాన్ని గాయపరచకండి.

బాల్యం ఒక అపురూపదృశ్యం – మనసు పొరల్లోంచి దానిని చెదరనీయకండి" అంటూ ముగించాడు.

సభికులతో పాటు అక్కడున్న సైకియాట్రిస్టులు సైతం ఆలోచనా సంద్రంలో మునిగిపోయారు. ●

తెలుగు పాఠకులకు చక్కని కథలు
అందించాలనే ప్రయత్నంతో ప్రారంభించబడిన కథాకేళి

కొత్త రచయితలకు స్వాగతం పలుకుతోంది...

కొత్త రచయితలను ప్రోత్సహించడానికి

నా మొదటి కథ

శీర్షికను నిర్వహిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం

కథ వ్రాయాలని ఆసక్తి కలిగి,
ఎంతో కొంత వ్రాయగలిగి
ఉంటే ఈ శీర్షిక మీ కోసమే.
(ఇంతవరకూ 'మీ కథ ఎక్కడా
ప్రచురించబడి ఉండకూడద'నేది
మాత్రమే నిబంధన)

మరింకేం...
వెంటనే వ్రాయడం
ప్రారంభించండి...
మీరూ వ్రాయగలరని
నిరూపించుకోండి.

- మీ కథ ఇంతకుముందు ఏ పత్రికలోనూ (పాఠశాల/కళాశాల మేగజైన్స్ వంటివి మాత్రం ఇందుకు మినహాయింపు) ప్రచురించబడి ఉండకూడదు / పరిశీలనలో ఉండకూడదు.
- కథ సైజుపై పరిమితులేమీ లేవు గానీ తక్కువసైజులో ఎక్కువ విషయం చెప్పగలవారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని గమనించాలి.
- మంచి కథావస్తువు కలిగి - కథనం బావుండకపోవడం, ముగింపు అర్థవంతంగా ఉండక పోవడం... వంటి విషయాలను అనుభవజ్ఞులైన రచయితలు పరిశీలించి, సరిచేస్తారు.
- ప్రచురణార్హం కాని కథలను త్రిప్పి పంపించాలంటే తగినన్ని స్టాంపులు అతికించిన కవరుని జత చేయాలి.
- పరిశీలనలో ఉన్న కథల విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు / ఎంక్వైరీలూ అనుమతించబడవు.
- ప్రచురించిన కథకు తగిన పారితోషికం ఉంటుంది.
- కథ తన స్వంతమని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ఇది తన మొదటి రచన అని, ఇంతకుముందు ఏ రచనా (కథ) ఏ పత్రికలోనూ ప్రచురణ కాలేదని హామీ పత్రం వ్రాసి జతచేయాలి.
- కథలను ఎ4 / అరఠావు సైజు కాగితాలపై నీట్‌గా ఫెయిర్ చేసి పంపించాలి.

మీ రచనలను ఈ క్రింది చిరునామాకి పంపించండి.

'నా మొదటి కథ', కథాకేళి, సూర్యారావుపేట, విజయవాడ-2

ధర్మప్రభువు

బి.వి.యస్. లక్ష్మి



'అంతా కాంతదాసులే' అన్న త్యాగరాజు నానుడి కాంతారావుపట్ల పూర్తినిజం కాకపోయినా 'కొంత' నిజం. ఎలా చెప్మా అంటారా? పన్నెండు గంటలు ప్రైవేట్ కొలువులో వెట్టి చాకిరీ చేసి, 'యిస్సు'మనుకుంటూ వచ్చిన పెద్ద మనిషి ఇంట్లో అడుగుపెట్టగానే భార్య 'రైట్... ఎబౌట్ టర్న్ అండ్ మార్చ్ టు థియేటర్' అంటే 'యస్సు' అంటాడా చెప్పండి. మొదట ఇప్పుడు 'తడి' లేదన్నప్పటికీ శ్రీమతి 'ఇంకా మనకి పిల్లాపాపల్లేరు. ఆ తర్వాత ఎట్లాగూ సిన్మాలు, షికార్లు కుదరదు. మై క్యా కరూ రామ్ ముఝే బుడ్డా మిల్‌గయా?' అనేసరికి మెత్తబడ్డాడు.

'వచ్చాకే ఆహారం... అందాకా ఉపాహారం లాగించండి. నేను చీరమార్చుకొస్తాను. నాకు ట్రయల్‌పార్ట్ నుంచీ చూడకపోతే సిన్మా చూసినట్లుండదు. మీరు టక్‌చేసి, టైకట్టుకుని బండిని పిలవండి' భర్తకు పురమాయించి తను బాత్రూమ్ తలుపు వేసుకుంది ఉష.

* * *

'ఏయ్ రిక్షా ఇలారా' పిల్చాడు కాంతారావ్.

'ఏయ్ గీయ్ అనవాకండి. నేనేమీ మీ బామ్మర్దిని కాను'.

'సర్లేవోయ్... ఊర్వశి థియేటర్‌కొస్తావా?'

'ఎంతమంది?'

'ఎదురుగా ఇద్దరం కన్పట్టల్లా?'

'పన్నెండు రూపాయలు ఇప్పించండి'

'నేనెట్లాగూ పది అంటానని నువ్వు పెచ్చు చెప్తున్నావా? మీరు బాగా తెలివి మీరారోయ్'.

'అన్నీమండిపోతూంటే ఏం చేస్తాం చెప్పండి. ఏదోరకంగా 'బండి' లాగాలి కదా'.

'మీకేం నాయనా... అన్ని సదుపాయాలూ మీకే వున్నై. రెండ్రూపాయలకు బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఉచితవిద్య, పింఛన్ వగైరా వగైరా. మా బోటి మధ్యతరగతి వాళ్ల పని త్రిశంకు స్వర్గంలా వుంది. అపావు... మాటల్లోపడి థియేటర్ దాటి వచ్చాం'.

బండికి డబ్బులిచ్చేసి హాల్లోకి 'ఎంటర్' అయ్యారు. థియేటర్‌లో 'ఎంటర్ ది డ్రాగన్' ఆడుతోంది. జెంట్స్ వైపు ఎక్కువున్నారు.

'లేడీస్ క్యూలో రెండుటిక్కెట్లు తీసుకో డియర్. నేను తీసుకోవాలంటే చాలా డేర్ చెయ్యాలి' అన్నాడు కాంతారావు భార్యతో.

'ఏమో బాబూ... మీరే తీసుకోండి. నాది పట్టుచీర. నలిగితే మళ్లీ డ్రైక్లీనింగ్‌కి యివ్వాలి. రేపు మా పిన్ని కూతురు పెళ్లికి కూడా యిదే చీర' ముక్తాయించింది ఉష.

'తప్పించుకు తిరుగునది ధన్యురాలు సుమతీ' అనుకుంటూ క్యూ అనే పద్మవ్యూహంలో చొరబడ్డాడు కాంతారావ్. క్యూ నత్తనడక నడుస్తోంది. మధ్యలో దూరేది కొందరు. కాంతారావు దృష్టి కౌంటర్ కిటికీ మీద పడ్డది. 20 రూపాయలు అని వున్నచోట చెరిపి చాక్‌పీసుతో 21 అని రాసివుంది. ముందతని భుజంతట్టి రేట్లు ఎప్పట్నించి పెంచారు గురూ అన్నాడు.

'ముందతను వెనక్కి తిరిగి 'ఏసీ పెట్టినప్పట్నించి శిష్యా' అన్నాడు తన విట్టుకు తనే నవ్వుకుంటూ. కొద్ది దూరంలో నిలబడ్డ భార్యకు సైగచేసి 'హలా. నువ్వేమైనా డబ్బులు తెచ్చావా? రెండ్రూపాయలు షార్టు అన్నాడు కాంతారావు. 'మీరెప్పుడైనా ప్యాకెట్ మనీ యిస్తేనే కదా నా దగ్గర పర్స్ ఉండటానికి. ఇంట్లోకి కావల్సినవన్నీ మల్లెపూలతో సహా నేను తెచ్చిపడేస్తుంటే నీకు డబ్బులతో ఏం పని అంటారాయె...' అంది ఉష దెప్పిపొడుపుకి యిదే ఛాన్సు అని.

కాంతారావు అసలే యమ టెన్షన్‌లోవుంటే

బిచ్చగత్తె ఒకామె జిడ్డులా పట్టుకుంది. 'అయ్యా గుడ్డిదాన్ని బాబు. ధర్మం చెయ్యండి. మీ పిల్లా పాపా చల్లగుండాలి'. కాంతారావులో కరుణ రసం పొంగింది. 'ఇంద ముసలమ్మా... ఏమిటో ఈ వయసులో నీకీ కష్టం. జాలేస్తోంది. ఏం పాపం చేశావని నీకీ రాత. దేవుడు నిజంగా నిర్దయుడు' సానుభూతి తెలుపుతూ పర్సుతీసి సత్తుపళ్లెంలో ఒక నాణెం వేశాడు. టంగ్‌మని చప్పుడైంది. ముసల్ది సంతోషించింది.

"మారాజు వెయ్యేళ్లు బతకాల. మీవంటి ధర్మపెబువులుండబట్టే వానలు కురిసి పంటలు పండుతున్నయ్. తింటానికి బువ్వ దొరుకు తున్నది" కృతజ్ఞత తెలిపింది.

తమ నెంబర్ల సీట్లల్లో ఆశీనులైన తర్వాత 'ఆర్యూ హ్యాపీ నౌ' అనడిగాడు కాంతారావు.

'య్య' అని టక్కున సమాధానం ఇచ్చింది ఉష.

* * *

హాలులో జనం నిండేదాకా పాటలు వేస్తున్నారు థియేటర్‌వాళ్లు.

'ఖుషీ ఖుషీగా నవ్వుతూ...

చలాకిమాటలు రువ్వుతూ...

హుషారు గొలిపేవెందుకే

నిషాకనులదానా...'

పానకంలో పుడకలా 'సోడా, సోడా - ఆంధ్రా సోడా' అంటూ ఆడిటోరియంలోకి ఓ కుర్రాడొచ్చాడు.

'బోయ్' అని పిల్చాడు కాంతారావు.

'ఓయ్' అని పలికాడు కుర్రాడు.

'ఉషా... నిషాకనులదానా... యువాంట్ సోడా?' అడిగాడు కాంతారావు.

రచయిత(త్రు)లకు గమనిక

'కథాకేళి'లో ప్రచురించే కథలతో పాటు క్లుప్తంగా రచయితల పరిచయం కూడా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రచురణ కోసం ఎంపికై మావద్ద సిద్ధంగా ఉన్న కథల రచయితలు తమ ఫొటో, పరిచయం (ప్రింట్‌లో 10 లైన్లకు మించకుండా) తెలుగులో వ్రాసి పంపించవలసిందిగా కోరుచున్నాం.

– ఎడిటర్

'విటమిన్ ఎమ్ లేకపోయినా పోదురూ బడాయీ' అంది ఉష.

'కావాలా అనడిగినా లడాయేనా'

'బేడ' (వద్దు)... అంది ఉష తనకున్న కొద్దిపాటి కన్నడ పరిజ్ఞానంతో.

'అణాలు, బేడలు ఎప్పుడోపోయినయ్' అన్నాడు కాంతారావు ఛలోక్తిగా.

* * *

కొద్దిసేపయ్యాక గుడ్డిది పళ్లెం తడుముకుంటే అప్పటికిగానీ అర్ధం కాలేదు సదరు ధర్మపెబువు పళ్లెంలో అదివరకే వున్న రెండ్రూపాయల బిళ్ల తీసుకొని, పావలా బిళ్ల వేసినట్లు.

* * *

మర్నాడు బ్రేక్‌ఫాస్ట్ సమయంలో 'ప్రభుత్వానికి బెగ్గింగ్ బ్యాన్ చేసే యోచన వుందటండీ' అంది ఉష న్యూస్‌పేపర్ తిరగేస్తూ.

'ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చెయ్యకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే అదే జీవనోపాధిగా కాలం వెళ్లబుచ్చుతున్న వాళ్లు 'నష్ట'పోరూ... పిచ్చితుగ్లక్ పరిపాలన కాకపోతే...' ముక్తాయించాడు కాంతారావు, బియ్యే (చరిత్ర). ●



మ. రుక్మిణీ గోపాల్

అది తమిళుల ఇంట్లో పెళ్లి. వారి ఆచార ప్రకారం ఇంటిముందు ఆవరణలో ఉయ్యాల వేసారు. దానిమీద పెళ్లికొడుకుని, పెళ్లికూతుర్నీ కూర్చోబెట్టారు. ఒక పెద్ద పళ్లెం నిండా ఎర్రటి అన్నం ముద్దలు - బహుశా పారాణితో కలిపి ఉంటారు... పట్టుకొచ్చి అక్కడ పెట్టారు. ముఖ్య బంధువులలో ఆడవారు ఒక్కొక్కరే వెళ్లి ఒక అన్నపుముద్దను చేతిలోకి తీసుకుని పెళ్లికొడుకు, పెళ్లికూతురు తలల చుట్టూ మూడుసార్లు తిప్పి దిష్టితీసి అవతల పారేస్తున్నారు.

ఇదంతా దూరంనుంచి చూస్తూ నుంచుంది రంగి. దానికి ఐదేళ్లకంటే ఎక్కువ వయసు ఉండదు. చంకలో రెండేళ్లు నిండిన తమ్ముణ్ణి ఎత్తుకుని ఉంది. ఆకలితో దాని కడుపులో పేగులు అరుస్తున్నాయి. నిన్న పొద్దుటినుంచి అది మెతుకు కొరకలేదు. రెండుమూడు రోజుల నుంచి తండ్రికి కూలి దొరకక ఇంట్లో బియ్యం కొనుక్కునేందుకు డబ్బుల్లేవు. ఆఖరికి గంజి కాచేందుకు నూకలైనా లేక తల్లి పొయ్యి రాజెయ్యలేదు. నిన్నటినుంచే ఆకలంటూ చిన్నోడు (తమ్ముడు) ఒకటే ఏడుపు. ఏడ్చినా తినేందుకు దొరకదని రంగికి తెలుసు. అంచేత ఆకలేస్తున్నా రంగి ఏడవలేదు. చిన్నోడు రాత్రి నిద్దట్లో కొంతసేపు ఏడుపు ఆపినా తెల్లారిన దగ్గర నుంచి మళ్లీ ఆరున్నొక్కరాగం మొదలెట్టాడు. ఈలోగా పెళ్లిబాజాల చప్పుడు వినిపించింది. రంగి వాణ్ణి చంకనేసుకుని వచ్చి కొంచెం దూరంగా నిలబడి ఈ దృశ్యాన్ని చూస్తోంది. బాజాల చప్పుడు... ఈ సందడి చూసి చిన్నోడు తాత్కాలికంగా ఏడుపు మానాడు.

ఆ అన్నంముద్దలు చూసేసరికి రంగికి నోట్లో నీరూరింది. కళ్లల్లో ఆశ చోటు చేసుకుంది. 'ఓ రెండుముద్దలు తిననిస్తే బాగుండును. తనొకటి, తమ్ముడొకటి తినేవాళ్లు' అనుకుంది. కానీ ఆ పిల్లలకు ఒక్కటి కూడా దక్కలేదు. పెద్ద పళ్లెంనిండావున్న ముద్దలు దిష్టితీసి అవతల కింద పారేసారు. ఆ కార్యక్రమం ముగియటంతో అందరూ లోపలికి వెళ్లిపోయారు. అక్కడ ఎవ్వరూ లేరని నిర్ధారణకాగానే రంగి నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ అన్నం ముద్దలు పడినచోటికి చేరింది. ముద్దలు చెల్లాచెదురుగా అటూ ఇటూ పడిఉన్నాయి. కిందనున్న మట్టి వాటికి అంటుకుపోయింది. అయినా ఒకటితీసి సాధ్యమైనంతవరకూ మట్టిదులిపి చిన్నోడికి ఇచ్చి "తినరా" అంది. తనొకటి తీసుకుని నోటితో కొరికింది. అంటుకున్న మట్టి రుచేకాక ఏమిటో చాలా వెగటుగా ఉంది. కడుపులో బాగా ఆకలిగా ఉన్నా అది మింగుడు పడటం లేదు.



చిన్నోడు కొంచెం కొరికి తినటానికి ప్రయత్నించి, తుపుక్కున ఉమ్మేసి, చేతిలో ఉన్న ముద్ద గిరాటు వేసేస్తాడు. ఈ ముద్ద కొరకటంతో మర్చిపోయిన ఆకలి వాడికి మళ్లీ గుర్తుకొచ్చింది. మళ్లీ రాగాలు పునఃప్రారంభించాడు. రంగి ఎంత ప్రయత్నించినా ఒక ముద్ద కూడా పూర్తిగా తినలేకపోయింది. "ఏడవకురా, అమ్మ బువ్వొండిందేమో చూద్దాం పద" అంటూ గుడిసె వైపు బయలుదేరింది. గుడిసె దగ్గరకు వెళ్లే సరికి లోపల అమ్మా, నాన్నా కోట్లాడుకోవటం వినిపించింది. "కూలీ దొరక్కపోతే నన్నేటి సెయ్యమంటావే? కూలి దొరికితే నేఎళ్లనన్నానా?" అంటున్నాడు తండ్రి.

"ఏ అప్పో, సప్పోసేసి కాసిని గింజలు తేకపోతే పిల్లలకేంపెట్టను? మనం పస్తులున్నా ఫరవాలేదు కానీ పసివాళ్లు ఆకలికి ఆగగలరా?" అంటోంది తల్లి. "మనకి అప్పు ఎవడిస్తాడే? ఇప్పటికి చేసిన అప్పుల్లో ఒక్కటైనా జమ కట్టామా? ఇంక మనకి అప్పు ఎలా ఇస్తారే?" అన్నాడు తండ్రి. ఇదంతా విన్న రంగికి పరిస్థితి అర్థమైంది. ఇంట్లో ఎప్పుడు బియ్యం లేకపోయినా ఇలాగే గొడవ జరుగుతుంది. 'ఇంక గుడిసెలోకెళ్లి లాభంలేదు. తమ్ముణ్ణి బైటతిప్పి ఏదో చూపించి, చెప్పి ఎలాగో అలాగ మరిపించాలి' అనుకుంటూ రంగి వచ్చినదారే మళ్లీ పట్టింది.

"ఏడవకురా చిన్నోడా, మధ్యాహ్నం భోజనాలు అయ్యాక ఆరు ఇస్తళ్లు బైట పారేస్తారు. వాటిల్లో ఏమన్నా దొరకొచ్చు" అంటూ తమ్ముణ్ణి సముదాయించేందుకు ప్రయత్నించింది. ఇది వాడికి అర్థమైందో, లేదో తెలియదుకానీ మధ్య మధ్య బాజాలచప్పుడు, రకరకాల వాహనాల రాకపోకలు, జనం సందడి... వీటితో చిన్నోడు కొంత ఊరడిల్లాడు. 'విస్తళ్లు ఎప్పుడు బైట పడేస్తారా' అని ఎదురుచూస్తూ కూర్చుంది రంగి. పోనీ పెళ్లి చూస్తూ కాలక్షేపం చేద్దామంటే పెళ్లి ఎక్కడో లోపల జరుగుతోంది. తమను అక్కడికి రానివ్వరు. బైట కనిపెట్టుకుని ఉండాల్సిందే. చిన్నోడు మళ్లీ ఏడుపు మొదలు పెట్టకుండా వాడితో ఏవో చిన్న చిన్న ఆటలు

ఆడుతూ కాలక్షేపం చేస్తోంది. కానీ ఆ పిల్ల దృష్టంతా రాబోయే ఎంగిలాకులమీదే ఉంది. 'పెద్దోళ్లిళ్లలో పెళ్లికి చాలా వంటలు వండుతా రట. తియ్యటివి, కమ్మటివి చాలా అప్పచ్చులు చేస్తారట! ఎవరి విస్తట్లోనైనా, ఏ అప్పచ్చయినా తమకు దొరకకపోతుందా!' అన్న ఆశ ఆ పిల్లలో అంకురించింది. ఆ ఆశతోనే నిరీక్షిస్తోంది.

చాలాసేపు తరువాత రంగి తపస్సు ఫలిం చిందా అన్నట్టు లోపలినుంచి ఇద్దరు ముగ్గురు మనుషులు ఎంగిలి విస్తరాకులు దొంతరలు తీసుకొచ్చి బైటపారేసారు. ఆ విస్తళ్లు రంగి కూర్చున్నచోట కొద్ది దూరంలో పడ్డాయి. రంగి గమ్మున చిన్నోడిని చంకనేసుకుని ఆవైపు పరిగె త్తింది. ఇంతలో ఎక్కణ్ణుంచి వచ్చాయోగానీ నాలుగైదు కుక్కలు పరిగెత్తుకుంటూ వచ్చి రంగి కంటే ముందు ఆక్రమించుకున్నాయి. రంగి మ్రాన్పడిపోయి చూస్తూ నిలబడిపోయింది. విస్త ళ్లలో రకరకాల పదార్థాలు కనబడుతున్నాయి. అన్నం, పప్పు, కూరలు, పచ్చన్నం, అప్పచ్చు లు... అన్నిటినీ కుక్కలు తినేస్తున్నాయి. అన్నాన్ని ఆనమాలు కట్టిన చిన్నోడు "అమ్మ, అమ్మ" అంటూ చంకలో గింజుకోవటం మొదలెట్టాడు. రంగికి నోరూరటానికి బదులు కళ్లల్లో నీరూ రింది.

'వీటికోసం తను ఎంతసేపటి నుంచి ఎదురుచూసింది? చివరకు ఏమీ దక్కలేదు'. అయినా ఆ పిల్లను ఆశ పూర్తిగా వదలలేదు. తమ్ముణ్ణి కొంచెం దూరంగా కూర్చోబెట్టి ఒకటి రెండు ఆకులు నెమ్మదిగా లాగుదామని ప్రయ త్నించింది. ఆ ప్రయత్నాన్ని పసికట్టిన వాటి హక్కుదారు 'భౌభౌ' మంటూ రంగిచేతిని కరవ బోయింది. రంగి గమ్మున చెయ్యిలాగేసుకుని పరిగెత్తిపోయింది.

అయినా ఆ పిల్లలో ఆశ పూర్తిగా చావలేదు. 'ఆ విస్తళ్లలో ఏ కొంచమైనా వదిలేసి వెళ్లిపోతా యేమో! అప్పుడు తీసుకుని తినొచ్చు' అన్న ఆశతో చూస్తూ నిలబడింది కానీ అంత వెర్రి కుక్కలకు లేదు. ఒక్క మెతుకు కూడా వదల కుండా తినేసి, నాకేసి, ఆ ప్రయత్నంలో విస్తళ్లను కూడా చింపేసి వెళ్లిపోయాయి. రంగికి దుఃఖం పొంగివచ్చింది. పైకి ఏడిస్తే బాగుండదన్న సిగ్గు చేత కళ్లు తుడుచుకుంటూ, అన్నం వాసన తగిలి మళ్లీ ఏడుపు ప్రారంభించిన చిన్నోడిని చంకన వేసుకుని గుడిసెవేపు బయలుదేరింది.

●



ఎండలో! ఎండలు!!

అమృతపాణి

వేసవి వచ్చిందంటే చాలు... ఇంట్లో ఉండ బుద్దికాదు సత్యమూర్తికి. ఎక్కడికయినా వెళ్లి పోదామనుకుంటుంటాడు. డబ్బున్నవాళ్లు ఎండ ల్ని లెక్కచెయ్యరు. విశాలమైన భవంతుల్లో అందంగా అలంకరించబడిన ఎయిర్‌కండిషన్ రూముల్లో - ఖరీదయిన సోఫాల్లో కూర్చుని ఐస్‌క్రీములు తింటూనో, కూల్‌డ్రింక్స్ తాగు తూనో హాయిగా ఆనందంగా కాలం గడిపే స్తారు. వాళ్లకి ఇల్లువదిలిపెట్టి అవతలికి వెళ్ల బుద్దే అవదు.

కానీ - సత్యమూర్తి సంగతి అలాకాదు.

చాలీచాలని జీతంతో బతుకుని వెళ్లదీసే మధ్యతరగతి మనిషి అతను.

అతనుండేది ఇరుకిల్లు. తలుపులు తీస్తే ఎండంతా ఇంట్లోనే ఉంటుంది. తియ్యకపోతే ఒకటే గుమాయింపు! ఒళ్లంతా చెమట కారి పోతూ ఉంటుంది. షర్టు, బనీను తడిసిపోతూ ఉంటాయి. దాహం వేసి మంచినీళ్లుతాగుదా మనుకుంటే కుళాయిలోంచి వేడినీళ్లొస్తూ ఉం టాయి.

మండే ఎండల ప్రభావం మనుషుల మస్తి ష్కాలమీద కూడా ఉంటుంది. ఎండలు భరించ లేని స్థితి వచ్చినప్పుడు మామూలుగా ఉండే మనుషులు కూడా తిక్కతిక్కగా మాట్లాడుతూ వింతవింతగా ప్రవర్తిస్తుంటారు!

సాదాసీదాగా మొదలైన ఎండలు చూస్తూం డగానే తారాస్థాయికి చేరాయి. అగ్నికి ఆజ్యం తోడయినట్టుగా ఎండలకి వడగాడ్పులు తోడ య్యాయి. బయటికి రావటానికి భయపడి ప్రజ లు ఇళ్లల్లోనే ఉండిపోతున్నారు.

ఆ రోజు - సత్యమూర్తి ఇంట్లో వాళ్లందరి తోటీ తగువుపెట్టుకున్నాడు...

పప్పులో ఉప్పు తక్కువయిందని పెళ్లాంతో తగువుపెట్టుకున్నాడు. ఇద్దరి మధ్యా జరిగిన వాదులాటలో ఆమె పక్షం వహించినందుకు బావమరిదితో తగువుపెట్టుకొన్నాడు. ఆర్నెల్ల క్రితం తనింటికి చేరి నిక్షేపరాయుడి మల్లే కాలం గడిపేస్తున్నాడనే అక్కసు అతనికుంది. తనపక్షం వహిస్తూ మాట్లాడబోయిన మరదలితో తగువు పెట్టుకొన్నాడు. అక్కకి ద్రోహం చేస్తున్నానన్న ఆలోచనన్నా లేకుండా ఎవరూ లేనప్పుడు తనకి లైనేస్తోందన్న కోపం అతనికుంది. 'నన్ను ప్రశాం తంగా అన్నం తిననియ్యవుకదరా!' అన్నందుకు తండ్రితో తగువుపెట్టుకున్నాడు, 'ఆయనేం అన్నారనీ? అంతగా ఎగిరిపడుతున్నావు?' అన్నందుకు తల్లితో తగువుపడ్డాడు. అదేపనిగా ఏడుస్తూ బుర్రకొరికేస్తోన్న ఆరేళ్లకొడుకుని దబ దబా రెండుబాదులు బాది - ఏడుపుగొట్టు వెధవా అని తిట్టి కంచంలో చెయ్యి కడిగేసుకొని "అదేమిటండీ అలా వెళ్లిపోతున్నారు! మీకోసం సేమ్యాపాయసం చేసాను" అని అర్ధాంగి అంటు న్నా విననట్టుగా అవతలికి వెళ్లిపోయాడు.

కాలవ్వారంటే వెళ్లి - రైలుపట్టాలు దాటి - సన్నగా మెలికలు తిరిగిన కాలిబాటమ్మట నడుస్తున్నాడు.

నడుస్తున్నంతసేపూ ఇంటిని, ఇంట్లోవాళ్లనీ తిట్టుకొంటూనే ఉన్నాడు.

ఒక చోటికొచ్చేప్పటికి - కాలిబాట ఆగిపోయింది.

మున్సిపాల్టీ వాళ్లు చెత్తాచెదారాన్ని డంప్ చేసే స్థలం అది. భరించలేనంతగా ఉంది దుర్గంధం.

అయినా పట్టించుకోకుండా ముందు కెళ్తున్నాడు. ఎండ నిప్పులు చెరుగుతోంది. వడ గాడ్పులు వీస్తున్నాయి. కళ్లు బైర్లుకమ్ముతున్నాయి.

గుట్టలుగుట్టలుగాపడి ఉన్న చెత్తాచెదారం

మధ్యనుంచి నడుస్తున్నాడు. వెనక్కి మరలాలన్న ఆలోచన కూడా కలగటం లేదు!

'ఆగూ– ఆగూ–' అన్నమాటలు వినిపించాయి.

ఎవరు చెప్మా? అనుకుంటూ చుట్టూ చూసాడు. గుట్టల వెనకాల గుడిసెలున్నాయి. గుట్టల వెనకాల నుంచి ఒక పిల్లాడొచ్చాడు.

సన్నగా పొట్టిగా ఉన్నాడు. ముఖం అందంగానే ఉంది గానీ మట్టికొట్టుకుపోయి ఉంది. చింకి చొక్కా, లాగు వేసుకొన్నాడు.

"మీరు డాక్టరాండీ?" అన్నాడా కుర్రాడు అతనికేసి ఆదుర్దాగా చూస్తూ.

"ఏం? ఎందుకూ?" అనడిగాడు.

"ఏం లేదండీ. మా అమ్మకి బాగోలేదండి. మీరు డాక్టరయితే చూస్తారేమోననీ" నసుగుతూ అన్నాడు.

"నేను డాక్టర్‌ని కాదు" అన్నాడతను.

"నిజంగానే కాదాండీ?" అనడిగాడు.

తను డాక్టర్ కాదని చెప్పిందే చెప్పి వాణ్ని నిరాశపరచడం ఇష్టంలేక "మీ ఇల్లెక్కడ?" అనడిగాడు.

"ఇదిగో ఈ గుట్టెనకాతలేనండి. రండి... త్వరగా రండి" అన్నాడు అతని చెయ్యి పట్టుకుంటూ. వాడితోబాటు గుట్ట వెనకాలున్న గుడిసెలోకి వెళ్లాడు.

మట్టిగోడలతో కట్టిన గుడిసె అది.

ముందు గదంతా మాసిన చింకి గుడ్డలు, పనికిరాని సామాన్లు పడున్నాయి. వెనకాల మరో గది ఉంది. "రండి. లోపలికి రండి." అంటున్నాడు వాడు. గది మూలగ చింకి చాప మీద పడుకొన్న వ్యక్తి గబుక్కున లేచి నుంచుంది! ముప్ఫై ఏళ్లుండొచ్చు. మనిషి పొడుగ్గా ఉంది. మాసిన చీర, వెలిసిపోయిన జాకెట్టుతో ఉంది.

మొహం నీరసంగా ఉంది. కళ్లులోతుకుపోయి ఉన్నాయి. జుట్టు చిందరవందరగా ఉంది. దారిద్ర్యం మనుషుల్ని ఎలా కుంగదీస్తుందో ఆమెని చూసి తెలుసుకోవచ్చు.

ఆమె అతనికేసి దీనంగా చూస్తూ "వచ్చారా... రండి... రండి... ఇన్నాళ్లకి దయకలిగిందన్న మాట మామీద!" అంది.

ఆమె మాటలు అతనికేం అర్థంకావటం లేదు.

"ఏమిటి మీరంటున్నది?" అనడిగాడు.

"పెళ్లాన్నెక్కడయినా మీరని సంబోధిస్తారా? మీరు విడిచి వెళ్లినప్పటి నుంచి ఇలా అవస్థలు పడుతున్నాం".

'నేను విడిచివెళ్లటమేమిటి? మతిపోయిందతనికి'.

"ఎవరికీ చెప్పాపెట్టకుండా నన్ను, పిల్లల్నీ నిర్దయగా వదిలేసి వెళ్లిపోయారు? మీ అంతటి దుర్మార్గులెవరూ ఉండరు?" అందామె నిష్టూరంగా.

"ఎవరిని చూసి ఎవరనుకొంటున్నారు మీరు?" అడిగాడతను తీక్షణ స్వరంతో.

"నన్ను మోసం చేద్దామని ప్రయత్నించకండి. మీరు మీరేనని నాకు బాగా తెలుసు?" అందామె అతనికేసి కోపంగాచూస్తూ. ఆ కుర్రాడు చప్పట్లు కొడుతూ 'నాకు బాగా తెలుసు?' 'నాకు బాగా తెలుసు?' అంటూ అతని చుట్టూ తిరగడం మొదలెట్టాడు?

ఇదెక్కడి గొడవరా బాబూ అనుకొంటూ "మీరు పొరబడ్డారు? నేను మీ భర్తని కాను.



మీరు నా భార్యా కాదు" అన్నాడు.

"మీరలా అనగానే వదిలేస్తాననుకోకండి. నాదగ్గర రుజువులున్నాయి" అందామె ధృడమైన స్వరంతో.

"రుజువులున్నాయి? రుజువులున్నాయి?" అంటూ ఆ కుర్రాడు అతని చుట్టూ తిరుగుతూ డాన్స్ చెయ్యడం మొదలెట్టాడు.

"రుజువులా? రుజువులేమిటి?" అన్నాడు కంగారుపడుతూ.

"మీరు నన్ను పెళ్లి చేసుకొన్నట్టుగా?" అంది.

విషయం చాలా దూరం వెళ్తోందనిపించింది. మర్యాదగా మాట్లాడితే లాభంలేదనిపించింది.

"పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యమాక? జ్వరంతో బాధపడుతున్నావంటేనూ – జాలిపడి వచ్చాను. వస్తాను" దూకుడుగా మాట్లాడుతూ అవతలికి అడుగెయ్యబోయాడు.

"నిన్ను వెళ్లనిచ్చేది లేదు. ఇప్పుడు నిన్నొది లేస్తే ఇంకెంతమందిని మోసం చేస్తావో?" బుస కొడుతున్నట్టుగా అంది.

'ఇంకెంత మందిని మోసం చేస్తావో?' ఇంకెంత మందిని మోసం చేస్తావో? అంటూ చప్పట్లు కొడుతూ అతని చుట్టూ తిరగటం మొదలుపెట్టాడు ఆ కుర్రాడు. వాడి న్యూసెన్స్ భరించడం మరీ కష్టంగా ఉంది.

ఆ విషయానికంతటితో ఫుల్‌స్టాప్ పెట్టడం మంచిదనుకొని "మళ్లీ చెబుతున్నాను. నేన్నీ భర్తని కాను. నమ్మితే నమ్ము లేకపోతే లేదు. నేవెళ్తాను" అన్నాడు.

"ఒక్క క్షణం ఆగు" అంటూ ఆ కుర్రాడికి సైగచేసింది. వాడు లోపలికి వెళ్లి చేతి సంచీ తీసుకొచ్చి ఆమెకిచ్చాడు. ఆమె అందులోంచి మడతపెట్టి ఉన్న కాగితాన్ని తీసి అతనికిచ్చి "చదివి చూడు" అంది తీవ్రమైన స్వరంతో.

అతను కాగితాన్ని తీసుకొని మడత విప్పి

చదివాడు. మేరేజ్ సర్టిఫికెట్టు!

సత్యమూర్తి అనే అతను పద్మావతి అనే ఆమెని వివాహం చేసుకున్నట్టుగా రిజిస్ట్రార్ ఇచ్చిన సర్టిఫికెట్ అది. వివాహం విజయవాడ లో వధువు తండ్రి ఇంట్లో పంతొమ్మిది వందల తొంభై ఎనిమిదో సంవత్సరం ఫిబ్రవరి రెండో తేదీన జరపబడినట్టుగా దాంట్లో చెప్పబడి ఉంది.

తన పేరూ ఆమె భర్త పేరూ ఒకటేకావటం, తన భార్య పేరూ, ఆమె పేరూ ఒకటేకావటం, వివాహపు తేదీలు కూడా ఒకటే కావటం... అంతా మిస్టరీగా అనిపించింది అతనికి?

"నీ పేరు పద్మావతా?" అనడిగాడు ఆశ్చ ర్యంగా.

"తెలియనట్టుగా అడుగుతావే? ఈమారు నిన్నొదిలేది లేదు. పోలీసులకి రిపోర్టు చేస్తాను. జైలు కటకటాలే నీకు గతి".

ఆ కుర్రాడు అతని చుట్టూ తిరుగుతూ డాన్స్ చెయ్యడం మొదలెట్టాడు. 'జైలు కటకటాలే నీకు గతి. జైలు కటకటాలే నీకుగతి' అంటూ. ఏమిటీ సంకటస్థితి అనుకుంటూ "ఏం చేసుకోంటావో చేసుకో నేను వెళ్తున్నాను" దురుసుగా అని అవ తలికి అడుగేసాడు.

అంతలో 'ఆగండి బాబూ' అంటూ ఒక ముసలావిడ లోపలగదిలోంచి ఇవతలికొ చ్చింది?

అప్రయత్నంగా ఆగిపోయాడు.

ఆమె కళ్లనీళ్లు పెట్టుకొంటూ చెప్పింది. "ఇది నా కూతురుబాబూ! చాలా కాలం క్రితమే మతిస్థిరం తప్పింది దీనికి. ఎవర్ని చూసినా తన మొగుడే అనుకొని గొడవ చేస్తూంటుంది. ఆ కుర్రాణ్ణి వేలెట్టి చూపిస్తూ "ఇదిగో ఈ తుంటరి వెధవ దారంటపోయే వాళ్లని ఆపుచేసి వాళ్లమ్మకి బాగోలేదని చెప్పి ఇంట్లోకి లాక్కొ స్తుంటాడు." అంది.

కూతురు కేసి చూస్తూ "ఆయన మీ ఆయన కాదు. వీదంట పోయేవాళ్లని లోపలికి పిలి పించుకొని ఎందుకు రభస చేస్తావ్?" అంది కోపంగా.

"కాదా?" అంటూ ఆమెతల వాల్చుకుంది. పిల్లవాడు అవతలికి పారిపోయాడు.

అతనడిగాడు "ఆమె భర్త ఆమెను వదిలి ఎందుకు వెళ్లిపోయాడు?"

"దీని భర్త ఆర్మీలో పని చేస్తూండేవాడు బాబూ. యుద్ధంలో చనిపోయాడన్న వార్త తెలిసి నప్పటి నుంచీ ఇదిగో ఇదిలా అయిపోయింది. ఈ వయస్సులో వీళ్లని పోషించడం కోసం ఇక్కడా అక్కడా కష్టపడాల్సొస్తోంది?" అంది కళ్లు తుడుచుకొంటూ.

వాళ్లపరిస్థితి చూస్తే అతనికి జాలేసింది.

జేబులోంచి పదిరూపాయల నోటుతీసి ఆమె చేతిలో పెడుతూ "వస్తానమ్మా" అంటూ చరచరా అడుగులేసుకొంటూ అవతలికెళ్లి పోయాడు!

గుట్టలుదాటి – కాలిబాటమ్మటే నడిచి – రైలుకట్టదాటి కాలవ్వారమ్మటే నడిచి ఇంటికి చేరుకున్నాడు. వీధిగుమ్మంలో నుంచుని అతని రాకకోసమే ఎదురుచూస్తోంది అతని భార్య.

అతన్ని చూస్తూనే ఇంతమొహం అయింది ఆమెకి!

"వచ్చారా! రండి రండి..." అంటూ చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకెళ్లింది.

లోపలికొచ్చి కూర్చున్నాక గ్లాసుతో మంచి నీళ్లిచ్చింది! అతను కొద్దిగా స్థిమితపడ్డాక



"అన్నం తినకుండా వెళ్లిపోయారు! ఆకలేస్తోందో ఏమో! వేడిగా అన్నం వండిపెడతాను. ఈలోగా సేమ్యాపాయసం తాగండి" అంటూ పాయసం గ్లాసు టేబుల్‌మీద పెట్టింది.

అతను గబగబా పాయసం తాగాడు. వంటింట్లోకెళ్తున్న భార్యకేసి చూస్తూ 'పిచ్చి కొయ్య! నాకోసం ఎంత అగ్గగ్గలాడిపోతోందీ!' అనుకొన్నాడు.

జరిగిన విషయమంతా ఆ రాత్రి భార్యకి చెప్పాడు. "అయిందేదో అయిందిలెండి! మీరు రెస్టు తీసుకోండి" అంది అతని కాళ్లు వత్తుతూ.

* * *

కొద్దికాలం తర్వాత...

కుతూహలం కొద్దీ - కాలవ్వారమ్మటేవెళ్లి - రైలుకట్ట దాటి - కాలిబాటమ్మటనడిచి - చెత్తాచెదారం గుట్టల దగ్గరకి చేరుకున్నాడు.

గుట్టలమ్మటే వెళ్లి - గుడిసెదగ్గరికెళ్లి - వాళ్లని కలుసుకొని వీలైన సహాయం చెయ్యాలన్నదే అతని కోరిక.

కానీ ఎంత తిరిగినా ఒక్క గుడిసెకూడా కనపళ్లేదు. ఏమైపోయారూ? అనుకొంటూ తెగ వెతికాడు. కానీ వాళ్లు కనబడితేనా? నిరాశగా కాళ్లీడ్చుకొంటూ ఇంటికి తిరిగొచ్చాడు. భోజనం చేశాక ఈ మాటా ఆ మాటా మాటలాడుతూ - భార్యకి జరిగింది చెప్పాడు. అంతా విని - "సర్లెండి!" అందామె.

"సర్లెండంటున్నావే! నే చెప్పింది నమ్మటం లేదా?" అనడిగాడు.

"ఆ రోజున ఎండనపడి వెళ్లారుకదా - తిక్కతిక్కగా ఉండి ఏదేదో ఊహించుకొనుంటారు?" అందామె - ఇందులో ఏముందన్నట్టుగా!

"ఊహే అంటావా?"

"కాక?"

ఆమెకేం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియక బుర్ర గోక్కున్నాడు.

పెంపి

గోడగడియారం ఎనిమిది గంటలు కొట్టింది – హ్యాండ్ బ్యాగ్ చంకన తగిలించుకొని హడావిడిగా బయలుదేరిన విధితకు గుమ్మంలోనే ఎదురయ్యాడు వినయ్.

"అదేం విదితా! అప్పుడే బయలుదేరావ్? టైమయిందా!"

"అదిగో... ఆ గడియారం వైపు చూడండి. అది సరే...! టేబుల్‌మీద పప్పుగిన్నె ప్రక్కనే వేయించిన అప్పడాల డబ్బా పెట్టాను చూడండి. పెరుగు పన్నెండు గంటలకుగానీ తోడుకోదు. ఈలోగా దాన్ని కదిలించకండి. నే వస్తా... అంటూ అప్పగింతలు పెట్టి బస్‌స్టాండ్ వైపు బయలుదేరింది. దారిలో ట్రాఫిక్, ఎలక్షన్ల హడావిడి.. అన్నింటినీ తప్పించుకొని ఆఫీసుకు వెళ్లేసరికి పదినిమిషాలు ఆలస్యం! మేనేజర్ రూమ్‌కి వెళ్లి సంజాయిషీ చెప్పుకుని, సంతకం చేసి వచ్చి తన సీటులో కూర్చుంది.

'పదినిమిషాల ఆలస్యానికి అతగాడు మొహం మాడ్చుకోవాలా? ఛీ! ఏం ఉద్యోగమో ఏమో! పనిచూస్తే విపరీతం. ఉదయం నుంచి సాయంత్రం ఆరుగంటల వరకూ వంచిన తల ఎత్తకుండా కంప్యూటర్ ఆపరేట్ చేస్తూనే ఉండాలి! ఇంతా చేస్తే నెలకు మూడు వేలు జీతం! హైదరాబాద్ వంటి మహాపట్నంలో ఇద్దరూ ఉద్యోగం చేయకపోతే ఆర్థికమాంద్యంతో మధనపడాలి'. ఆలోచన్లను అదుపులో పెట్టి తన పనిలో నిమగ్నమయింది విదిత.

* * *

ఇంటికి వచ్చిన వినయ్ కాఫీతాగి, స్నానం చేసి, పేపరు తీసుకొని కుర్చీలో కూర్చున్నాడు. పేపర్లో అన్నీ రాజకీయ పాఠాలే – అవకాశం దొరికితే చాలు... ఒకరిమీద మరొకరు విమర్శనాస్త్రాలు. రాసిందే రాయడం, చెప్పింది చెయ్యలేకపోవడం... పేపరు చదవాలంటేనే విసుగ్గా ఉంది.

"అయ్యగారూ! కాస్త లేస్తారా! ఇల్లూడుస్తాను" అంటూ పనిమనిషి పాపమ్మ వచ్చింది. వినయ్ లేచి వంటింట్లోకి నడిచాడు... కాసిన్ని మంచి నీళ్లు తాగి అలా వరండాలో నిలబడ్డాడు. మూడేళ్ల ముద్దులొలికే పాపను తీసుకొని ఎదురింటి ప్రతాప్ బయటకు వెళ్తూ రోడ్డుమీద ఆగాడు. "నానా! అంకుల్!" అంటూ వినయ్‌వైపు చేయిచాచి చూపించింది పింకీ! ఇలా రామ్మా! నీకు చాక్‌లెట్ ఇస్తాను. అంటూ దగ్గరగావెళ్లి పాపను ఎత్తుకొన్నాడు. "ఇంట్లోకి రండి సార్! కాసేపు కబుర్లాడుకుందాం" అంటూ లోపలకు వెళ్లి ఓ బిస్కట్ ప్యాకెట్ తెచ్చి పాప చేతిలో పెట్టాడు.

"అంకుల్! కీమ్ బిత్తత్తేనా!" వినయ్ కళ్లల్లోకి చూస్తూ అమాయకంగా అడిగిన పింకీని ముద్దు పెట్టుకున్నాడు వినయ్.

ప్రతాప్‌గారూ! ఈరోజు ఆఫీసుకు వెళ్లలేదా! అడిగాడు వినయ్.

"ఇంకా గంటన్నర టైముందండీ! ఉదయం పదకొండు గంటలకు వెళ్తే సరిపోతుంది". కాసేపు మాట్లాడాక పాపను తీసుకొని బజారుకు వెళ్లాడు ప్రతాప్.

'నువ్వెంతైనా అదృష్టవంతుడివయ్యా ప్రతాప్! నీకు వెనకా ముందూ పెద్దలు సంపాదించిన ఆస్తులున్నాయి. నీ భార్య పెద్ద చదువు చదివినా ఇల్లు చక్కదిద్దుకొనే ఇల్లాలుగానే ఉండిపోయింది'.

'ఆ పాప ఎంత ముద్దుగా ఉంది... ముద్దు ముద్దు మాటలు వింటూ ఆ పాపను చూస్తుంటే తనింట్లోనూ ఓ పాప ఉంటే ఎంత బాగుంటుంద'ని పిస్తోంది. ఆలోచలు అలలు అలలుగా అతని మెద దుని తొలిచేస్తున్నా యి. పెళ్లయి ఆరేళ్లవుతున్నా తమకా అదృష్టం లేదు.

ఇంతలో ఫోన్ మోగింది. లోపలకు వెళ్లి రిసీవర్ అందుకొన్నాడు వినయ్. "విదిత!"... "ఏమండీ! ఈరోజు స్టాఫ్‌మీటింగ్ ఉంది. నేను వచ్చేసరికి ఆలస్యం అవుతుంది. తాళంచెవి ఇంట్లోపెట్టి మర్చిపోయి వచ్చేసాను. మీరు ఆఫీసుకు వెళ్లేప్పుడు ఎదురింట్లో ఇచ్చివెళ్లండి" అంటూ హుకుం జారీ చేసింది. మళ్లీ ఆలోచన ల్లో పడ్డాడు వినయ్! "నేను డ్యూటీకి వెళ్లడం, ఆమె ఇంటికి రావడం... ఆమె డ్యూటీకి వెళ్ల డం... నేను రావడం - బాగుంది... ఈ ఉద్యోగపర్వం!" అనుకుంటూ ఓ నిట్టూర్పు విడిచాడు.

* * *

మీటింగ్ హాల్లో అందరూ సమావేశ మయ్యారు. తన తోటి ఉద్యోగిని



కోకా విమలకుమారి

ఉష ఓ ఫోటోని ప్రక్కనున్న వారికి చూపిస్తూ విదితకూ చూపించింది.

"ఉషా! మీ బాబు చక్కగా ఉన్నాడు. వయసెంత?" అడిగింది విదిత.

"రెండేళ్లండీ... వాడి మాటలు వింటూంటే మాకెంతో కాలక్షేపం!"

"ఉషా! మీరిద్దరూ ఆఫీసుకు వెళ్తే బాబునెవరు చూస్తారు? సందేహాన్ని వెలిబుచ్చింది విదిత".

"మా అమ్మ! మా చింటూ కోసం మా దగ్గరే ఉంటారు. నేను ఇంటికి వేళ్లేసరికి వాడి మాటలు, అల్లరి గురించి అమ్మ చెబుతూంటే నాకు నవ్వాగదనుకో. సంతోషంగా చెప్పసాగింది..." ఇంతలో ఉపన్యాసం మొదలయింది.

ఉష మాటలు విన్న విదిత మనసులో ఓ మెరుపులాంటి ఆలోచన మెరిసి మాయమయింది. మీటింగు పూర్తయ్యేసరికి సాయంత్రం ఆరుగంటలయింది. సరిగ్గా వినయ్ ఆఫీసుకు బయలుదేరే టైమ్ అది. బ్రతుకుజీవుడా అంటూ బస్సుపట్టుకొని ఇల్లు చేరేసరికి ఏడుగంటలు. స్నానంచేసి ఫ్రెష్ అయి ఫ్రిజ్‌లో కూరతీసి బయటపెట్టింది. కొంచెం బియ్యం పొయ్యిమీద పెట్టింది. అన్నంతిని పేపరు చేతిలోకి తీసుకొంది. కానీ చదవలేకపోతున్నది. కళ్లు మూతలు పడ్తున్నాయి... లైటార్పేసి నిద్రపోయింది. ప్రతిరోజూ ఇదే వారిద్దరి దినచర్య.

* * *

ఆ రోజు ఆదివారం. విదితా! ఈరోజైనా కాస్త నోటికి రుచిగా కూరేదైనా చేయకూడదూ! కాఫీ తాగుతూ అర్థింపుగా అడిగాడు వినయ్.

అబ్బ! అదేమిటండీ! ఈ రోజు హోటల్‌కి వెళ్లి భోంచేసి ఇంట్లో రెస్ట్ తీసుకొందామనుకొన్నాం కదా!

"నువ్వలా అంటే ఇంక నేనేమంటాను చెప్పు. పనిమనిషి చేత బట్టలు ఉతికించి స్నానం చేసి చక్కగా ముస్తాబయింది విదిత. భోజనాలయి ఇంటికి వచ్చాక టీవీ ఆన్ చేసింది. జాన్సన్ సోప్ యాడ్‌లో పాలబుగ్గల చంటిబిడ్డని చూడగానే వినయ్ మనసులో అందోళన... "విదితా! ఆ బాబు చూడు! ఎంత ముద్దుగా ఉన్నాడో! మనింట్లోనూ ఓ పాపో బాబో ఉంటే ఎంత బాగుంటుంది... ఏమంటావ్!"

నేనేమంటానండీ! నాకు మాత్రం పిల్లలు కావాలనే కోరిక లేదా? ఈ గ్లోబలైజేషన్ ప్రభావమేమోగాని ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో మనం కలిసి మనసారా మాట్లాడుకోవడానికే టైమ్ లేదు. ఇంక పిల్లల్ని కనడం కూడానా ఖర్మ! కన్నా పెంచేదెవరు? మీ అమ్మగారు ఎప్పుడో పోయారు. మా అమ్మ జబ్బుమనిషి... ఆమెకే ఒకరు చేయాలి! మొన్నటికి మొన్న ఆదివారం కదా అని సరదాగా సినిమాకెళ్లి హోటల్‌లో భోజనంచేసి ఇంట్లో రెస్టుగా ఉండాలనుకొంటే ఏమయింది? మీ మేనమామ ఊడిపడ్డాడు. ఆయనకు వంటా వార్పూ వగైరా మర్యాదలు చేసేసరికి నా పనైపోయింది.

"సరే! నాకు నిద్రొస్తోంది... వెళ్లి పడుకొంటాను. బెడ్‌రూమ్‌లోకి వెళ్లగానే ఫోన్ మోగింది. రిసీవర్ తీసుకొంది "హలో! నేనక్కా! ఉదయ్‌ని. అమ్మకు బాగోలేదు ఆయాసం ఎక్కువయింది. హైదరాబాద్‌లో మంచి డాక్టర్లున్నారట. చూపించడానికని ఈరోజు బయలుదేరి వస్తున్నాం" అంటూ తమ్ముడు ఫోన్. నిద్ర కాస్తా ఎగిరిపోయింది.



ఆఫీసుకు శెలవు పెట్టాలంటేనే భయం... సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నీ నష్టాల ఊబిలో కూరుకుపోయి, ఉన్న ఉద్యోగాలే పీకేస్తుంటే శెలవు పెట్టినా ఇచ్చే పరిస్థితి లేదు. అసలే రోజంతా చేసినా తరగని పని. శెలవైన మర్నాడెల్లి రెండ్రోజుల పనీ చేయాలంటే అర్ధరాత్రి వరకూ చేసినా తరగని పని. ఈ పరిస్థితులు పెద్దవాళ్లకేమో అర్థంకావు. అర్థమైనా తప్పదుమరి! అమ్మ ట్రీట్‌మెంట్‌కి వస్తోంది. ఇప్పుడేం చేయాలి? ఏమీ తోచడం లేదు. ఆలోచనల్లో తలవేడెక్కిపోతోంది.

ఏమండీ! అంటూ దీనంగా భర్తతో విషయం చెప్పింది. సరే మొన్నటికి మొన్న మా మేనమామనన్నావుగా! ఈ వారం మీ అమ్మ... చేసేదేముంది. అత్తయ్యను హాస్పటల్‌కు తీసుకువెళ్లాలిగా! మా బాసేమన్నా శెలవిస్తాడేమో అడుగుతాను. రేపు నువ్వు ఆఫీసుకు వెళ్లు దావుగానిలే! నేను చూసుకొంటాను" ఓదార్పుగా అన్నాడు వినయ్.

విదిత మనసు దిటవు చేసుకుని, 'థాంక్ గాడ్' అంటూ మనసులోనే వినయ్‌కి థ్యాంక్స్ చెప్పుకొంటూ "ఇంట్లో సరుకులేమున్నాయో ఏమో చూడాలి" అంటూ వంటింట్లోకి నడిచింది.

వినయ్ మనసులో తనకో బిడ్డకావాలనే తపన ఎక్కువయింది. విదితను ఉద్యోగం మాన్పిస్తేనో! అది అసాధ్యం! ఇద్దరి జీతం కలిస్తేనే నెలొచ్చేసరికి అతికష్టం మీద రెండు వేలు జాగ్రత్త చేయగలుగుతున్నారు. ఆమె ఉద్యోగం మానేస్తే సంసారం గడవడం కష్టం! ఆలోచించసాగాడు.

"విదితగారూ! రేపు మా చింటూ పుట్టిన రోజు. మీరు, మీవారూ రేపు సాయంకాలం

మా ఇంటికి పార్టీకి రండి!" అంటూ ఆహ్వానించింది ఎదురింటి షీలా. "అవునాంటీ! నాబర్త్‌డే" అంటూ కళ్లు పెద్దవిచేసి ముద్దుగా చెప్పింది స్వీటీ. ఆ చిన్నారి ముద్దు మొహాన్ని చూస్తే ఎవరికైనా ముద్దాడాలనిపిస్తుంది. పాపనెత్తుకొని ముద్దు పెట్టుకొన్నది విదిత. వెళ్లొస్తానండీ! అంటూ వెళ్లిపోయింది షీలా. విదిత మనసులో తమకూ ఓపాప కావాలనే బలమైన కోర్కె కలిగింది.

ఆ రోజు శనివారం ఉదయం పేపరు చదువుతూండగా ఓ ప్రకటన దగ్గర వినయ్ దృష్టి ఆగింది. "మీకు బిడ్డలు కావాలా?" అది కలకత్తాలోని ఓ అనాధాశ్రమ ప్రకటన. రోజుల బిడ్డ నుంచి మూడు సంవత్సరాల పిల్లలవరకూ పెంచుకొనేవారికి బిడ్డను 'దత్తతు' ఇవ్వబడును. "మా నిబంధనలకు బద్ధులై బిడ్డను తీసుకొనవచ్చును". వివరాలకు ఈ క్రింది చిరునామాలో సంప్రదించండి! ప్రకటన చదివి, పేపరు భద్రంగా దాచాడు వినయ్. టిఫిన్ చేసి అత్తగార్ని హాస్పిటల్‌కు తీసుకువెళ్లాడు.

తన మనసులోని ఆలోచనను విదితతో ఎప్పుడెప్పుడు పంచుకొందామా! అని తెగ ఆరాటపడిపోతున్నాడు వినయ్. ఆ మర్నాడు ఆదివారం రానే వచ్చింది. ఉదయం కాఫీలయ్యాక విదిత వాళ్లమ్మ శాంతమ్మ దగ్గర కూర్చుంది. "విదితా! నా ఆరోగ్యం కాస్త కుదుటపడిందిగా. ఈరోజు ఉదయం నేను మనూరికి వెళ్తానమ్మా! వాడికి శెలవైపోయింది. అంటూ విదిత చెయ్యిపట్టుకొని "ఏమ్మా! ఈ అమ్మకు ఓ మనుమడ్నివ్వాలని లేదా? నేను చనిపోయేలోగా ఆ ముచ్చట కూడా తీర్చమ్మా!" అంటూ శాంతమ్మ కంటితడి పెట్టుకొంది. అది సరే... టిఫిన్ తీసుకో అంటూ ఇడ్లీప్లేటు చేతికందించింది విదిత.

టిఫిన్లయ్యాక అత్తగారిని బస్ ఎక్కించి వచ్చాడు వినయ్. ఇంట్లో భద్రంగా దాచిపెట్టిన పేపరుతెచ్చాడు. "విదితా! ఈ ప్రకటన చూడు" అంటూ ఆమె చేతికిచ్చాడు.

"ఇందులో ఏముందండీ! పిల్లలు లేనివారికి పెంచుకోవడానికి పిల్లల్నిస్తారట. అంతేగా!"

"అంతేనా! నువ్వు పెళ్లికి ముందు సమాజసేవ, అనాధ జనోద్ధారణ అంటూ సమాజసేవ చేసేదానివిగా! ఇప్పుడూ అదే చేద్దామంటున్నాను".

"మీరేమంటున్నారో నాకు ఒక్క ముక్కా అర్థం కావడంలేదు".

"అర్థం కాలేదా? నామనసులోని ఆలోచన చెబుతున్నాను విను...

మనం మూడు సంవత్సరాల బాబునో, పాపనో తెచ్చుకొని పెంచుకుందాం. అటు సామాజికపరంగా ఓ అనాధకు మంచి జీవితాన్నిచ్చినట్లూ ఉంటుంది... మూడేళ్ల వయసు కాబట్టి ఆ పాపను డేకేర్ స్కూలుకి పంపించవచ్చు. ఆదివారం సరదాగా బయటకు తీసుకెళ్లవచ్చు. ఏమంటావ్!"

"మీ ఆలోచన అద్భుతమండీ! మనం పాపనే తెచ్చుకొందాం! భవిష్యత్‌లో దేవుడు మేలు చేస్తే మనకో బాబు పుట్టొచ్చు. మనకు పాపపుడితే "విపంచి" అని పేరు పెట్టుకొందామని ఎప్పటినుంచో అనుకొంటున్నానండీ. రేపు వెళ్దాం! ఏమంటారు?"

"అలాగే నీ ఇష్టం! నీకెప్పుడు శెలవు దొరికితే అప్పుడే వెళ్దాం!"

"ఉండండి... ఈ సంతోష సమయంలో మీ కిష్టమైన జీడిపప్పుల సేమియా పాయసం చేస్తాను" అంటూ లోపలికెళ్లింది విదిత. ●

సన్యాసంతో బ్రేక్

కాలనాథభట్ట వీరభద్రశాస్త్రి

శాస్త్రిగారు కుటుంబ సభ్యులతో (షరా: పెద్ద వాళ్లతోనే) టీవీలో అలనాటి పురాణచిత్రం ద్రౌపదీ మానసంరక్షణ చూస్తున్నారు. ఆశ్చర్యం! ఇంత పాత చిత్రం ఎలా దొరికిందో ఈ ఛానల్ వారికి.

ఒక అరగంట అయ్యేసరికి అందరికీ విసుగొచ్చింది.

అహహ! తమరు అపార్థం చేసుకోవద్దు. విసుగెత్తడం చిత్రం బాగుండకకాదు. ఒక అరగంట సేపట్లో నాలుగుసార్లు బ్రేక్ అంటూ చూపించిన ప్రకటనలే చూపిస్తూ కాలయాపన చేస్తున్నందుకు. అయినా ఓపిక వహించి చిత్రం చూస్తున్నారు.

తమకు తెలియందేముంది? ఘనమైన రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు కరెంట్ కట్... రోజూ నాలుగు గంటలు తప్పనిసరి. కోతలో ఈ సమయం ఒకటి. ఇంకేంవుంది... రెండు గంటల వరకూ మళ్లీ కరెంట్ రాదు. అప్పటికి సినిమా చూపించడం అయిపోతుంది. వుసూరుమంటూ వెళ్లి నిద్రకుపక్రమించారు.

*　　*　　*

ఆ సభాప్రాంగణం జనంతో క్రిక్కిరిసి వుంది. ప్రక్క కర్టెను నుంచి కార్యదర్శి ప్రవేశి స్తాడు.

కార్యదర్శి: సభకు నమస్కారం. ఈనాడు ఎంతో సుదినం. ప్రఖ్యాత టీవీ ఛానల్ నిర్మాత గారిని ఇటీవల ప్రదర్శింపబడుతున్న వారి 'భయం భయం బాబోయ్' అనే సీరియల్ అయిదువందల ఎపిసోడ్లు పూర్తయిన సంద ర్భంగా మా సంఘం తరపున పురజనుల కోరి కపై వారికి ఈ సన్మాన సభ ఏర్పాటుచేయడమై నది. ఇప్పుడు ఈనాటి ఈ సన్మాన సభకు అధ్య క్షత వహించవలసిదిగా మా సంఘ అధ్యక్షుల వారిని వేడుతూ వేదికమీదకు రావలసిందిగా కోరుతున్నాను.

చప్పట్లు...

ఇప్పుడు ప్రఖ్యాత టీవీ ఛానల్ నిర్మాతగారిని వేదికమీదకు రావలసిందిగా సగౌరవంగా వినయపూర్వకంగా వేడుతున్నాను.

మళ్ళీ చప్పట్లు.

ఆలస్యం చేయకుండా మా అధ్యక్షులవారిని సభను ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షుడు: సభకు నమస్కారం. వేదికను అలంకరించిన ప్రఖ్యాత టీవీ ఛానల్ నిర్మాత గారికి ప్రత్యేక అభివందనములు. సారీ... వారు నాకన్నా వయస్సులో చిన్నవారు కనుక అభినం దనలు.

ఇప్పుడు బ్రేక్...

కార్యదర్శి: ఒక ప్రకటన... మీకు రుచికర మైన వంటకములతో అద్భుతమైన భోజనం కొరకు కడప విలాస్‌ని దర్శించండి. ఒకసారి వెళ్తే ఇక అసలు మీ ఇంటి భోజనం చేయరు. టింగ్... టింగ్... (అని స్టీలు పళ్లాన్ని గరిటెతో వాయిస్తాడు).

అధ్యక్షుడు: వీరు నాకన్నా వయస్సులో చిన్న వారు కనుక అభినందనలు. వీరు భయం భయం బాబోయ్ అనే తమ టీవీ సీరియల్ అయిదు వందల ఎపిసోడ్లు గత ఏడాదిన్నర నుండి ప్రసారం చేసిన, ఇంకా చేయబోతున్న సందర్భంగా పురజనుల కోరికపై ఈ సన్మానం చేయబడుతోంది. ఇప్పుడు కొంచెం విరామం.

కారదర్శి: ఒక ప్రకటన... మీకు రుచికర మైన వంటకములతో అద్భుతమైన భోజనం కొరకు కడప విలాస్‌ని దర్శించండి. ఒకసారి వెళ్తే ఇక అసలు మీ ఇంటి భోజనం చేయరు టింగ్... టింగ్... (అని స్టీలు పళ్లాన్ని గరిటెతో వాయిస్తాడు).

అధ్యక్షుడు: వీరు భయం భయం బాబోయ్ అనే తమ టీవీ సీరియల్ అయిదు వందల ఎపిసోడ్లు గత ఏడాదిన్నరనుండి ప్రసారం చేసి న, ఇంకా చేయబోతున్న సందర్భంగా పురజ నుల కోరికపై ఈ సన్మానం చేయబడుతోంది... వీరి సీరియల్‌లో ఇప్పటికి రెండువందల పాత్ర లను ప్రవేశపెట్టారు. ఎన్నో సంఘటనలు చోటు చేసుకున్నాయి. అన్ని పాత్రలను, అన్ని సంఘ టనలనూ గుర్తుపెట్టుకోవడం ప్రేక్షకుల మేధా శక్తిపై ఆధారపడివుంది. అంటే ఈ విధంగా ప్రేక్షకుల మేధాశక్తిని పెంపొందింపజేస్తున్నారు. ఇప్పుడు బ్రేక్.

కార్యదర్శి: ఒక ప్రకటన! మీకు రుచికర మైన వంటకములతో అద్భుతమైన భోజనం కొరకు కడప విలాస్‌ని దర్శించండి. ఒకసారి వెళ్లితే ఇక అసలు మీ ఇంటి భోజనం చేయరు. టింగ్... టింగ్... (అని స్టీలు పళ్లాన్ని గరిటెతో వాయిస్తాడు).

అధ్యక్షుడు: వీరి సీరియల్‌లో ఇప్పటికి రెండువందల పాత్రలను ప్రవేశపెట్టారు. ఎన్నో సంఘటనలు చోటుచేసుకున్నాయి. అన్ని పాత్ర లను, అన్ని సంఘటనలను గుర్తుపెట్టుకోవడం ప్రేక్షకుల మేధాశక్తిపై ఆధారపడివుంది. అంటే ఈ విధంగా ప్రేక్షకుల మేధాశక్తిని పెంపొం దింపజేస్తున్నారు. ఇప్పుడు బ్రేక్... ఇది నిజంగా ఒక అద్భుతమైన ప్రయోగమే. ఇందుకు వారెం తో అభినందనీయులు. ఇప్పుడు బ్రేక్.

ఒక ప్రేక్షకుడు: ఆగండి... ఆగండి... ఇం దాకట్నుంచి గమనిస్తున్నా! మీరు కొంచెం చెప్పి బ్రేక్ అనడం, మీ కార్యదర్శిగారు కడప విలాస్ గురించి చెప్పడం... ఏమిటి మీవుద్దేశ్యం? మేము మీరు చెప్పే చెత్త ప్రకటన వినడానికి వచ్చిన మూర్ఖులమనుకున్నారా?

అధ్యక్షుడు: క్షమించాలి. ఈ సన్మాన కార్య క్రమానికి ప్రాయోజకులు కడప విలాస్ వారు. సహప్రాయోజకులు ఎవరూ దొరక్కపోవడంతో మొత్తం ఖర్చు కడప విలాస్ వారినే భరించ మంటే ఈ సన్మానంలో ఇరవైసార్లు తమ హోటల్ గురించి ప్రకటన చేసే నిబంధన మీద మొత్తం ఖర్చు భరించడానికి ఒప్పుకున్నారు. సన్మానం చేయించుకునే నిర్మాతగారికి ఏ అభ్యంతరం లేదని వారి దగ్గర హామీ పుచ్చు కున్నాం కూడా.

ప్రేక్షకుడు: ఏమండీ నిర్మాతగారూ! నిజమా!

నిర్మాత: అవునండీ. ప్రాయోజకులు లేక పోతే ఏ కార్యక్రమమైనా నడవదని నాకు అను భవపూర్వకంగా తెలుసు. కనుక దయచేసి మీరు కూర్చోవలసిందిగా ప్రార్థన.

ప్రేక్షకుడు: ఛీ సిగ్గులేదటయ్యా! లేవండర్రా! ఈవేళ వీడి సంగతి చూడాలి...

* * *

ఆగండి... దయచేసి వారిని ఏమీ చెయ్య వద్దు. ఆగండి ప్లీజ్... ఆగండి...

ఏమిటండీ అలా అరుస్తున్నారు. మళ్ళీ ఏమ న్నా కలగన్నారా ఏమిటి కొంపతీసి? లేవండి బారెడు పొద్దెక్కింది... ●

జాతీయస్థాయిఅవార్డుకు కవితలకు ఆహ్వానం

నిరంతర సాహిత్య పారశాలగా వెలుగొందు తూ రజతోత్సవాన్ని చేసుకున్న "ఎక్స్‌రే" సంస్థ జాతీయస్థాయి అవార్డుకు కవితలను ఆహ్వానిస్తోం ది. ప్రధాన అవార్డుకు ఎంపికైన కవితకు ఐదు వేల రూపాయల నగదుతోపాటు జ్ఞాపిక, సత్కా రము, మరో పది కవితలకు ఉత్తమ కవితా పుర స్కారాలు ఇవ్వబడతాయి. చారిత్రక వికాసాన్ని క్రమపద్ధతిలో పదిలపరచే ఈ ప్రయత్నంలో కవు లు పాల్గొనవలసిందిగా 'ఎక్స్‌రే' అధ్యక్షుడు శ్రీ కొల్లూరి కోరుతున్నారు. కవితా వస్తువు, పరిధి విషయాల్లో కవికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. సుదీర్ఘ కవితలు పరిశీలించబడవు. డిశంబరు 25న విజ యవాడలో జరిగే సభలో ఈ అవార్డులు బహుక రించబడతాయి. కవితలు పంపేవారు ఎక్స్‌రే చందాదారులై ఉండాలి. సంవత్సర చందా రు. 75/-లు ఎక్స్‌రే పేర యం.ఓ. చెయ్యాలి. పేరు, చిరునామా కవితపై కాకుండా హామీపత్రంపై వ్రాయాలి. కవితలు నవంబర్ 30వ తేదీలోగా ఎక్స్‌రే, 28-15-2, దాసు వారి వీధి, అరండల్ పేట, విజయవాడ-2 అనే చిరునామాకు పంపిం చాలి. ఇతర వివరాలకు 98481 21763 కి ఫోన్ చేయవచ్చు.

"పెళ్లి అంటే భయంగా ఉందే..." అన్నాను.

సుమ మాట్లాడలేదు.

"ఏం" అంది భాను.

మేము ముగ్గురం స్నేహితురాళ్లం. బి.ఏ. పట్టాలు పుచ్చుకున్నాం. పెళ్లిళ్లకు సిద్ధపర్చబడు



బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు

తున్నాం. రేపు నాకు పెళ్ళిచూపులు.

"ఎందర్నో చూసాను... ఏడు అడుగుల త ర్వాత పూలతీగ నుండి వేరు చేయబడ్డ పువ్వుల్లా వాడిపోతున్నారు ఆడపిల్లలు" అన్నాను.

"అవును... తాళితో వలసపోతున్నట్టుగా అనిపిస్తోంది" అంది భాను.

"నువ్వు ఏమంటావే?" అడిగాను సుమని.

"మాట్లాడుతున్నారుగా... కానీయండి" అంది సుమ.

అది ఎప్పుడూ నిదానమే. దానికి చలాకీ తక్కువ.

"అదేమిటో... పెళ్లితో మన మీద అత్తగారు అధికారం చలాయిస్తారు" అంటున్న భానుకి అడ్డుపడి...

"అత్తగారు కాదు అత్తవారు..." అన్నాను విసురుగా.

"అవునవును... ఆ ఇంటివారంతా" అంది భాను.

"అలాగే... అధికారం కాదు, 'హక్కు'లా ప్రవర్తిస్తారు" అన్నాను.

"అవునవును..." తలాడించింది భాను.

"మనం ఊరకనే వెళ్తున్నామా? లాంఛనాలని, అవని, ఇవని పెద్ద ప్రోగే సమర్పించుకొని వెళ్తాం. అయినా ఇంకా వాళ్లు దాస్టికం ప్రదర్శిస్తారు... ఎందుకో? ఏమిటో!" అన్నాను.

"కొనుక్కున్న వస్తువుపై కొనుగోలుదారుకు 'హక్కు' వుంటుంది ఎక్కడైనా. కానీ ఇక్కడ అమ్మేసుకున్నవారు బోరలు విరుస్తారు. ఇదేం న్యాయం?" అంది భాను.

"అమ్మేయబడ్డవాడు మరీనూ... తెగ బరితెగిస్తుంటాడు" అన్నాను రోషంగా.

అప్పుడే అమ్మ కాఫీ కప్పులతో వచ్చింది. ట్రేని టీపాయ్ మీద పెట్టి, "త్వరగా తెమిలి బ్యూటీ పార్లర్‌కి వెళ్లు స్నేహా" అంది నాతో.

"అలాగేలే..." అనేసాను విసుగ్గా, విసురుగా.

"కాస్త పొందికగా మాట్లాడు. ఇక్కడ అయితే చెల్లుతుంది. రేపు అక్కడ ఇలా అయితే, మమ్మల్ని ఆడిపోస్తారు" అంటూ అమ్మ లోపలికి వెళ్లిపోయింది.

"విన్నావా? ఏమిటో ఈ పాఠాలు!" అన్నాను.

"అవునే, అక్కడ చోటుని 'సుప్రీమ్'గా తేలుస్తారు. ఛ..." అసహనంగా కదిలింది భాను. ముగ్గురం కాఫీ కప్పులు అందుకున్నాం. సుమ మమ్మల్నే చూస్తోంది. మా మాటల్ని వింటోంది. మేము అది మా మధ్య లేనట్టే మాట్లాడుకుంటున్నాం.

"సునీత విషయం చూడు... పుట్టింటికి రావాలంటే, అత్తగారి అనుమతి కూడా తీసుకోవాలట" అన్నాను.

"అవునే... మొగుడుతో చెబితే చాలదా? ఎక్కడో ఉన్న అత్తగారినీ అడగాలట. ఏమిటో ఈ తీరు! సునీత అనే కాదు... చాలా మటుకు అందరూ ఇంతేనే..." చెప్పింది భాను.

"ఏం చేస్తాం? తల్చుకుంటేనే భయంగా ఉంది" అన్నాను దిగులుగా.

భాను ఏమీ మాట్లాడలేదు.

ఖాళీ కప్పుల ట్రే తీసుకొని లేస్తూ, "మనం బ్యూటీ పార్లర్‌కి వెళ్లివద్దామే" అన్నాను యాంత్రికంగా.

వంటగదిలోకి వెళ్లాను. అమ్మనడిగి డబ్బులు తీసుకున్నాను.

బయటకు కదులుతూ, "అమ్మా, పార్లర్‌కి వెళ్లి వస్తాను" చెప్పాను.

"జాగ్రత్త" అంది అమ్మ.

మేము వీధిలో నడుస్తున్నాం.

సుమ – "మనం ఎక్కడికైనా 'చెప్పే' కదులుతాం. అది పద్ధతి. దానిని 'అక్కడ' కూడా కొనసాగించాలే తప్ప, 'అక్కడ' దాన్నే తప్పుగా చూడకూడదే" అంది సడన్‌గా.

"ఇక్కడిది వేరు. 'అక్కడ' ఆరాలట... ఆంక్షలట..." అన్నాను.

"ఈ 'ట' కబుర్లు వదిలి చూద్దామే..." అంది సుమ.

"అలాగా? 'నిప్పు పట్టుకుంటే కాలుతుంద'ట... నమ్ముతామా? లేక పట్టి చూస్తామా!" అన్నాను చిరాకుగా.

సుమ మాట్లాడలేదు.

భాను నవ్వింది.

మేము నడుస్తున్నాం. ఎండ జాస్తీగా ఉంది. రోడ్డు రద్దీ పల్చగా ఉంది. పార్లర్ వరకూ ఏమీ మాట్లాడలేదు మేము.

పార్లర్‌లో నా పనికి గంట పట్టింది. తిరిగి మేము ఇంటికి వస్తున్నాం. దార్లో సుమ – "సంకోచాలు వీడాలే..." అంది క్లుప్తంగా.

"సర్దుకు పోవాలంటావా? తప్పదు... అనుభవించాలి అంటావా?" అడిగాను.

"ఎన్ననుకున్నా పెళ్లిని కాదనుకోగలమా?" అడిగింది వెంటనే.

"ఎదిరించి సరిదిద్దితే తప్పా?"అంది భాను.

"తప్పులేదు. కానీ ఆలోచించు – సాధించగలమా? పైగా మనల్ని సమర్ధించేవాళ్లు... ఎంతమంది ఉంటారు...?" అంది సుమ.

"ముందు పడితేగా అది తెలిసేది?" అన్నాను.

"బాగుందే... మన ముందు ఎంతమందికి పెళ్లిళ్లు కాలేదు? వాళ్లకూ పెళ్లి ముందు మనకి తెలిసినవి తెలియవా? వాళ్లలో ఒక్కరు ముందు పడి..."

ఇల్లు వచ్చేసింది. మా సంభాషణ ఆగిపోయింది. లోనికి వెళ్లాం.

అమ్మ నన్ను ఎగాదిగా చూసింది.

"నీడపట్టునే ఉండు. రేపటి తంతు సాఫీగా సాగిపోతే అదే చాలు" అంది నాతో – వంటగదిలోకి వెళ్తూ.

"రేపు వస్తానే" అంది సుమ.

"వెళ్లిపోతావా?" అడిగాను.

"పరిష్కారమేమిటే?" భాను అడిగింది.

"ఆత్మ న్యూనత స్థానంలో ఆత్మవిశ్వాసం నింపి ముందుకు పోదాం. పుట్టింట ప్రేమాను రాగాలను మెట్టింటా చూపుదాం... ఆశిద్దాం. చేయికిచేయి కలవందే చప్పుడు లేదు... రాదు" సుమ చెప్పింది.

సుమ వెళ్లిపోయింది. భానూ వెళ్లిపోయింది.

* * *

పెళ్లి చూపులు పూర్తయ్యాయి. సంబంధం కుదిరింది. నాకు పెళ్లయింది.

నా 'పెళ్లి పుస్తకం' తెరుచుకుంది.

* * *

సుమ చెప్పింది అక్షరాలా నిజమవుతోంది – నా 'పెళ్లి పుస్తకం'లో తిరగబడుతున్న ప్రతి పుటలోనూ... ఆమె చెప్పినట్టు నడుచుకుపోతూంటే.

* * *

భాను ఫోన్ చేసిన ప్రతిసారీ తప్పక అంటుంది. "మనం సుమకు 'థాంక్స్' కంటే ఏమీ ఇచ్చుకోలేకపోతున్నామే..." అని. ●

సిపాయి కథలు ·

రాబిన్

కొన్ని జ్ఞాపకాలు మాసిపోవు. ఎప్పటికీ తాజాగానే ఉంటాయి. కొందరు వ్యక్తులు భౌతికంగా లేకపోయినా జ్ఞాపకాల్లో సజీవంగా ఉంటారు.

రుక్సానా – రాబిన్‌ల కథ ఈ విషయాన్నే చెబుతుంది.

ఉత్తర కాశ్మీరులో కుప్వారా జిల్లాలోని ఒక స్కూల్‌లో చిన్న తరగతి చదువుతున్న 6 సంవత్సరాల రుక్సానా అంటే తండ్రికి ఆరోప్రాణం. చిన్నపిల్లాడిలా ఆమెతో పరుగులు తీస్తూ మంచు బంతులు విసురుతూ ఆడుకునేవాడు. స్కూలు వేళల్లో తప్ప మిగతా వేళల్లో రుక్సానా తండ్రిని వదిలేది కాదు. ఇద్దరూ కలిసి మార్కెట్‌కి వెళ్లేవారు. కూరలు, పచారీ సామాన్లు కొనుక్కొచ్చేవాళ్లు. దారంతా కబుర్లే.., నవ్వులే నవ్వులు.

మరీ ఎక్కువనిపించినప్పుడు రుక్సానా తల్లి భర్తని మృదువుగా మందలించేది "ఏమిటి? మరీ చిన్న పిల్లాడిలా... పిల్లతో బాటు మీరు కూడా అల్లరి?..." అతను ఇంకా ఇంకా నవ్వేవాడు.

"రుక్సానా... కాస్త నువ్వయినా అల్లరి తగ్గించు. రేపు అత్తారింటికి వెళ్లాల్సిన పిల్లవి. అప్పుడు అబ్బాజాన్ మీద బెంగపడతావ్"

"అమ్మీజాన్... నేను పెళ్లే చేసుకోను... అబ్బాజాన్ దగ్గరే ఉంటా..."

"తప్పమ్మా... అలాంటి మాటలు మాట్లాడొద్దు..."

"నిజంగానే అంటున్నానమ్మా... నేను పెళ్లి చేసుకోను..."

"కాస్త మీరయినా చెప్పండి"

"ఏం చెప్పను? ఎలా చెప్పను? రుక్సానా నా కంటి వెలుగు. ఒక్కరోజు కూడా విడిచి ఉండగలనా? అయినా ఇంకా పెళ్లీడు రావటానికి చాలా సమయం ఉంది. "ఇప్పుడు మరీ చిన్న పిల్లకదా? ఇప్పటి నుంచీ పెళ్లిగోల ఎందుకు?"

అంటే ఏమిటి మీ ఉద్దేశ్యం?"

"కంగారు పడకు బేగం. రుక్సానాకి తప్పక పెళ్లిచేద్దాం. కానీ, కుర్రాడు మనకి బాగా దగ్గర్లో ఉండేలా చూద్దాం..."

"అయితే సరే..." ఆమె సంతృప్తి పడింది.

అక్కడితో సంభాషణ ముగిసింది. ఆ తర్వాతనే జరగరానిది జరిగింది.

కాటూరు రవీంద్రత్రివిక్రమ్

అర్ధరాత్రి ఎవరో తలుపుతడితే రుక్సానా తండ్రి "ఎవరూ" అంటూ తలుపు తెరిచాడు.

అంతే... ఉగ్రవాదులు ఆయన మీద తూటాల వర్షం కురిపించారు. ఆయన కుప్పకూలిపోయాడు.

రుక్సానా పరుగున వచ్చింది. "జాగ్రత్త... మా గురించి ఎవరికైనా చెబితే మీ గతీ ఇంతే" అంటు వెళ్లిపోయారు మృత్యు దూతలు.

నెత్తురు మడుగులో పడి ఉన్న తండ్రిని చూసి రుక్సానా స్పృహతప్పి పడిపోయింది. ఆమె తల్లి గుండెలు బాదుకుంటూ ఏడ్చింది. ఆ ఏడుపు నిశీధి వింది. చెట్లు విన్నాయి, గాలి మంచు కన్నీళ్లు కార్చింది. ఇరుగు పొరుగులకి వినిపించినా, తూటాల శబ్దం వాళ్లని కట్టిపడేసింది.

మర్నాడు కూడా రుక్సానా కోలుకోలేదు. మగతగా పడి ఉంది. తండ్రి శవాన్ని స్మశానానికి తీసుకెళ్లటం కూడా ఆమెకు తెలియదు. అటు తర్వాత రుక్సానా మూగబొమ్మగా మారిపోయింది. ఎప్పుడూ స్తబ్దంగా ఉండిపోయేది. శూన్యంలోకి చూస్తూ కూర్చునేది. తల్లి బలవంతంగా తినిపిస్తే, ఏదో తిన్నాననిపించేది. మనిషి చిక్కి శల్యమైంది.

ఆ రోజుల్లోనే రుక్సానా స్కూల్‌లో ఆర్మీ క్యాంప్ ఒకటి ఏర్పాటయినప్పుడు ఇరవై రెండేళ్ల లెఫ్టినెంట్ వైజయంత్ థాపర్‌ని (అతన్ని 'రాబిన్' అని పిలుస్తారు) అక్కడ నియమించారు. అప్పుడే అతను రుక్సానాని చూసాడు. ఆమె దయనీయ గాథ విన్నాక గుండె దేవినట్లయింది.

అతనికి తెలియకుండానే ఆమెపట్ల ప్రత్యేక ఆసక్తి కలిగింది. మొదట ఆమెను గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు. తలమీద మృదువుగా నిమిరాడు. వెచ్చని కన్నీళ్లు ఆమె తలమీద పడ్డాయి. ఆమె తలెత్తి చూసింది. ఆమెకు తండ్రి గుర్తొచ్చాడు. వెంటనే థాపర్‌ని చేతులతో చుట్టేసి వెక్కివెక్కి ఏడ్చేసింది. జేబులోంచి గుప్పెడు చాక్లెట్లు తీసి ఆమె దోసిలి నింపాడు. రెండు బుగ్గల మీద ముద్దులు పెట్టాడు రాబిన్.

"భయపడకు. నీకు నేను ఉన్నాను. బాగా చదువుకో..." వీపు తట్టాడు.

"నాతో ఆడుకుంటావా?" ఆశగా అడిగింది రుక్సానా.

"తప్పకుండా? రోజూ మనిద్దరం ఆడుకుందాం..." అని థాపర్ హామీ ఇవ్వగానే రుక్సానా గుండె సంతోషంతో నిండిపోయింది. ఆ తర్వాత థాపర్ తన మాట నిలబెట్టుకున్నాడు. రోజూ రుక్సానాతో ఆడేవాడు, పాడేవాడు. తరచుగా గుప్పిళ్లతో చాక్లెట్లు ఇస్తుండేవాడు రుక్సానా

సిపాయి కథలు

సిపాయిలు దేశమాతకి ముద్దు పాపాయిలు. ప్రాణాలను పణంగా పెట్టి, మన సరిహద్దుల్ని సదా రక్షిస్తూంటారు. వారి వీరగాథలు యువతకి ఆదర్శం, స్ఫూర్తిదాయకం కావాలి.

ఈ కథలు వాస్తవ సంఘటనల నేపథ్యంతో రచించబడ్డాయి. రచయిత శ్రీ కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 1964 నుంచి 1980 వరకు వైమానిక దళంలో పనిచేసిన కాలంలో స్వయంగా రెండు యుద్ధాలలో పాల్గొన్నారు. మిలట్రీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న అనేకమంది యుద్ధ వీరుల విజయగాథల గురించి వివరాలు సేకరించారు. యుద్ధరంగం వేదికగా, దేశభక్తి ఊపిరిగా, త్రివిధ దళాల యుద్ధవీరులు సజీవ పాత్రలుగా వెలువడుతున్న ఈ కథలు 'కథాకేళి' పాఠకులకు ప్రత్యేకం.

ఇప్పుడు దిగులు మర్చిపోయి చదువు ధ్యాసలో పడింది. ఆరోగ్యం కూడా బాగుపడింది. తల్లి సంతోషపడింది.

రోజులన్నీ ఒకేలా గడవవు.

ద్రాస్ సబ్‌సెక్టార్‌లో ఉన్న నోల్, త్రీ పింపల్స్ కొండలమీద తిష్టవేసిన శత్రువుల్ని తరిమికొట్టే బాధ్యత లెఫ్టినెంట్ వైజయంత్ థాపర్‌కి అప్పజెప్పబడింది.

ఆ మర్నాడే అతను యుద్ధరంగంలోకి వెళ్లాలి. రుక్సానాకి కొత్తబట్టలు కొనిపెట్టాడు. ఇంట్లో ఇమ్మని కొంత డబ్బు ఇచ్చాడు. ఆమెతో కలిసి ఫొటో దిగి, ఆ కాపీ ఇచ్చాడు. విడిగా ఒకఫొటో అడిగితే అది కూడా ఇచ్చాడు.

"రుక్సానా! నువ్వు ఇలాగే బాగా చదువుకుని డాక్టర్‌వి కావాలి. బీదవాళ్లకి సాయం చెయ్యాలి. సరేనా?"

"సరే కానీ... నువ్వెక్కడికెళ్తున్నావ్?" అమాయకంగా అడిగింది.

"అదుగో... ఆ కొండల చాటున మీ నాన్నని చంపినవాళ్లు దాక్కున్నారు. వాళ్లని చంపి మళ్లీ నీకోసం వస్తాను. నేను వచ్చేదాకా నువ్వు ఇలాగే చదువుకుంటూ ఉండాలి. అమ్మ చెప్పినట్లు వినాలి. సరేనా?"

"సరే..."

థాపర్ ఆమెని గట్టిగా ఆలింగనం చేసుకుని, "నన్ను మర్చిపోవుకదూ?" అనడిగాడు.

"లేదు... మర్చిపోను..." అంది కన్నీళ్లతో రుక్సానా.

థాపర్ తన వాళ్లకి చివరి ఉత్తరం రాస్తూ "మీకీ ఉత్తరం చేరేసరికి నేను ఆకాశం నుండి - అప్సరసల ఆతిథ్యం ఆనందిస్తూ మిమ్మల్ని వీక్షిస్తుంటాను. నా కోరిక మన్నించి ప్రతినెలా చిన్నారి రుక్సానాకి యాభైరూపాయలు పంపమని నా కోరిక" అని ముగించాడు. రాబిన్ (వైజయంత్) తాను ఇక తిరిగిరానని ముందే ఊహించాడు. కారణం... శత్రువుల సంఖ్య ఎక్కువ ఉండటమే కాక వాళ్లు కొండపైన ఉండటంతో మృత్యువుకెదురు వెళ్లడమే కదా?

అతను అనుకున్నట్లుగానే - భీకర యుద్ధంలో అద్భుత సాహసం చూపి, వీర స్వర్గమలంకరించాడు రాబిన్. అతను కోరిన విధంగా అతని మరణం గురించి రుక్సానాకి తెలియకుండా ఆర్మీ వారు జాగ్రత్త పడ్డారు. రాబిన్‌కి 'వీరచక్ర' పతకంతోబాటు మరణానంతరం కెప్టెన్‌గా ప్రమోషన్ లభించింది. తండ్రి కల్నల్ థాపర్ అందుకు గర్వించాడు.

'రుక్సానా' హృదయంలో రాబిన్ సజీవంగానే ఉండిపోయాడు. ఆమెకి ఇప్పుడు పదహారేళ్లు. తొమ్మిదో తరగతి చదువుతోంది. రాబిన్ తల్లిదండ్రులు నెలనెలా ఆమెకి డబ్బు పంపుతూనే ఉన్నారు. కార్గిల్ యుద్ధ దశవార్షిక ఉత్సవాలకి రాబిన్ తల్లిదండ్రుల్ని ఆర్మీ ఆహ్వానించినప్పుడు మొదటిసారి వాళ్లు రుక్సానాని చూసారు. తమ కుమారుడి త్యాగానికి గర్వించారు. ఆమెతో చాలాసేపు కాలక్షేపం చేసి, వెళ్లలేక వెళ్లలేక 'వీడ్కోలు' పలికి తమ ఊరికి వెళ్లారు.

రుక్సానా రోజూ రాబిన్ ఫొటోని చూస్తూంటుంది. ఎత్తుగా వుండే రాబిన్, నవ్వుతూ, తనను ఆడిస్తూ, ఆడుతూ, గుప్పిళ్లతో చాక్లెట్లు ఇస్తున్న దృశ్యం సినిమా రీలులా ఆమె కళ్ల ముందు మెదులుతూంటుంది. ఎప్పటికయినా రాబిన్ ఫొటో ముందు డాక్టర్‌గా నిలబడాలని ఆమె కోరిక! ●

తిరు 'అనంత' పద్మనాభుడు

సురుటుపల్లిలో పరమశివుడు శయనించి ఉన్నాడని, అలా విశ్రాంతి తీసుకొంటున్నా భక్త జనులను కాపాడటమే పరమావధిగా స్వామి నిరంతరం భక్తులను రక్షిస్తున్నాడనీ ఇటీవల చెప్పుకోవడం జరిగింది. ఆ సమయంలోనే మహావిష్ణువు శయనమూర్తిగా మనకు శ్రీరంగం, తల్పగిరి, తిరువనంతపురం వంటి దివ్యక్షేత్రాల్లో దర్శనమిస్తూ, కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని ప్రస్తావించడం జరిగింది. మహావిష్ణువు శయనమూర్తిగా, అనంత శయనుడిగా వెలుగొందుతూ భక్తజనులను రక్షిస్తున్న దివ్యక్షేత్రం తిరువ'నంత'పురం శ్రీ పద్మనాభ స్వామి క్షేత్రం. స్వామి ఆ దివ్యక్షేత్రంలో పడుకొని ఉన్న (శయన) రూపంలో ఉండటం వల్లా, నాభిలో పద్మాన్ని కలిగిన మహావిష్ణువు కావడం వల్లా ఆయన అనంత పద్మనాభుడయ్యాడు. ఆ నగరానికి తిరువనంతపురమని, అనంతశయనమనీ పేరు సార్థకమయ్యింది. మరి ఈ అనంత పద్మనాభుని గురించి తెలుసుకొందామా?

డా॥ సాయి అయితిక

మహాభారత కథ తెలియని వారుండరు. కౌరవులు, పాండవులు – ఈ దాయాదుల పోరు మాత్రమే కాదు. ఆద్యంతమూ పాండవులకు వెన్నుదన్నుగా నిలిచి కాపాడిన భగవంతుడు మహావిష్ణువే శ్రీకృష్ణుని రూపంలో నిలిచాడు. కాచాడు. భక్తులను బ్రోచే రీతిలో మెలిగాడు. జూదంలో కౌరవులవల్ల మోసపోయి అడవుల పాలైన పాండవులను దుర్యోధనాదులు ఎన్నెన్నో రకాలుగా పరాభవించారు, కష్టపెట్టారు కూడా. కడుపునిండా భోజనం కూడా తినలేని స్థితిలో పాండవుల పుణ్యాన్ని కూడా నశింపచేయాలని తలచిన దుర్యోధనాదులు దుర్వాసమహర్షిని వారిపైకి పురికొల్పారు. అలాంటి క్లిష్టపరిస్థితుల్లో (అడవిలో) పాండవులను చూడటానికి శ్రీకృష్ణుడు దయతో వారివద్దకు వెళ్లాడు. ఆయన్ని పూజించిన పాండవులు, 'స్వామీ! నీవు భూభారాన్ని తొలగించడానికే అవతరించావు. మేము నిన్ను ఆప్తునిగా తలచి, నీ ప్రాణసమానులమైనా ఈ అడవిలో ఉండవలసి వచ్చిందేమిటి? నీవు మమ్మల్ని ఉపేక్షిస్తే, మాకిక దిక్కెవరయ్యా!' అని బాధపడ్డారు. 'మాకష్టాలు తీరే ఉపాయమేమిటో చెప్పు తండ్రీ!' అని ద్రౌపది వేడింది.

వారి ప్రార్థనలను మన్నించి కరుణించిన శ్రీకృష్ణుడు 'నన్ను అనంతునిగా గుర్తించండి! నేనే అనంతుడను. సర్వవ్యాపిని. త్రిమూర్తులు, చతుర్దశ భువనాలూ అనంతుడనైన నాయందున్నాయి. అట్టి సర్వాంతర్యామిగా నన్ను గుర్తించి, నిష్టగా వ్రతం చేసుకొంటే మీ అభీష్టాలు నెరవేరుతాయి. కష్టాలు కడతేరతాయి' అని చెప్పాడు. 'అదే అనంత పద్మనాభవ్రతం. భాద్రపదశుద్ధ చతుర్దశినాడు మధ్యాహ్న సమయంలో భక్తితో ఆచరిస్తే మీరాజ్యం మీకు దక్కుతుంది. మీ కష్టాలు తొలగిపోతాయి.' అని వారిని ఓదార్చిన శ్రీకృష్ణుని మాటలు విని పాండవులు అనంత వ్రతం ఆచరించి స్వామి కృపకు పాత్రులై యుద్ధంలో శత్రువులను ఓడించి తిరిగి రాజ్యాన్ని సంపాదించుకొన్నారు. అనంత వ్రతమాచరించి సత్ఫలితాలను పొందని వారింతవరకూ లేరు.

శ్రీకృష్ణుని స్తుతించే ముకుందమాల స్తోత్రంలో 'అనంత! వైకుంఠ! ముకుంద! కృష్ణ! గోవింద! దామోదర! మాధవేతి!' అని శ్రీకృష్ణుని మొదటగా 'అనంతా' అనే స్మరించడం ఇందుకే కాబోలు! భగవద్గీతలో సైతం సర్వమూ తానై ఉన్నానని శ్రీకృష్ణుడే స్వయంగా చెప్పాడు. కాబట్టి భగవంతుడొక్కడే! ఆయా ప్రాంతాల స్థల మహత్యాన్నిబట్టి వివిధ రూపాల్లో వెలసి జనులను బ్రోచే భారాన్ని నిత్యమూ వహిస్తున్నాడు. ఆయనను 'అనంతుని'గా తెలిసి కొలుచుకొమ్మని చెప్పడానికే అనంతపద్మనాభస్వామిగా ఇక్కడ తిరువనంతపురంలో వెలిసాడు. దేవుడొక్కడే అయినా ఆయా స్థల మహాత్యాలవల్ల ఆయన అనుగ్రహించే తీరు శక్తివంతమవు

తుంది.

ఇక్కడ ఈ అనంత పద్మనాభస్వామి ఎపుడు ఎలా వెలిసాడో ఇదమిద్ధంగా ఎవరూ చెప్పలేక పోతున్నారు. అయితే అనుభవజ్ఞులైన పండితులు, చరిత్రకారుల అంచనా ప్రకారం ఈ దేవాలయం దాదాపు 5 వేల సంవత్సరాలకన్నా ప్రాచీనమైనది. మహావిష్ణువు నాభినుంచి బ్రహ్మ ఉద్భవించాడు. ఆ మహావిష్ణువు ఆదిశేషువునే పాన్పుగా చేసుకొని శయనించి ఉండటం వల్ల ఆ స్వామికి అనంతశయనుడనీ, ఆ ప్రదేశానికి అనంతశయనమనీ పేరొచ్చిందని ప్రతీతి. కొందరికి అనుభవమైన కథలప్రకారం ఈ దేవాలయం కలియుగం ఆరంభమైన తొలిరోజున ఈ స్వామి వెలిసాడు. ఈ స్థలమహాత్మ్యం, కథ కొన్ని ప్రాచీన తాళపత్ర గ్రంథాల్లోనే కాక, 'అనంతశయన మహాత్మ్యం' అనే గ్రంథంలో కూడా వర్ణించడం జరిగింది. వీటిలో చెప్పిన దానిప్రకారం తుళువంశ బ్రాహ్మణుడైన దివాకర ముని ద్వారా ఈ స్వామి విగ్రహాన్ని ఇక్కడ కలియుగం ఆరంభమైన 950వ రోజున ప్రతిష్టించడం జరిగిందని తెలుస్తోంది.

ఇక్కడ 'అనంతశయన మహాత్మ్యం'లో చెప్పిన స్థలపురాణాన్ని కొంత తెలుసుకోవాలి. 'దివాకర ముని' గొప్ప విష్ణుభక్తుడు. ఆయన స్వామి కోసం కఠోర తపస్సు చేస్తూండగా ఒకరోజు స్వామి రెండేళ్ల బాలుని రూపంలో ఆయనకు కనిపించాడట. ఆ బాలుని ముఖవర్చస్సుకు తన్మయుడైన దివాకర ముని, ఆ బాలుని తన తోనే ఉండిపొమ్మని బ్రతిమాలాడట. దానికి ఆ బాలుడు 'నన్నెపుడూ గౌరవిస్తూ, వాత్సల్యంతో ఉండాలి. ఎలాంటి పొరబాటు చేసినా వెంటనే నేను వెళ్లిపోతాన'ని చెప్పాడట. దానికి దివాకరుడు సమ్మతించడంతో ఆ బాలుడు అతనితో ఉండనారంభించాడట. కొద్దిరోజులు ఒకరిపట్ల ఒకరు ఎంతో ఆప్యాయంగా ఉండటం జరిగింది. మధ్యమధ్య ఆ పిల్లవాడి చేష్టలు భరించలే



నంతగా పెరిగిపోయినా, దివాకరుడు ఓర్పుతో భరిస్తూ ఆనందంగా ఉండేవాడు. ఒకరోజు ఆ బాలుడు దివాకర ముని పూజచేసే సమయం లో, ఆ ముని విగ్రహాలలోని ఒక సాలగ్రామాన్ని చేతబట్టి పరిగెత్తుతూ, మధ్యలో ఆ సాలగ్రామాన్ని తన నోట్లో ఉంచుకొని దివాకరుడికి ఆగ్రహం తెప్పించాడు. తాను పవిత్రంగా పూజించే సాలగ్రామాన్ని నోట్లో ఉంచుకొని ఆ పిల్లవాడు దానిని అపవిత్రం చేసాడని కోపిం చాడు దివాకరుడు. తమ ఒప్పందం ప్రకారం దివాకరుడు దేనికీ కోపించకూడదు. కానీ సాల గ్రామాన్ని ఆ బాలుడు నోట వుంచుకొని అపవి త్రం చేసాక కోపం పట్టలేకపోయాడు దివాకర ముని. ఎపుడైతే ఒప్పందం ఉల్లంఘించడం జరిగిందో, ఆ బాలుడు ఆ స్థలాన్ని, మునినీ విడిచివెళ్లాడు. అయితే పోతూ పోతూ 'నీకు నన్నెప్పుడైనా చూడాలనిపిస్తే అనంతక అరణ్యం లోకి రా!' అని చెప్పి అదృశ్యమయ్యాడు. అపుడు దివాకరునికి ఆ బాలుడెవరన్నది తెలిసింది. అరరె! ఎంతపని జరిగిపోయిందని దుఃఖిస్తూ నిద్రాహారాలుమాని ఆ బాలుడు పరుగెత్తి వెళ్లిన దారిలో వెళ్లాడు. అలా వెళ్లిన ముని సముద్ర తీరాన ఉండే ఒక అరణ్యాన్ని చేరాడు. ఆ బాలుని కనురెప్పపాటు సమయంలో చూసాడు. తిరిగి చూసేసరికి ఆ బాలుడు మహా 'ఇలా' వృక్షంలో అదృశ్యమయినట్టు గోచరమైంది. అంతే! ఆ వృక్షమే నేలకొరిగి శ్రీ మహావిష్ణువు శేషశయ్యపై పరుండినరీతిలో రూపం దాల్చింది. ఆ రూపాన్ని వర్ణించడానికి వీల్లేకుండినంత గొప్పగా ఉండిందట. కొన్ని మైళ్ల దూరం ఆ ఆకారం కనిపించిందట. వెంటనే దివాకర ముని ప్రార్థించిన మీదట ఆస్వామి ఆకారాన్ని తగ్గించుకొని, దివాకర ముని కమండలానికన్నా మూడురెట్లుండే ఆకారంలో కనిపించాడట. ఎందుకంటే, తొలుత స్వామి ప్రసాదించిన దివ్యదర్శనం మానవమాత్రుని కళ్లకు అందదు. ఆనందంగా దివాకరముని ఆ విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించి, పూజలు చేస్తూ అక్కడే

తన శక్తిమేర పూజలు చేస్తూండి పోయాడు. ఆ భక్తుని భక్తి శ్రద్ధలకు మెచ్చిన స్వామి తనకు ఎప్పటికీ తుళువంశస్థులైన బ్రాహ్మణులే పూజలు చేయాలని చెప్పాడట. అలా వెలసిన అనంత పద్మనాభస్వామి ఇప్పటికీ పూజలందుకొంటు న్నాడనేది మనకు తెలిసిందే.

చరిత్రకారులు, పరిశోధకులూ చెప్పిన దానిని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాంగణంలోనే వున్న పార్థసారథి దేవాలయం పద్మనాభ దేవా లయంకన్నా ప్రాచీనమైనదట. కాని దీని గురించి అనంతశయన మహాత్మ్యంలో ప్రస్తా వన లేదు. ఇతిహాసాలలో చెప్పినదాని ప్రకారం ఈ ఆలయ ప్రాకారంలో ఉన్న నరసింహ, అయ్యప్ప దేవాలయాలు పద్మనాభస్వామి దేవాల యం ఉద్ధరించాక కొన్నేళ్లకు వేర్వేరు సమ యాల్లో నిర్మించబడ్డాయి. కొందరు పరిశోధ కులు చెప్పినదాని ప్రకారం ఈ పద్మనాభస్వామి దేవాలయానికి బిల్వమంగళుడనే స్వామి భక్తుడే కారణమంటారు. ఈ బిల్వ మంగళుడి కథ కూడా ఇంచుమించు దివాకరుని కథలాగే ఉంటుంది. శ్రీమహావిష్ణువు కోసం తపించిన బిల్వమంగళునికి స్వామి అనంతశయనరూపం లో అనంతన్ అడవులలో సాక్షాత్కరించాడని చెబుతారు. స్వామికి నైవేద్యం చేయడానికి ఆ సమయంలో ఏమీ దొరక్కపోతే బిల్వమంగళు డు అక్కడే అడవిలో ఉన్న మామిడి చెట్టునుంచి పచ్చికాయలు కోసి ఒక కొబ్బరిచిప్పలో ఉంచి స్వామికి నైవేద్యం పెట్టాడట. అందుకే ఇప్పటికీ స్వామికి నైవేద్యం పెట్టే పాత్రల్లో ఒకటి కొబ్బరి చిప్ప - బంగారు తొడుగు కలిగి ఉంటుంది. భాగవతంలో బలరాముడు తన పుణ్య తీర్థ యాత్రలలో స్యానందూరపురాన్ని దర్శించాడని పేర్కొనడం జరిగింది. ఆ స్యానందూరపుర మనేది ఈ అనంతశయన క్షేత్రమేనని అంటా రంతా! ఈ ప్రదేశం గురించి బ్రహ్మాండ పురా ణంలో సైతం ప్రస్తావించడం జరిగింది గనుక ఈ క్షేత్రం ఎంతో ప్రాచీనమైనదని అందరూ విశ్వసిస్తున్నారు.

పరమ విష్ణుభక్తుడైన నమ్మాళ్వార్ తన కీర్తన లలో సైతం అనంతశయనం గురించి ప్రస్తావిం



చాడు. అంటే 8వ శతాబ్దానికే ఈ క్షేత్రం వెలుగొందుతుండేదని చెప్పాలి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం ఎత్తరయోగమనే స్థానిక పరిపాలనా సంఘం ఆధ్వర్యంలో ఈ దేవాలయాన్ని నిర్వహించడం జరిగేదని తెలుస్తోంది. కొన్ని పురాతన తాళపత్రాల ఆధారంగా తెలిసేదేమంటే ఈ దేవాలయానికి తొలిపునాది చేరమాన్ పెరుమాళ్ అనే రాజు వేయించి పూజా పునస్కారాలు జరిగేలా చూసాడు. ఆ తర్వాత క్రీ.శ. 1050లో నాటి స్థానిక పరిపాలకులు పునరుద్ధరించారు. అపుడే నేటి 'ఎత్తరయోగ' మునకు పునస్థాపన జరిగిందని అంటారు.

క్రీ.శ. 1335-84 ప్రాంతాల్లో ఈ ప్రదేశం వీరమార్తాండవర్మ అనే రాజు హయాంలోకి వచ్చింది. ఈయన తిరువాన్కూరు ప్రాంతపు రాజు. నెమ్మదిగా ఈ దేవాలయ నిర్వహణను తన వశం చేసుకొన్నాడు. శాసనాలు, చారిత్రాత్మక వ్రాతలను బట్టి క్రీ.శ. 1375లో ఈయనే 'అల్పసి' అనే ఉత్సవాన్ని ఆర్నెల్లకోసారి జరిగేలా ప్రవేశపెట్టాడని తెలుస్తోంది. అదే రీతిలో పది రోజుల ఉత్సవాలూ జరిగేవి.

క్రీ.శ. 1457-60 ప్రాంతాల్లో ఈ ఆలయ పునరుద్ధరణ జరిగింది. 1461 సంవత్సరం మధ్య కాలంలో తిరిగి విగ్రహాన్ని యథాస్థానంలో ప్రతిష్టించి, పూజాదులు ప్రారంభించారు. అపుడే ఓట్టకల్ మండపం అనే పేరున్న నల్ల రాతి-ఏకశిలా మండపం గర్భగుడికి సమీపంలో నిర్మించారు. క్రీ.శ. 1566లో తూర్పు ముఖద్వారం దగ్గరున్న మహాగోపురానికి శంఖుస్థాపన జరిగింది.

క్రీ.శ. 1686లో ఈ దేవాలయానికి ఘోరమైన అగ్నిప్రమాదం జరిగి, మొత్తం కాలిపోయినా విగ్రహం మాత్రం చెక్కుచెదరలేదు. అయితే ఈ దేవాలయం ఆ తరువాత 1724 సంవత్సరం దాకా పునరుద్ధరించబడలేదు. క్రీ.శ. 1728లో ఈ దేవాలయాన్ని పునర్నిర్మిం

చారు. ఆ తర్వాత పుజాది కార్యక్రమాల్లో ఎన్నో మార్పులొచ్చాయి. క్రీ.శ. 1729లో మార్తాండ వర్మ తిరువాన్కూరు మహారాజు కావడం జరిగింది. అంతకుముందే ఈ దేవాలయానికి సంబంధించి ప్రణాళికలు తయారుచేసి ఉంచుకొన్న వర్మ, స్వయంగా ఈ దేవాలయాన్ని పునరుద్ధరింపజేసాడు. 1730 సంవత్సరంలో గర్భగుడి, ప్రాంగణం విశాలంగా ఉండేలా ఆగమశాస్త్ర ప్రకారం పునర్నిర్మించడం జరిగింది. ఈ సమయంలోనే చెక్కతో రూపొందించిన విగ్రహాన్ని 12 వేల సాలగ్రామాలతో రూపొందించి విగ్రహాన్ని ప్రతిష్టించారు. నేడు మనం చూస్తున్న స్వామి విగ్రహం అదే.

ఈ పునర్నిర్మాణ సమయంలో రూపొందిన స్వామి విగ్రహం - ముందు రెండున్నర అడుగుల మందంతో 25 అడుగుల చదరపు విస్తీర్ణంలో రూపొందిన ఒట్టకల్ మండపం నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఈ ఆలయ నిర్మాణానికి దాదాపు 4 వేలమంది శిల్పులు, 6 వేలమంది పనివారు, 100 ఏనుగులతో పనిచేసారు. 7 నెలల్లో ఆ పని పూర్తిచేసారని తిరువాన్కూరు శాసనాలు చెబుతున్నాయి. ఈ దేవాలయంలో ప్రతిష్ఠించిన ధ్వజస్థంభం టేకుతో తయారైంది. ఈ టేకు చెక్కను 30 మైళ్ల దూరంలో ఉండే అరణ్యంలో నుంచి నేలకు తగలకుండా తెచ్చారట. దేవాలయానికి ముందున్న పద్మ తీర్ధమనే సరస్సు, చుట్టూ రాతి మెట్లతో స్నానఘట్టం - ఇవన్నీ కూడా మార్తాండవర్మ కాలంలో ఏర్పడినవే. 1737లో ఆలయానికి దక్షిణదిశలో భద్రదీపపురం, దీపయాగ మండపం నిర్మించారు.

పద్మనాభస్వామికి నైవేద్యంగా రోజూ ప్రాతఃకాల పూజాసమయంలో పాలపాయసం నివేదన చేయడం అనాదిగా వస్తోంది. ఈ స్వామి ఎంత ప్రభావం చూపాడంటే, 1750లో రాజా మార్తాండవర్మ స్వామి ముందు సకల పూజావిధి నిర్వహించి తనని, తన రాజ్యాన్నీ స్వామికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించి, తాను 'పద్మనాభదాసు'గా రాజ్యాన్ని స్వామి ప్రతినిధిగా పాలించాడు.



తిరువాన్కూరుని మార్తాండవర్మ తర్వాత 1758 నుంచి 1798 వరకూ రాజా కార్తీక తిరునాళ్ రామవర్మ పాలించాడు. ఇతని కాలం లోనే ఆలయానికి తూర్పుదిశన మహా గాలిగో పురం (నేడు మనం చూస్తున్నదదే) పూర్తయింది.

ఉల్సవమనేది ఈ దేవాలయంలో ప్రధాన ఉత్సవం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ / అక్టో బర్ నెలలో 10 రోజులపాటు జరుగుతుంది. ఈ 10 రోజులూ తిరువంబాడిలోని సన్నిధిలో ఉత్సవ పూజలు జరుగుతాయి. 1744 నుంచి ఆలయంలో 'మురజపం' అనే క్రతువు ప్రతి 6 సంవత్సరాలకోసారి జరుగుతుంది. ఈ అర్ధ పుష్కర పూజలో చివరి పూజగా లక్ష దీపారాధన వాడుకలోకొచ్చింది. ఏడాదికి రెండుసార్లు - అంటే జూన్ / జూలై, డిసెంబర్ / జనవరి మాసాల్లో స్వామికి కలభము అనే 7 రోజుల చందనాభిషేకపూజ జరుగుతుంది. ఈ ఆలయ ప్రాంగణంలోనే సింహద్వారం వద్ద ఆంజనేయ స్వామి వెలిసాడు. ఈ ఆంజనేయుడి దేవాల యంలో ఒక విశేషం ఉంది. ఎంత ఎండైనా సరే, స్వామికి నివేదించే వెన్న మాత్రం కరిగే ప్రశ్నేలేదు. పులియనుకూడా పులియదు. స్వామికి అర్పించిన వెన్న జోలికి క్రిమికీటకాలు రావు కూడా. పద్మనాభస్వామిని దర్శించాక ఈ హనుమంతుని దర్శించి ఆంజనేయదండకం చదివినా, హనుమాన్ చాలీసా చదివినా ఎంతో ప్రశాంతతనివ్వడమేకాక ఇష్ట కార్యసిద్ధి జరుగు తుందని ఇక్కడి ఆస్థికలోక విశ్వాసం.

ఈ ఆలయ గోపురం 100 అడుగుల ఎత్తు లో, 7 అంతస్థులతో నిర్మించారు. ఆలయ ప్రాం గణంలో 365 పైచిలుకు గ్రానైటు రాళ్లతో రూపొందిన కళాత్మకమైన స్థంభాలున్నాయి. ధ్వజస్థంభం ఎత్తు 80 అడుగులు. గర్భగుడిలో స్వామి ఆదిశేషువుపై శయనిస్తూ భక్తులను బ్రోవడం ప్రత్యేకత. స్వామి కుడిచేతితో శివుని అర్చిస్తున్నట్టు మనకు కనిపిస్తాడు. ఆ స్వామి



నాభిలోనుంచి పద్మం, ఆ పద్మంలో బ్రహ్మ మనకు దర్శనమిస్తూంటే, శ్రీదేవి, భూదేవి స్వామి చెంత సేవ చేస్తూ కనిపిస్తారు. ముందే చెప్పినట్టు స్వామి విగ్రహం సాలగ్రామాలతో రూపొందింది. ఈ సాలగ్రామాలు కటుసర్కర యోగమనే ప్రత్యేకమైన ఆయుర్వేద మిశ్రమపు పూత కలిగి, విగ్రహరూపాన్ని దాల్చాయి. తిరుపతిలో వెలసిన గోవిందరాజస్వామి మాదిరిగానే ఈయన మూల విగ్రహానికీ అభిషేకం ప్రధానం కాదంటే కారణమిదే. నేడు స్వామి మూలవిగ్రహానికి బంగారు పూతనిచ్చారు.

పద్మనాభస్వామి ఆలయంలో వేణుగోపాల స్వామి, నరసింహస్వామి, అయ్యప్ప, ఆంజనేయుడు, వినాయకుడు మొదలైనవారంతా కొలువై ఉన్నారు. వీరుకాక క్షేత్రపాలకుడు, విశ్వక్సేనుడు, గరుడుడు కూడా దర్శనమిస్తారు.

క్రీ.శ 1813లో జన్మించిన శ్రీ స్వాతి తిరునాళ్ తిరువాన్కూరు మహారాజుగా తనదైన శైలిలో పాలించాడు. ఈయన 1829లో రాజ్యాభిషిక్తుడైనా బ్రతికింది కొద్దికాలమే. 1847లో పరమపదించాడు. ఈయన త్యాగరాజస్వామికి సమకాలికుడు. సంగీత సాహిత్యాలలో ఈయన స్థానం పదిలంగా ఉంది. ఆ కాలంలోనే 13 భాషలను నేర్చిన సాహితీవేత్త. అన్నిటినీమించి పద్మనాభస్వామి భక్తుడు. తిరువాన్కూరు మహారాజుల కులదైవమైన అనంత పద్మనాభస్వామిని ఉద్దేశించి ఎన్నో కీర్తనలు రచించాడు. సంస్కృతంలో ఈయన ఎక్కువ కీర్తనలు రాయడం ఆయనకు ఆ భాషపట్ల ఉండే మక్కువను సూచిస్తుంది. సదా స్వామి సేవలో ఉండేలా ఆయన తన మందిరాన్ని ఆలయానికి సమీపంలోనే నిర్మించుకొన్నాడు. ఆ మందిరంలో సమావేశాలు కూడా జరిగే వీలుగా గదులుండేవి. ఆయన కీర్తనలు వ్రాసే సమయంలో స్వామిని నేరుగా చూస్తూ (ఆలయం వైపుగా) ఉండేలా ఆ గది నిర్మాణం జరగడం విశేషం. ఆ కాలంలో స్వామిదర్శనం కోసం ప్రాతకాల సమయంలో మందిరం నుంచి నేరుగా దేవాలయంలోకి వెళ్లేలా ఒక ప్రత్యేక మార్గాన్ని కూడా ఏర్పాటు చేసుకొన్నాడంటారు. తక్కువ కాలం జీవించినా, ఆయన కీర్తనలు, ఆయన కృషి ఆయనను 'చిరంజీవి'గా నిలబెట్టాయి.

ఏదైనాసరే చెప్పడం వేరు, చూసి ప్రత్యక్షంగా పొందే అనుభూతి వేరు. కానీ 'ఇతరుల అనుభవాలను చూసి నేర్చుకొనేవాడు తెలివైన వాడు' అనేది అక్షరసత్యం. మన జీవితాన్ని వృధా చేసుకోకుండా ఇతరుల అనుభవాలను తెలుసుకొంటూ, మనం కూడా ఆయా స్థల మహాత్మ్యాలను తెలుసుకొని ఆధ్యాత్మిక సంపదను పెంచుకోవడం తెలివైన పని. ఈ విషయమే నాకు అనంత పద్మనాభస్వామి దేవాలయ దర్శనానుభూతితో బోధపడింది. త్రివేంద్రం ఎపుడు వెళ్లినా తప్పనిసరిగా ఒక్కసారి స్వామి దర్శనం చేసుకోండి. అపుడు నేను చెప్పిందంతా 'నమ్మాల్సిందేనండోయ్' అని మీరే అంటారు.

గురజాడ 147వ జయంతి సందర్భంగా శ్రీ వేదగిరి కమ్యూనికేషన్స్ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో రు. 1,116/- బహుమతి పొందిన వ్యాసం

వందేళ్ల ప్రగతి పథంలో తెలుగు కథానిక

ఒక విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా, జరిగింది జరిగినట్లుగా చెబితే అది వార్త అవుతుంది. వార్తకి ముందూ వెనుకా అనువైన సన్నివేశాలు జోడించి చెబితే అది కథ. అంటే వార్తకి సన్నివేశం జతపరిస్తే కథ అవుతుంది.

మానవ జీవితాలతో గాఢంగా పెనవేసుకున్న సాహితీ ప్రక్రియ కథ. మనిషికి ఊహ తెలిసిన నాటినుండీ కథలతో పరిచయం ఏర్పడుతుంది.

మన పూర్వీకులు తమ పిల్లలకు కథల ద్వారా నీతి, నిజాయితీ, ధర్మం, అహింస, ప్రేమ, దయ, అనురాగం, స్నేహం, దైవభక్తి, దేశభక్తి మొదలైన విషయాలను బోధించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేవారు. విద్యాబోధనకు కథలను సాధనంగా ఉపయోగించుకునేవారు.

కథకు, కథానికకూ ఎంతో తేడా ఉంది. వస్తు ప్రధానమైన సాహితీ ప్రక్రియ కథ. శిల్ప ప్రధానమైన సాహితీ ప్రక్రియ కథానిక. అన్ని కథానికలూ కథలే. అయితే అన్ని కథలూ కథానికలు కావు.

ఆధునిక తెలుగు కథ 1910 సంవత్సరంలో విజయనగరంలో మహాకవి గురజాడ అప్పారావు గారి చేతిలో ఆవిర్భవించింది. 1935 సంవత్సరంలో ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు ఆధునిక కథకు 'కథానిక' అని నామకరణం చేసారు.

ఇతర సాహితీ ప్రక్రియకున్నట్లే కథానికకు కొన్ని లక్షణాలు అగ్ని పురాణంలో 337వ అధ్యాయంలో 20వ శ్లోకంలో పేర్కొన్నారు.

"భయానకం సుఖపరం గర్భేచ కరుణోరస
అద్భుతోంతే సుక్ల్ప్తార్థానోదత్తాసా కథానికా"

కథానికకు బాహ్య లక్షణాలు రెండు. 1. కథానిక పొందికగా ఉండాలి, 2. పెద్ద సమాసాలతోనూ, వర్ణనలతోనూ కథాశరీరం బిగిసిపోకూడదు.

అభ్యంతర లక్షణాలు మూడు: 1. కథలో పాఠకులను భయసంభ్రమ, ఆశ్చర్యాలతో ముంచే విచిత్ర సంఘటన ఉండాలి. 2. కథా గర్భంలో హృదయాన్ని కదిలించే కరుణరస సన్నివేశముండాలి. 3. పాఠకులు ఊహించని కొత్త మలుపు - కొస మెరుపుతో కథ ముగియాలి.

సుమారు వందేళ్ల క్రితం గురజాడ వారి చేతిలో ఆవిర్భవించిన ఆధునిక కథ... కథానిక ఇంతవరకూ ఎలాంటి ప్రగతి సాధించిందో పరిశీలిద్దాం.

"శిల్ప ప్రధానమైన సాహితీ ప్రక్రియ
కథానిక!"

తెలుగు సాహిత్యంలో "శిల్పం" అనే పదాన్ని తొలిసారిగా వాడిన కవి తిక్కన సోమయాజి. తాను "ఉభయ కావ్య ప్రౌఢి పాటించు శిల్పమునంబారగుడ" అని చెప్పుకున్నాడు. ఆ తరువాత యీ పదాన్ని తిరిగి అదే విధంగా ఉపయోగించిన కవి మంచన. ఆధునిక సాహితీవేత్త 'కట్టమంచి రామలింగారెడ్డి "తమ కవిత్వతత్త్వ విచారము"లో యీ పదానికి కొంతవరకూ ప్రాచుర్యం కల్గించారు. విశ్వనాథ సత్యనారాయణగారు శిల్ప శబ్దాన్ని సాహిత్యరంగంలో విశేషంగా ప్రచారం చేసారు.

"పాఠకులకు చెప్పదలుచుకున్న విషయాన్ని వారి మనస్సులో శాశ్వతంగా ముద్రపడే విధంగా, సూటిగా, అందంగా, అనువైనచోట కథను ఎత్తు

రావి-ఎన్-అవధాని

కొని, అవసరమైన సన్నివేశాలను సమకూర్చి, అందుకు తగిన పాత్రలను ప్రవేశపెట్టి, పాత్రకు అనువైన భాషను, మాండలికాన్ని, శైలినీ ప్రద ర్శిస్తూ కథ ఎంతవరకూ చెప్పాలో అంతవరకూ చెప్పి, చక్కటి కొసమెరుపుతో కథనుముగించి, కథకు మంచిపేరు పెట్టడం లాంటి సంగతుల సమాహారం "రచనా శిల్పం."

కథానికలో రచనా శిల్పం - "వస్తుగత శిల్పం", "పాత్ర చిత్రణా శిల్పం", "వాస్తవికతా శిల్పం", "భాషా శిల్పం", "శీర్షికా శిల్పం", ఎత్తు గడ, ముగింపులతో ఉంటుంది.

కథానికకు ప్రచార సాధనాలు, వేదికలు కేవలం పత్రికలు మాత్రమే! ఇరవయ్యో శతాబ్ది తొలి పది సంవత్సరాలలో బొంబాయి నుండి ఆంధ్రవారపత్రిక, మచిలీపట్నం నుండి కృష్ణా పత్రిక, వీటితో పాటు భారతి, సాహితి, వినోదిని పత్రికలు వచ్చి కథల్ని ప్రోత్సహించాయి.

అటు తరువాత చిత్రగుప్త, స్వతంత్ర, జ్యోతి, కథాంజలి, వినోదిని, స్వాతి, విజయ, నీలిమ, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, ప్రజా మత, జనసుధ, పల్లకి, సుప్రభాతం, సుభాషిణి, జాగృతి, కిన్నెర, మయూరి, ప్రియదత్త, ఆంధ్ర ప్రదేశ్, ఆనందవాణి, చతర, విపుల, పత్రిక మొదలైన వార, పక్ష, మాసపత్రికలు, వార్తా పత్రి కలు కూడా కథా సాహిత్యాన్ని ప్రోత్సహించాయి.

తొలిదశలో పత్రికలను స్థాపించినది సాహితీ వేత్తలు. వారికి వ్యాపార దృష్టి లేదు. అందువల్ల ఆ పత్రికలు ఎక్కువ కాలం మనలేదు. అయితే వాటిలో ప్రచురితమైన కథలు నేటికీ సజీవంగానే ఉన్నాయి.

మలి దశలో వ్యాపార పత్రికలు వెలిశాయి. అయితే వాటి సంపాదకులు మాత్రం సాహితీ వేత్తలు కావడంవల్ల కొంతవరకూ మంచి కథలు వెలువడ్డాయి. మూడవ దశలో వ్యాపారంలో పోటీ బాగా ఎక్కువయింది. సంపాదకులు వ్యాపార వేత్తల సూచనలు పాటించి పాఠకుల అభిరుచుల మేరకు రచనలు వేస్తూ పోటీలో నిలదొక్కుకోవలసి వచ్చింది.

గురజాడ వారు 'దిద్దుబాటు', 'పెద్దమసీదు', మెటిల్డా, సంస్కర్త హృదయం వంటి అనేక మంచి కథానికలు రాసి కథారచయితలకు మార్గదర్శకు లయ్యారు.

గురజాడ వారి తరువాత తెలుగు కథా రచ యితల్లో చెప్పదగినవారు పానుగంటి లక్ష్మీనరసిం హారావు గారు. ఆంధ్రభారతి, త్రిలింగ సువర్ణరేఖ వంటి పత్రికలలో ప్రచురితమైన వీరి కథలు 1917లో 'కథావల్లరి' అనే పేరుతో పుస్తక రూపం లో వెలువడ్డాయి. అయితే ఆ కథలు గ్రాంథిక భాషలో ఉండడమే గాక ఆకర్షణలేని శైలి వల్ల అవి ప్రసిద్ధ కథలుగా గుర్తింపు పొందలేదు, ఆదరణ లభించలేదు.

చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి రాజస్థాన "కథావళి", వెదురుమూడి శేషగిరిరావు గారి 'మదరాసుకథలు', బాలాంత్రపు వెంకటరావుగారి "చిత్ర కథాసుధాలహరి", మాడపాటి హనుమంత రావు గారి 'మల్లికాగుచ్ఛము' అనువాద కథలైనం దున గుర్తింపు పొందలేదు.

తల్లావఝ్ఝుల శివశంకరశాస్త్రి గారు 'సాహితి' అనే పత్రికను స్థాపించి, చింతా దీక్షితులు, నోరి నరసింహశాస్త్రి, పూడిపెద్ది వెంకట రమణయ్య, అడవిబాపిరాజు, శ్రీనివాస శిరోమణి, వేలూరి శివరామశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, పూడి పెద్ది వెంకట శివరామశాస్త్రి, కొడవటిగంటి వెంకటసుబ్బయ్య, మొక్కపాటి నరసింహారావు, కాంచనపల్లి కనకాంబ, కనపర్తి వరలక్ష్మమ్మ మొద లైన వారిచే కథలు రాయించి తమ పత్రికలో ప్రచురించారు. తల్లావఝ్ఝుల వారు మురారి కథలు, నీలకంఠ కథలు రాసారు. అవి ఎందరికో స్ఫూర్తినిచ్చాయి.

చింతా దీక్షితులు గారు 'సూరి-నీతి', వెంకి కథలు, 'శిలాప్రతిమ', 'ఊరిపేరు', 'వటీరావు', 'చెంచురాణి', మనిషి-కోతి, సుగాలి కుటుంబం

మొదలైన కథలు రాశారు. అమాయక జాన పదుల జీవనం, పసివాళ్ల మనోభావాలు మొద లగు వస్తు వైవిధ్యం, ఆర్ద్రత గోచరిస్తుంది వారి కథలలో. 1915-1925 మధ్య పూడిపెద్ది వెంకటరమణయ్య గారు ఎన్నో కథలు రాయడమే గాక 'పూలగుత్తి' అనే పత్రిక నడిపారు.

స్వచ్ఛమైన తెలుగు కథలు వ్యావహారిక భాష లో రాసిన కథాచక్రవర్తి శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు. వీరి కథలు 13 సంపుటాలుగా వెలవడ్డాయి. స్త్రీల సమస్యలు, నిరుద్యోగం, హరిజనుల సమస్యలు మొదలైన సామాజిక విషయాలను కథావస్తువులుగా స్వీకరించి గోదా వరి జిల్లా పల్లెసీమల్లోని శిష్టాచార కుటుంబాల్లో నివశించే మనుష్యుల భాషలో కథలు రాసారు. తాపీమేస్త్రి, రామదీక్షితులు బి.ఏ., ఇలాంటి తువ్వాయివస్తే, యావజ్జీవం, గూడుమారిన కొత్త రికం, హెూష్యామి, గులాబీ అత్తరు, శుభికేశిర ఆరోహ, వడ్లగింజలు వంటి చక్కటి కథలు రాసారు.

అడవి బాపిరాజుగారు కేవలం కథకుడేకాదు, కవి, చిత్రకారుడు, సంగీతజ్ఞుడు, నవలాకారుడు. వీరి కథలు వీణ, వసుబాలుడు, భోగీరలోయ మొదలైనవి రసావేశం కలిగిస్తాయి.

నోరి నరసింహశాస్త్రిగారు దాంపత్య జీవితం లోని మధురానుభూతిని కథలుగా మలిచారు. గానభంగం, గులాబీపువ్వు, శ్యామసుందరుడు, భవిష్యత్తు వంటి కథలు వీరి నైపుణ్యానికి మచ్చు తునకలు.

పామర జీవితంలోని తీరుతెన్నుల్ని నిశితంగా, పరిశీలించి కథలు రాసిన వారు కవికొండల వెంకటరావు. మట్టెలరవలి, కల-కళ్లు, ముగ్గుల రథం కథాసంపుటాలుగా వెలువడ్డాయి. జమీం దారు, కంఠధ్వని మంచి కథలు.

శ్రీనివాస శిరోమణిగారు భార్య రూపవతి శత్రుః, ఏకాకి, దారిద్ర్యం, పాహిమాం, ధర్మ సంస్థాపనం వంటి కథలు రాసారు. కవికొండల వెంకటసుబ్బయ్యగారు 'ఏప్రిల్‌ఫూల్', 'సుకు మారి'; బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు 'దొంగలు న్నారు జాగ్రత్త', 'కొత్తచిగుళ్లు', 'చిల్లులకంబళి', 'అడవిమల్లె', అమాయకుడు, విశ్వకర్మలాంటి చక్కటి కథలు రాసారు.

వేలూరు శివరామశాస్త్రిగారు అరాచకము, నమశ్శివాయ, కృతి, పద్మాక్షి తన్మయత, ఓరినా యన, డిప్రెషన్ చెంబు వంటి కథల్లో చక్కటి రచనా శిల్పం ప్రదర్శించారు. పాత్రచిత్రణ, సన్ని వేశకల్పన, శీర్షికా శిల్పం మరువలేనివి.

బారిష్టరు పార్వతీశం వంటి హాస్య నవలిక రాసిన మొక్కపాటి నరసింహశాస్త్రిగారు, లక్ష్మి, భిక్షువు, మహత్తు, చిత్రం వంటి కథలు రాసారు. మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబ జీవితానికి అద్దం పట్టే కథ మహత్తు కాంచనవల్లి కనకాంబ గారు 'రాధ' అనే కథ, 'చక్కటి కథలు' కథా సంపుటిని వెలువరించారు.

కనుపర్తి వరలక్ష్మమ్మగారు రెండు కోర్కెలు, పెనషన్ పుచ్చుకున్న రాత్రి, ప్రణయలేఖలు వంటి సామాజిక ప్రయోజనం గల కథలు రాశారు.

పాలగుమ్మి పద్మరాజు గారు రాసిన 'గాలి వాన' కథకు 1952లో అంతర్జాతీయ కథానికల పోటీలో బహుమతి వచ్చింది. తెలుగుకథకు అంతర్జాతీయ కీర్తి, గుర్తింపు తెచ్చినవారు పద్మ రాజుగారు.

విశ్వనాధ సత్యనారాయణగారు 'నీరుణం తీర్చుకున్నా', 'ఏమిటి సంబంధం', 'మాక్లీ దుర్గం లో కుక్క', 'జీవుడి ఇష్టం' వంటి కథలు రాసారు. 'చిన్న కథలు' అనే పేరుతో కథల సంపుటి వెలువ డింది. ఆయన భాష సరళగ్రాంధికం. కథ ఎత్తు గడ, కథాకథనం ఆలోచింపజేస్తుంది.

మాధవపెద్ది గోఖలే గుంటూరు సీమ మాండ లికంలో తెలుగు నుడికారాలతో కష్టజీవుల కథలు రాసారు. 'బల్లకట్టు పాపయ్య', 'మూగ జీవాలు' 'శివరాత్రి తిరుణాళ్లకు', 'అభిమానం', 'పాలెంలో

బొమ్మలాట' మొదలైన కథలలో కథా సన్నివేశాలు, ప్రదేశాలు కళ్లకు కట్టినట్లు రాసారు.

కందుకూరు అనంతం - కరుణకుమార్ పేరుతో 'కయ్యా-కాలువ', 'టార్చిలైటు', 'అంటు జాడ్యం', 'వెంకన్న', 'రిక్షావాలా', 'బిళ్లల మొల తాడు' వంటి మంచి కథలు రాశారు. నిశిత పరిశీలన, ప్రతిభ, కరుణరసం వీరి కథల్లో ప్రతి బింబిస్తుంది. వివిధ ప్రవృత్తులవాళ్లు, రకరకాల మనస్తత్వంగల వారు వీరికథలో పాత్రలుగా కనిపి స్తారు.

తొలిదశలో వెలువడ్డ కథలు నిడివి ఎక్కువ. క్లుప్తత పాటించలేదు. కథలు 15-20 పేజీలుండి రచయిత కథా లక్ష్యం కథ మొదట్లోనో, కథ చివరలోనో చెప్పడం వంటివి కొన్ని కథల్లో గోచరి స్తాయి.

తొలిదశలో స్వాతంత్ర్యోద్యమం, జాతీయోద్య మం, సంఘసంస్కరణలూ ముమ్మరంగా సాగేయి. అటుతరువాత భూపోరాటోద్యమం. స్త్రీల సమ స్యలు, దళిత బడుగు వర్గ ప్రజల సమస్యలు, తెలంగాణా పోరాటం వంటివి సాగేయి. ఉద్య మాల నడుమ సగటు మనిషి ఆవేదన, సమస్యలు కథా సాహిత్యంలో ప్రతిబింబిచాయి. దేశంలో నెలకొని ఉన్న రాజకీయ, సాంఘిక, ఆర్థిక పరిస్థి తులకు స్పందించి ఆయా ప్రాంతాలలోని రచయి తల కథలలో చిత్రీకరించారు.

అయితే తొలిదశలో కథారచయితలు మానవ జీవితాన్ని మాత్రమే స్పృశించారు. అంటే కథలలో సమకాలీన జీవన విధానాన్ని ప్రతిబింబింపజేసే విధంగా మానవజీవితాన్ని యధాతథంగా చిత్రిం చడానికి ప్రయత్నించారు.

మలి దశలో రచయితలు కథా రచనలో సంక్షిప్తత పాటించారు. మానవ జీవితాలను చక్క గా విశ్లేషించారు. మానవ జీవితాల్లో ఎదురయ్యే పలు సంఘటనలను కళాత్మకంగా రూపొందించి పాఠకుల దృష్టిని ఆకర్షించే విధంగా కథలలో చిత్రీకరించారు. సామాజిక రుగ్మతలకు గల కార ణాలను వివిధ కోణాలలో విశ్లేషించి, పాఠకులకు అవగాహన కల్గించారు. మూడవ దశలో రచయి తలు సమస్యలకు పరిష్కారమార్గాలు సూచిం చారు.

స్వాతంత్ర్యోద్యమం - జాతీయోద్యమ కథ లలో అడవి బాపిరాజు గారి 'దేశభక్తి', 'వడగళ్ల వాన', కలవకొలను సదానంద గారి 'తాత దిగిపో యిన బండి', దాశరథి రంగాచార్యుల గారి 'మళ్లీ మహాత్ముడు మనవద్దకు వచ్చేడు', మధురాంతకం వారి 'అజ్ఞాతవాసం', కపిల వెంకట్రావుగారి 'అల్ప సంతోషి', వేలూరి శివరామశాస్త్రిగారి 'అరాచకం' వంటి కథలు పాఠకుల మెప్పు పొంది ప్రజలను చైతన్యవంతుల్ని చేసాయి.

కందుకూరి వీరేశలింగం గారి కాలం నుండీ స్త్రీ సమస్యలకు ప్రాముఖ్యత యీయడం జరి గింది. తల్లిగా, కోడలిగా, అత్తగా, కూతురిగా, వధువుగా, ఇల్లాలిగా, ఉద్యోగినిగా స్త్రీ ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటోంది. స్త్రీల సమస్యల్ని వెలుగులోకి తెచ్చే విధంగా స్త్రీవాద సాహిత్యకథలు వెలువడ్డాయి. గురజాడ, శ్రీపాద, రావూరి ఎన్నో కథలు రాసారు. చలంగారి 'ఓ పువ్వు పూసింది', కవనశర్మగారి 'ఆమె యిల్లు', పి. సత్యవతిగారి 'ఇల్లలకగానే', అబ్బూరి ఛాయాదేవిగారి 'బొర సాల బతుకులు', ఆచంట శారదాదేవి గారి 'ఎర్రకళ్లు', ముప్పాళ్ల రంగనాయకమ్మ గారి 'అదది', తురగా జానకీరాణి 'పరిష్కారం', వాసిరెడ్డి సీతాదేవి 'కొత్త నాన్న' రఘోత్తమరెడ్డి 'జాడ', అల్లం రాజయ్య 'నేల', కాలువ మల్లయ్య 'ఎంగిలి చేత్తో' వంటి కథలు స్త్రీల సమస్యకి అద్దంపట్టేయి. మాదిరెడ్డి సులోచనారాణి, పవని నిర్మల ప్రభావతి, పోలాప్రగడ రాజ్యలక్ష్మి, ద్వివే దుల విశాలాక్షి, కె. రామలక్ష్మి, డి. కామేశ్వరి, ఇల్లిందల సరస్వతీదేవి మొదలగు ఎందరో కథ కులు స్త్రీవాద కథలు రాసారు.

శ్రామిక, కార్మిక, బడుగు వర్గాల, దళిత సాహిత్య కథలు-సాహిత్యం సమాజానికి దర్పణం

వంటిది. సమాజంలో వచ్చిన మార్పులన్నిటికీ సాహిత్యం అద్దం పడుతుంది, మధ్యతరగతి, బల హీన వర్గాల ప్రజల్లో ఆర్థిక సమస్యలు రోజు రోజూ ఎక్కువ అవుతున్నాయి. వారి జీవన పోరాటాన్ని ప్రతిబింబింపజేసే కథలు అనేకం వచ్చాయి. శ్రీపాద వారి 'ఇలాంటి తువ్వాయి', కరుణ కుమార్‌గారి 'కొత్త చెప్పులు', రావిశాస్త్రి గారి ఆరు సారా కథలు ఇలా చెప్పుకోతగినవి ఎన్నో కథలున్నాయి. ఇతివృత్త స్వీకరణలో నిత్యం ఎదురయ్యే సమస్యలు, సంఘటనలు, పొందే అను భూతులు, ఆర్థిక అసమానతలు, అపరాధ పరిశోధనలు, పొందే అనుభూతులు, ఆర్థిక అసమానతలు, అపరాధ పరిశోధనలు, హాస్యం మొదలైనవి తీసుకొని వస్తుగత శిల్పం, వాస్తవి కతా శిల్పం ప్రదర్శించి చక్కటి కథలు రాసారు.

గుడిపాటి వెంకటచలం గారి 'హంపీకన్యలు', 'వెన్నెలతోటలు' 'నేనేం చేసాను', 'అర్థరాత్రి కొత్త చిగుళ్లు', 'కర్మమిలా కాలింది', రావిశాస్త్రి గారి 'జరీఅంచు తెల్లచీర', 'కిటికీ', 'కార్నరు సీటు', 'పువ్వులు', పురాణం వారి 'నీలి', 'డ్రైవరు గురయ్య', 'కలకానిది', తిలక్ 'ఫలితకేశం', 'అద్దంలో జిన్నా', 'కదలేనీడలు', 'సుందరి-సుబ్బారావు', 'ఊరి చివర ఇల్లు', 'కారాగార హింస', 'భయం', 'మహదాశీర్వాదం', చాసో గారి 'ఎంపు', బీనాదేవి 'రిబ్బను ముక్క', 'రాధమ్మ పెళ్లి ఆగిపోయింది', 'ఫస్ట్‌కేసు', 'పెట్టుబడి', 'పిరికివాడి ప్రేమ' చెప్పుకోదగ్గ కథలు. 1935-1960 తెలుగు కథానికకు స్వర్ణయుగం.

కథను నడిపించేది, కథా వస్తువును భరిం చేది, కథాంశాన్ని సూచించే పాత్ర చిత్రణా శిల్పం. "పాత్ర చిత్రణ అంటే పాత్ర యొక్క జీవితంలో ఒక హఠాత్పరివర్తనాన్ని సంక్షిప్తంగానూ, నాటకీ యంగానూ చెప్పడం" అని "జేమ్స్‌లిన్" అభిప్రా యం. కథలో పాత్రలో మార్పు తెచ్చే ఒక సంఘ టన చెప్పడం కథానికకు ముఖ్యం. తొందరగా దాని పరాకాష్ఠను అందుకోడానికి ఇది సహాయ పడుతుంది. కథా కథనంలో పాత్ర చిత్రణకు పరస్పర ప్రత్యామ్నాయాలైన పద్ధతులు రెండు న్నాయి. ఒకటి పాత్రను చూపించడం, రెండు పాత్ర గురించి చెప్పడం.. పాత్రను చూపించడాన్ని నాటకీయ పద్ధతి అంటారు. ఈ పద్ధతిలో రచ యిత పాత్రల మాటలను మాత్రమే వినిపిస్తాడు. వాటి వెనుక గల ఉద్దేశాలు, ప్రవృత్తులు పాఠకుల ఊహకే వదలివేస్తాడు. పాత్రల గురించి చెప్పడం లో రచయిత పాత్రల ప్రవృత్తులను, ఉద్దేశాలనూ వివరిస్తాడు.

పాత్ర చిత్రణా శిల్పం ప్రదర్శించిన బుచ్చిబాబు రచనలు 'ఎల్లోరాలో ఏకాంతసేవ', 'త్రిపుర-పాము', 'భగవంతం కోసం', 'వసుంధరా దేవి', 'పెంజీకటి' 'రవ్వలు' చెప్పుకోదగ్గవి.

శైలి రచయితను గుర్తుపట్టే "గుర్తింపుకార్డు". దీనిని చూపే రచయిత తనను తాను పాఠకులకు పరిచయం చేసుకుంటాడు. సంగీతానికి తాళం ఎంత ప్రధానమైందో కథా రచనకి శైలి అంత ప్రధానమైంది. కథాగమనాన్ని క్రమబద్ధం చేసేది శైలి. గుర్రపు స్వారీ చేసే రౌతుకు కళ్లెం ఏవిధంగా తోడ్పడుతుందో రచయితకు శైలి అదే విధంగా సహకరిస్తుంది.

శైలి ప్రధానంగా భాషకు సంబంధించినది. మాటల్ని తరిమినా, సర్కస్ చేయించినా, నిదా నంగా నడిపించినా, ఆడిస్తూ పాడిస్తూ కుతూహ లంగా దిక్కులు చూస్తూ నడిపించినా తనదైన సొంత ముద్రను చూపించి తనను పరిచయం చేసుకుంటాడు రచయిత. గత వంద సంవత్స రాలలో ఎంతో మంది కథారచయితలు కథా రచనలు చేస్తున్నా, తనదైన ప్రత్యేక శైలి కనబర్చిన వారు కొద్దిమంది మాత్రమే! శ్రీపాద వారు గోదావరి మాండలికం, పోరంకి గోదావరి, తెలం గాణా మాండలికం, కొడవటిగంటి, మాగోఖలే గుంటూరు మాండలికం, మధురాంతకం రాయల సీమ మాండలికం, పురాణం, చాసో, రావిశాస్త్రి, కారా, ఉత్తరాంధ్ర మాండలికం, రావి-ఎన్-

అవధాని విజయనగరం జిల్లా మాండలికం, కాలువ మల్లయ్య, ఐతా చంద్రయ్య తెలంగాణా మాండలికంలో ఎన్నో కథలు రాసి తమదైన శైలి ప్రదర్శించారు. విశ్వనాథ, బుచ్చిబాబు, చలం, ముళ్లపూడి, ఇంద్రగంటి మొదలైన ప్రముఖ రచయితలు సొంతముద్ర ప్రకటించినవారే!

మూడు పేజీలలో చెప్పాల్సిన విషయాన్ని కథలో మూడు ముక్కల్లో ఇమిడ్చి చెప్పాలి రచయిత. అలాంటి నేర్పు, సామర్థ్యం కథకుడికి అవసరం. సంక్షిప్తత, వస్త్వైక్యత, సమగ్రత సాధించడం కోసం రచయిత తనదైన ప్రత్యేక శైలిని ఆశ్రయిస్తాడు.

కథ ఎత్తుగడ అనేది కథలో మొదటి వాక్యం. అది కథామందిరానికి సింహద్వారం వంటిది. ఒక విచిత్రమైన వాక్యంతోనో, ఆశ్చర్యకరమైన సంఘటనతోనో, ఆలోచనలు రేకెత్తించే సంభాషణతోనో కథను ప్రారంభిస్తే అది పాఠకులను ఆకర్షించి, కథను చదివిస్తుంది.

కథానికా సాహిత్యంలో నాలుగు రకాల ఎత్తుగడలు మనకు గోచరిస్తాయి. 1. నాటకీయ ఆరంభం. 2. ఆరంభిక చిత్ర విధానం. 3. కుతూహల పూర్ణ ఆరంభం. 4. ఇతివృత్తాత్మక ఆరంభం.

ఈ నాలుగింటిలో నాటకీయ ఆరంభం ఉత్తమం. కథ ఎత్తుగడలో శిల్పం ప్రదర్శించిన వారు గురజాడ, శ్రీపాద, మల్లాది, మధురాంతకం, వాకాటి, ఇంద్రగంటి, కప్పగంతుల, వేదగిరి రాంబాబు, అవసరాల, రావిశాస్త్రి, చాసో, రావి-ఎన్-అవధాని, బులుసు-జీ ప్రకాష్, దూరి వెంకట్రావు మొదలైనవారు.

కథ ముగింపు - కథ ఎత్తుగడ పాఠకుడిలో ఉత్సుకతను రేకెత్తించి చదివించేదిగా ఉంటే కథ ముగింపు పాఠకుడి మనస్సులో ముద్రపడే విధంగా ఉండాలి. పాఠకుడు ఊహించని విధంగా కొసమెరుపో, మలుపో ఉండాలి. కథ ముగింపు మూడు పద్ధతులుగా చెప్పవచ్చు. 1. లఘుప్రాసరీ ముగింపు. 2. నాటకీయ అంతం. 3. ఇతివృత్తాత్మక అంతం. ఈ మూడు పద్ధతులలో నాటకీయ ముగింపు అన్నిటికంటే గొప్పది. ఇది పాఠకుడి మనస్సుని మధిస్తుంది.

కథ ముగింపులో రచనా శిల్పం ప్రదర్శించిన వారు శ్రీపాద, మల్లాది, రంధి సోమరాజు, తాడిగిరి పోతరాజు, వేదగిరి, బలివాడ, భరాగో, శీలా వీర్రాజు, కేతు విశ్వనాథరెడ్డి, పులికంటి కృష్ణారెడ్డి, ఆదివిష్ణు, కనకప్రవాసి, మునిమాణిక్యం, తాళ్లూరి నాగేశ్వరరావు, బులుసు-జీ-ప్రకాష్, రావి-ఎన్-అవధాని, దేవరాజు రవి, దూరి వెంకట్రావు మొదలగు రచయితలు.

శీర్షికా శిల్పం - చక్కగా ముగించిన కథకి అందమైన పేరు పెట్టాలి. అలంకరించుకున్న ముఖానికి దిద్దుకున్న తిలకం వంటిది. కథకు పెట్టే పేరు కథకు నప్పాలి. అందుకు ఎంతో నేర్పు అవసరం. కథకు పేరు పెట్టడంలో 6 పద్ధతులున్నాయి. 1. అర్థస్ఫోరకంగా. 2. వ్యంగ్య ధోరణిలో. 3. రసాత్మకంగా. 4. భావప్రేరకంగా. 5. ధ్వనిప్రధానంగా. 6. దీప్తిమంతంగా.

కథకు పేరు పెట్టడంలో రచనా శిల్పం ప్రదర్శించిన వారు శ్రీపాద - 'ఎక్కడా లంగరందలేదు', మల్లాది 'సర్వమంగళ', ముని మాణిక్యం 'ఐద్‌నసీహత్', భరాగో 'ఇట్లు మీ విధేయుడు'. కేతు విశ్వనాథరెడ్డి 'జప్తు', ఆదివిష్ణు 'బ్రతక నివ్వండి'. చాసో 'ఎంపు', బి.వి.రమణరావు 'సంధ్యావందన మహాత్యం'.

శీర్షికా శిల్ప ప్రదర్శనలో రచయితలందరూ ఎంతో ప్రగతిని సాధించారు. వందలాది కథకులు కథా సాహిత్య సేవ చేసారు, చేస్తున్నారు. వర్ధమాన కథా రచయితల సాహిత్య సేవ మరువరానిది.

కథా రచనలో ప్రయోగాల విషయంలో అటు రచయితలు ప్రతిభ కనపరిస్తే అందుకు పత్రికల వారు చక్కటి ప్రోత్సాహం కల్పించారు. ప్రయోగాలకు శ్రీకారం చుట్టింది చిత్రగుప్త పత్రిక వారు.

'కార్డు కథల' శీర్షికతో పోస్టుకార్డులో పట్టేంత నిడివిలో కథ రాయించి ప్రచురించారు. తరువాత 'యువ' మాసపత్రికలో కూడా కొడవటిగంటి కుటుంబరావుగారు ఎన్నో గల్పికలు రాసారు. తెలుగు స్వతంత్ర పత్రిక వారు 'స్కెచ్' అని, 'గల్పిక' అనే శీర్షికలతో పొట్టి కథలు ప్రచురించారు. జ్యోతి మాసపత్రిక వారు 'మినీకథలు' ప్రచురించారు. ఆంధ్రప్రభ వారపత్రిక వారు 'ఇన్‌లాండ్' కథలు ప్రచురించారు. ఆంధ్రభూమి వారపత్రిక వారు 'సింగిల్ పేజీ కథలు' ప్రచురిస్తున్నారు. ఈ ప్రయోగాలన్నీ కథలనిడివి తగ్గించడానికి, క్లుప్తత పాటించడానికి.

కథల ప్రయోగాల విషయంలో గత వందేళ్ల లో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి పూర్తి సంభాషణలతో చిన్న కథల్ని రాసారు. ఆ తర్వాత రావి-ఎన్-అవధాని, ఇచ్ఛాపురపు జగన్నాధరావులాంటి వారు కూడా కథను కేవలం పాత్రల సంభాషణల ద్వారా ఆద్యంతంగా నడిపించి, చక్కటి రచనా శిల్పం ప్రదర్శించారు.

కథను పూర్తిగా లేఖల ద్వారా నడిపించడం మరొక ప్రయోగం. డా॥ వేదగిరి రాంబాబు గారు 'అ,ఆ,ఇ,ఈ కథలు' రాసారు.

గొలుసు కథల ప్రయోగం మరొకటి. ఒకే కథను ముగ్గురు లేక నలుగురు కథకులు కథలో కొంత భాగం రాసి లింకు చెడకుండా, కథనం దెబ్బతినకుండా కథను పూర్తి చెయ్యడం.

స్వాతి పత్రిక వారు పాతికేళ్ల క్రితం పత్రికలో కథను చాలా వరకూ ప్రచురించి ముగింపు పాఠకులను తెలియజేయమనేవారు. పాఠకులు సూచించిన ముగింపులను ప్రచురించేవారు. ఒకే కథకు రకరకాల ముగింపులు... ఇదొక ప్రయోగం.

సమీక్ష పత్రిక వారు ఒకే ఇతివృత్తం నలుగురు రచయితలకిచ్చి కథలు రాయించి పాఠకులకు అందించారు. ఆవిధంగా రచయితల రచనా శిల్పానికి ప్రోత్సాహం కల్గించారు. ●

రచయితలకు గమనిక

పత్రికలకు కథలు పంపించేటపుడు హామీ పత్రం పంపించడం అనేది సంప్రదాయంగా వస్తోంది. అయితే కొంతమంది రచయితలు తమ రచనలను ఇష్టానుసారం వివిధ పత్రికలకు పంపించి, యదావిధిగా హామీపత్రం వ్రాసి పంపించేస్తున్నారు.

ఇటీవల 'కథాకేళి'కి ఇటువంటి సంఘటనలు అనేకం తటస్థించాయి. 'కథాకేళి'కి పంపించి, ప్రచురణకు ఎంపికై ఉన్న కథలు మరో పత్రికలో ప్రచురించబడడం లేదా 'కథా సంపుటాల'లో ప్రచురించబడడం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఒక కథ ప్రచురణకు ఎంపికై, రచయితకు తెలియపరిచిన తర్వాత అదే కథను 'దీపావళి కథల పోటీ'కి పంపించడం ఇటువంటి సంఘటనలకు పరాకాష్ట.

సమాజానికి ఉన్నత విలువలు, మంచి మార్గాన్ని చూపించవలసిన రచయితలు తామే బాధ్యతారాహిత్యంగా, నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించడం బాధాకరం. ఇటువంటి రచయితలపట్ల కొంత కఠినంగానే వ్యవహరించాలని 'కథాకేళి' భావిస్తోంది. అందుచేత 'కథాకేళి' నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించే రచయితల రచనలను కనీసం 6 నెలల పాటు నిషేధించాలని నిర్ణయించడం జరిగింది. భవిష్యత్తులో ఈ వ్యవధిని మరింత పెంచే విషయం, నిషేధం విధించబడిన రచయితల వివరాలను పత్రికలో ప్రచురించే విషయం కూడా పరిశీలించబడుతుంది.

పై విషయాన్ని గమనించి రచయితలు తమ రచనలను పంపించేటపుడు తగు జాగ్రత్తలు తీసుకొని, మాతో సహకరించవలసిందిగా కోరుతున్నాం.

- ఎడిటర్

బెల్జియంలో పర్యావరణ సాహిత్యోద్యమం

పర్యావరణ సాహిత్యోద్యమం అనతి కాలంలోనే ఖండాంతరాలకు ప్రాకడం తెలుగువారందరికీ గర్వకారణం. ఒక పక్క మన పాఠశాలల్లో తెలుగు మాట్లాడిన బాలలను శిక్షించడం, వారి మెడలో "నెవ్వర్ స్పీక్ తెలుగు" అని బోర్డు వేళ్లాడదీసి, తరగతి గదిలో అందరిముందూ నిలబెట్టి అవమానిస్తుండడం, పాఠశాల యాజమాన్యాలు వీటిని ప్రోత్సహించడం జరుగుతూంటే మరొకప్రక్క మనరాష్ట్రంలో తెలుగు సాహిత్యంతో ఏం సాధించవచ్చో ఉద్యమసారధి డా॥ ఎన్.ఎన్. మూర్తి వివిధ దేశాలలో – ముఖ్యంగా మనకంటే ఎంతో అభివృద్ధి చెందిన దేశాలలో ఉపన్యాసాల ద్వారా, స్లయిడ్‌షోల ద్వారా వివరిస్తూంటే అక్కడి మేధావులు, విద్యావంతులు, సామాజిక ఉద్యమకారులు, రచయితలు మనరాష్ట్రంలో జరుగుతున్న దానిని శ్రద్ధగా విని అభినందించి, ప్రోత్సహించడం, మరికొన్ని సదస్సులలో కూడా మాట్లాడమని ఆహ్వానించడం... రెండు విరుద్ధమైన సంఘటనలు ఏకకాలంలో కనిపిస్తున్నాయి. మనరాష్ట్రం అంటే వెంటనే తెలుగు భాష విషయం ప్రస్తావనకు వస్తుంది. ఇది అంతరించిపోతున్నదని ఐరోపా దేశస్తులు చెప్పడం మనమందరం ఆలోచించవలసిన విషయం.

'అంతర్జాతీయ వాతావరణంలో మార్పు మహాసభ బెల్జియం దేశంలో అక్టోబర్ 24-27 తేదీలలో జరిగింది. ఐరోపా ఖండానికి చెందిన కొన్ని సంస్థలు సంఘటితంగా దీనిని నిర్వహించాయి. డిసెంబర్‌లో జరగబోయే ఐక్యరాజ్య సమితి వారి వాతావరణంలో మార్పు సదస్సుకు సిద్ధమయ్యే దిశగా దీనిని నిర్వహించారు. ఐరోపా ఖండంలో అనేక దేశాలు ఇలా ముందస్తు సదస్సులు నిర్వహిస్తున్నాయి. ఆగస్ట్‌లో నెదర్లాండ్‌లో సమ్మర్ స్కూల్ జరిగిన విషయం, అందులో మన ఉద్యమం పాఠకులకు విదితమే.

ఈ మహాసభ మామూలుగా ఐదు నక్షత్రాల హెూటళ్లు, విశ్వవిద్యాలయాలలో కాక ఒక నదీ తీరాన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్యాంప్ ఆవరణలో జరిగింది. నాలుగు రోజుల సదస్సులో వాతా



పర్యావరణ సాహిత్యోద్యమం గురించి వివిధ దేశ ప్రతినిధులకు వివరిస్తున్న ఉద్యమసారధి డా॥ ఎన్.ఎన్. మూర్తి.

వరణంలో వచ్చిన మార్పులు, రాబోయే కాలంలో రాబోయే భయంకర మార్పులు, దానివల్ల మానవ జాతికి కలగబోయే నష్టం మొదలయిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో ఇటీవల మన రాష్ట్రంలో వచ్చిన వరద, దానివల్ల కలిగిన నష్టం, గతంలో వచ్చిన సునామి మొదలైన అంశాలు వాతావరణంలో వస్తున్న మార్పుల వల్లనేనని శాస్త్రవేత్తలు ఘంటాపథంగా చెప్పారు.

ఉద్యమసారధి డా॥ ఎస్.ఎస్. మూర్తి ప్రసంగాలు అక్టోబర్ 25,26 తేదీలలో మధ్యాహ్నపు సదస్సులో జరిగాయి. వాతావరణంలో వస్తున్న మార్పులు - భారత దేశంలో పేదప్రజలపై దాని ప్రభావం ఒక రోజు అంశం కాగా మరొక రోజు పర్యావరణ సాహిత్యోద్యమం. డా॥ ఎస్.ఎస్. మూర్తి ఈ ఉద్యమంలో భాగంగా జరుగుతున్న హరిత కత, ఉపన్యాసాలు, విద్యార్థులకు పాఠశాలల్లో శిక్షణ, కళాశాల విద్యార్థులచే చేయిస్తున్న పర్యావరణ ప్రతిజ్ఞలు ఇలా వివిధ అంశాలు స్పృశిస్తూ ప్రసంగించారు. 'ఆంగ్లంరానివారికోసం స్పానిష్, జర్మన్, ఫ్రెంచ్ అనువాదకులను ఏర్పాటు చేసారు. నాలుగురోజుల ఈ సదస్సు రెండు పెద్ద టెంట్‌లలో తక్కువ విద్యుత్ ఖర్చుతో, పర్యావరణానికి ఎలాంటి హానీ జరగకుండా సింబాలిక్‌గా ఈ సభను నిర్వహించడం జరిగింది.

డా॥ మూర్తి ప్రసంగం బెల్జియం, ఆస్ట్రియా, జర్మనీ, ఇంగ్లండ్, ఐర్లాండ్, స్విడ్జర్‌ల్యాండ్, ఫ్రాన్స్, స్పెయిన్, పోర్చుగీస్, లెగ్జంబర్గ్, పోలెండ్, డెన్మార్క్, స్వీడన్ మొదలైన ఇరవై దేశాల నుండి వచ్చిన మేధావులు, పండితులు, పర్యావరణవేత్తలు, పత్రికా ప్రతినిధులు శ్రద్ధగా విని చర్చించారు. సృజనాత్మక పద్ధతుల ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రచారాన్ని చేయడం ప్రపంచంలోనే ఓ అరుదైన సంఘటన అని, ఇది రాబోయే కాలంలో ఎంతో మంచి ఫలితాలను ఇస్తుందనీ అభిప్రాయపడ్డారు.

పర్యావరణ సాహిత్యోద్యమం బ్యానర్‌ని క్యాంప్ ఆవరణలో ఏర్పరచిన ప్రదర్శనలో ప్రదర్శించారు. 'కథాకేళి' మాస పత్రిక కాపీలను అక్కడి ప్రముఖులకు చూపించి వివరించారు. భాష అర్థం కాకపోయినా పత్రిక ముఖచిత్రం, చక్కని ముద్రణ పత్రికలోని అంశాలు... ముఖ్యంగా 'కథాకేళి' పత్రిక పర్యావరణ ఉద్యమంలో భాగస్వామి కావడం పట్ల పలువురు అభినందించారు. ●



సభలో జరిగిన ప్రదర్శనలో పర్యావరణ సాహిత్యోద్యమ బ్యానర్‌ని సందర్శకులకు చూపిస్తున్న డచ్ మహిళ

దీపావళి కథల పోటీ – సమీక్ష

'కథాకేళి' మాసపత్రిక మొదటిసారిగా నిర్వహించిన కథల పోటీ – 'దీపావళి కథల పోటీ' లో వందలాది రచయితలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా అందరికీ అభినందనలు.

'కథాకేళి' ప్రారంభం నుంచీ రచయితల పట్ల గౌరవభావంతో, పక్షపాత రహితంగా వ్యవహరిస్తూ – మంచి కథలను పాఠకులకు అందించాలనే ఏకైక ఆశయంతో కృషిచేస్తున్న సంగతి మీకు తెలిసిందే. కథల పోటీని ప్రకటించిన తరువాత బహుమతి కోసం కథల ఎంపిక ఎలా చేయాలనే విషయంలో కూడా ఒక ప్రత్యేకమైన పంథాని ఆచరించాలనే నిర్ణయంతో ఈ కథల పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించవలసిందిగా ప్రముఖ రచయితలు **శ్రీయుతులు వీరాజీ, రసరాజు, వేదగిరి రాంబాబులను** కోరడం జరిగింది. 'కథాకేళి' సంపాదకవర్గం కోరికను

తెలుగు కథానిక 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరువాత అందులో వైవిధ్యం కాని, విశిష్టత కానీ రాలేదనుకోవడం పొరబాటే అనిపిస్తుంది. 1961 నుంచి 1996 వరకూ పోటీకి వచ్చిన వందల్హాది కథలు చదివాను. నాటికీ నేటికీ శిల్ప పుష్టి అంతగా పెరగలేదు కానీ, వస్తు వైవిధ్యం బాగా పెరిగింది. 'కథాకేళి'కి నేను అనుకున్న దానికన్నా రచనా చాతుర్యం, ఇతివృత్త పుష్టి – రెండూ ఉన్న కథలు మంచి సంఖ్యలో వచ్చాయి. లబ్ధప్రతిష్టులైన రచయితలు కూడా పోటీకి కథలు పంపించి, తమ అభిరుచిని వ్యక్తం చేసారు. ఇది మా రోజుల్లో లేని విషయం. 'కథాకేళి' దీపావళి కథల పోటీకి వచ్చిన కథలు చదివితే రచయితలలో మారుతున్న దృక్పథం కనిపిస్తోంది. సమాజం పరిగెడుతోంది. ఇటీవల ఇతర ప్రక్రియలలో పోటీ అనూహ్యరీతిలో ఉండడం చేత కొత్త రచయితలు వేగాన్ని అందుకోలేకపోతున్నారు. పత్రికలలో అతి తక్కువ సంఖ్యలో కథలు ప్రచురించబడుతుండడం, తమ కథకు అవకాశం ఉంటుందో లేదోనన్న శంక పీడించడం వంటి కారణాల వలన రచయితలు తగినంత ఉత్సాహం చూపించలేకపోతున్నారు. అటువంటి సమయంలో చిన్నదైనా పెద్దదైనా ఒక పోటీ కథను వ్రాసే వారిని వేగపరుస్తుంది, ఉత్సాహపరుస్తుంది.

'కథాకేళి'కి వచ్చిన కథల్లో మామూలుగా ఈతరంలో వస్తున్న 'తల్లిదండ్రుల పట్ల బిడ్డల ఉపేక్షా భావం ఎక్కువవుతోంది' అన్న వస్తువే కాక అనేకానేక అంశాలు... ముఖ్యంగా 'రక్తం తోడేస్తున్న పిల్లల చదువు'లకు సంబంధించి కూడా కథలు వచ్చాయి. హాస్యస్ఫోరకమైన కథలు సమాజానికి చాలా ముఖ్యం. అటువంటి కథలు కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో రావటం విశేషం. నా మటుకు నాకు ఈ పోటీ సంతృప్తినిచ్చింది. దీనిని ఒక కొత్త తరహాలో నిర్వహించిన పత్రికా సంపాదకుల్నీ, బహుమతులు పొందిన రచయితల్నీ, పాల్గొన్న వారందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. జై తెలుగు కథ!

– వీరాజీ

మన్నించి, ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా పూర్తిచేసిన వీరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

కథలను పరిశీలించేటపుడు ఆ కథలో 'కథా వస్తువు, శైలి, శిల్పం' అనే అంశాలకు విడి విడిగా మార్కులు ఇవ్వడం జరిగింది. ముగ్గురు న్యాయనిర్ణేతలూ విడివిడిగా ఇచ్చిన మార్కులను కలిపి, ఆ మొత్తాన్ని బట్టి బహుమతులకు ఎంపిక జరిగింది. అంటే న్యాయనిర్ణేతలకు సైతం ఆ కథ ఎవరు వ్రాసారు, బహుమతి ఎవరికి లభిస్తుందనే విషయం మేము ప్రకటించే వరకూ తెలియదు. మరో విషయమేమిటంటే న్యాయ నిర్ణేతలకు మిగిలిన ఇద్దరు న్యాయనిర్ణేతలూ ఎవరనే విషయం కూడా తెలియదు. ఈ విషయంలో 'కథాకేళి'కి సంపూర్ణ సహకారం అందించిన వీరాజీ, రసరాజు, రాంబాబు గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

జీవితంలో బహుముఖీనంగా ఉన్న కోణాల్ని స్పృశిస్తూ కొన్ని కథలైనా రావటం ఆనందాన్ని కలిగించింది. క్రొత్తక్రొత్త ద్వారాల్ని తెరుచుకొని వచ్చే కథలశాతం ఎప్పుడూ తక్కువగానే ఉంటోంది. 'కథాకేళి'కి ఒకరకంగా మంచి కథలు వచ్చాయనే చెప్పాళి. ఏ రచన అయినా మేల్కొలిపే దిశగా ఉన్నప్పుడే అది పదికాలాల పాటు బ్రతుకుతుంది. మానవీయ మూల్యాల్ని పండించినప్పుడే కథకు ఇతోధికమైన గౌరవం లభిస్తుంది. పరిశీలనకు వచ్చిన కథల్లో కేవలం వాక్యాల్నే పేర్చిన కథలూ లేకపోలేదు. ముగింపులో బిగింపు లేకపోవడం, ఇతివృత్తం మరీ బలహీనంగా ఉండటం, కథనం కుంటుపడటం ఇవన్నీ కథను నిలబెట్టలేవు. కథ నూరు వసంతాల పల్లకీ ఎక్కిన సందర్భంలో – 'కథాకేళి' అందించిన ప్రోత్సాహాన్ని రచయితలు సద్వినియోగం చేసుకొన్నందుకు అభినందనలు.

– రసరాజు

మంచి కథలు వచ్చాయి. కానీ...

పోటీకి మేం ఆశించిన స్థాయిలో కాకపోయినా మంచి స్థాయిలోనే రచనలు వచ్చాయి. మేం ఆశించిన దానికన్నా అధిక సంఖ్యలోనే



కథానిక శతజయంతి సంవత్సరంలో 'కథాకేళి' నిర్వహించిన కథానికా రచన పోటీకి వచ్చిన కథానికల్లో ఎంతో వస్తు వైవిధ్యం కనిపించింది. రచయితలు శిల్పం పట్ల మరికొంత శ్రద్ధ తీసుకుని ఉంటే ఇంకా మంచి కథానికలు వచ్చి ఉండేవని పించింది. శిల్పం పట్ల అవగాహనను పెంచడానికి కథానికా రచనకి సంబంధించిన వర్క్‌షాప్‌లు తరచూ జరపాల్సిన అవసరం ఉందనే విషయం మరోసారి తేటతెల్లమైంది.

వర్క్‌షాప్‌ల నిర్వహణని ఒక బాధ్యతగా చేపట్టాలనుకుంటున్న 'కథాకేళి' నిర్ణయం సరైనదే.

ఒక పోటీ నుంచి 90కి పైగా కథానికలు ప్రచురణకు ఎన్నిక కావడం గొప్ప విషయమే కదా! 'కథాకేళి'కి, పోటీలో పాల్గొన్న రచయిత(త్రు)లందరికీ కథానిక శతజయంతి శుభాకాంక్షలు.

– వేదగిరి రాంబాబు

కథలు వచ్చాయి. మంచి సంఖ్యలోనే సాధారణ ప్రచురణకు అర్హత పొందిన కథలు ఉన్నాయి. కానీ... చిన్న అసంతృప్తి... ఎక్కువ కథలు న్యాయనిర్ణేతల నుంచి సగటున 50 శాతం మార్కులు కూడా పొందలేకపోయాయి. బాధాకరమైన విషయమేమిటంటే ప్రథమ బహుమతి పొందిన కథకు లభించిన మార్కులు 70 శాతం మాత్రమే. ద్వితీయ బహుమతి కథకు 67 శాతం, తృతీయ బహుమతి కథకు 65 శాతం మార్కులు లభించాయి. ఇక కన్సొలేషన్ బహుమతులు పొందిన కథల మార్కులు 61-62 శాతం మధ్యలోనే ఉన్నాయి. మొత్తం మీద 50 శాతం కంటే ఎక్కువ మార్కులు పొందిన కథలు 37 మాత్రమే. 40-50 శాతం మధ్యలో మార్కులు పొందిన కథలు 39 ఉండగా, మిగిలిన కథలన్నీ 40 శాతంలోపు మార్కులే పొందాయి.

భవిష్యత్‌లో రచయితలు కథలపై మరింత ఎక్కువ కృషి చేయాలని చెప్పడం కోసం ఈ వివరాలు ఇస్తున్నాం. అంతేగానీ రచయితలను విమర్శించడం మా అభిమతం కాదు. కొందరు రచయితలు 4,5,6 కథలను కూడా పోటీకి పంపించినప్పటికీ ఒక్కటి కూడా సాధారణ ప్రచురణకు సైతం ఎంపిక కాకపోవడం ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ఎక్కువ కథలు వ్రాయడం కంటే వ్రాసే కథను మరింత బాగా వ్రాయడం కోసం ప్రయత్నించవలసిందిగా ఆయా రచయితలను కోరుతున్నాం. ఒకే కథపై మరింత సమయం వెచ్చిస్తే తప్పనిసరిగా మంచి కథలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఈ కథల పోటీపై, పోటీకి వచ్చిన కథలపై న్యాయనిర్ణేతల అభిప్రాయాలను కూడా ఇక్కడ ఇస్తున్నాం. భవిష్యత్‌లో మరింత మంచి కథలు వ్రాయాలని, సమాజశ్రేయస్సు కోసం కృషి చేయాలనీ రచయితలందరినీ కోరుతూ, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

\- ఎడిటర్



కేంద్ర సాహిత్య అకాడమీ వారి 'శబ్దన' అనువాద కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్‌లో కర్ణాటక రాష్ట్రంలోని షిమోగాలో 'మెథడాలజీ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ప్రీ మోడరన్ ఇండియన్ టెక్స్‌ట్' అనే అంశంపై అఖిల భారత స్థాయిలో సెమినార్ జరిగింది. మన రాష్ట్రం నుంచి శ్రీ వీరాజీతో సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 7 భాషలకు చెందిన 14 మంది సుప్రసిద్ధ రచయితలు, భాషావేత్తలూ ఈ కార్యక్రమంలో పాల్గొని, పత్ర సమర్పణ చేసారు. ఫొటోలో శ్రీ వీరాజీ, ప్రక్కన శ్రీ ఆర్.వి.ఎస్. సుందరం.

ప్రతి అవసరానికి ... ఎన్నెన్నో ... CD లు

తెలుగులో కంప్యూటర్ జాతకం

55 పేజీల పూర్తి జాతకం రు.50/-

ఇ-మెయిల్ ద్వారా రు.30/-

కంప్యూటర్ జాతకం తెలుగుతో సహా పది భారతీయ భాషలలో లభించును. పేరు, పుట్టిన తేది, సమయం, పుట్టిన ఊరు, కావలసిన భాష వివరాలు వ్రాసి, రు. 50/- + పోస్టేజి ఛార్జీల నిమిత్తం రు. 20/- కలిపి ఎం.ఓ. చేయండి.

తెలుగులో కంప్యూటర్ జాతకం సాఫ్ట్‌వేర్స్

ఈ-కుండలి రు. 999, టారెట్ రు. 999, హోరోస్కోప్ ఎక్స్‌ప్లోరర్ రు. 1250, దివ్యదృష్టి రు. 1350, వాక్యం రు. 1950, జైమిని రు. 1999, ప్రోఫెట్ రు. 2500, పరాశర రు. 3500, లియోగోల్డ్ రు. 5500, లాల్ కితాబ్ రు. 1750, రెడ్ ఏస్ట్రో రు. 2500, ముహూర్తా ఎక్స్‌ప్లోరర్ రు. 650, డైలీ యాస్ట్రాలజీ రు. 650

STATE / CBSE

Our Universe 6th-12th	Rs 199
Bio Technology Eng/Tel	Rs.299
Botany 6th-12th Eng/Tel	Rs 299
Chemistry 6th-12th E/T	Rs 299
Electronics from +1 E/T	Rs 299
Geography 6th-12th E/T	Rs.299
Human Body Vol 2. E/T	Rs 299
Human Body 6th-12th	Rs 299
Micro Biology Tel/Eng	Rs 299
Physics 6th-12th Tel/Eng	Rs 299
Vitamins & Minerals E/T	Rs 299
Zoology 6th-12th Eng/T	Rs 299

AP State Inter I/II Eng/Tel

Maths DVD	Rs 299
Physics DVD	Rs. 299
Chemistry DVD	Rs. 299

6th to10th Tel/EM each

Maths/Phy/Chem/Bio	Rs.199

General Knowledge

GK Famous Personalities	Rs 199
GK Fascinating Facts & Wonders of the World	Rs 199
Master Brains G.K. 2 Vol	Rs 199

ఆరోగ్యం

యోగా ఫర్ ఆల్	రు.99
యోగా ఫర్ కిడ్స్	రు.99
యోగా ఫర్ ఒబెసిటి	రు.99
యోగా ఫర్ డయాబెటిక్స్	రు 99
హోమ్ మసాజ్	రు.99
మీ ఇల్లే వ్యాయామశాల	రు.99
ప్రాణాయామము DVD	రు.149
యోగ నిద్ర, ధ్యానం ఆడియో	రు.99

ట్యూటర్స్ తెలుగులో

Computer Hardware	Rs. 199
XP Setup Guide	Rs 199
Flash 8	Rs 299
Photoshop CS 2	Rs 299
3d Studio Max	Rs. 499
Maya	Rs. 499

[illegible]

గీతా మహాయజ్ఞము 70 గం.	రు 299

రామాయణ కథా సుధ

బాలకాండ 22 గం.	రు.199
అయోధ్యకాండ 29 గం.	రు.199
అరణ్యకాండ 22 గం.	రు.199
సుందరకాండ 24 గం.	రు.199
కిష్కింధాకాండ 18 గం.	రు.199
ఉత్తర కాండ 15 గం.	రు.199
యుద్ధకాండ 18 గం.	రు.199
సౌందర్యలహరి 18 గం.	రు 199
త్రిపురా రహస్యము 40 గం.	రు.199
దత్తాత్రేయ చరిత్ర 9 గం.	రు 99
గాయత్రీ మంత్రము 9 గం.	రు 99
గురు తత్త్వము 9 గం.	రు.99
దేవీ సప్తశతి 12 గం.	రు 99
ఉపనిషద్దర్శనము 13 గం.	రు.99
బ్రహ్మసూత్రాలు 12 గం.	రు.99
శివారాధన 11 గం.	రు 99
శ్రీచక్ర ప్రవచనము 4 గం.	రు 99
లలితా సహస్రము 11 గం.	రు 99
శ్రీకృష్ణలీలామృతము 15 గం.	రు.99
శ్రీకైవల్యసారథి 12 గం.	రు.99
దేవీ భాగవతము 12 గం.	రు 99
సాయి చరితము 12 గం.	రు.99
ఆత్మసాక్షాత్కారము 10 గం.	రు.99
భావనోపనిషత్తు 1 గం.	రు.49
సీతాకళ్యాణము 1 గం.	రు 49
వనదుర్గా 1 గం	రు 49

డివోషనల్

మానస సరోవర యాత్ర VCD	రు.99
కనకదురమ్మ వైభవం VCD	రు.99
మనో వికాసం	రు 99
శ్రీవేంకటేశ్వర సుప్రభాతం DVD	రు.99
దేవీ స్వరార్చన Audio	రు.49
Temples of India PC CD ROM	రు.199

సంగీతం, నృత్యం

త్రికాల సాధన	రు.199
72 మేళకర్త రాగాలు	రు.199
సంగీత సాధన సుధ(సర్టిఫికేట్)	రు.199
సంగీత సాధన సుధ (డిప్లమో)	రు.199
కర్నాటిక్ మ్యూజిక్ థీరీ(సర్టిఫి)	రు 199
కర్నాటిక్ మ్యూజిక్ థీరీ(డిప్లమో	రు.199
మనోధర్మ సంగీతము	రు 199
తంబూరా శ్రుతులు	రు 99
కీ బోర్డు ఇండియన్	రు.199
కీ బోర్డు వెస్టన్	రు 199
కీ బోర్డుపై మేళకర్త రాగాలు	రు.199
కీ బోర్డుపై సినీ సాంగ్ నొటేషన్	రు 199
కూచిపూడి నాట్యం DVD	రు.199
కూచిపూడి ఐటమ్స్ DVD	రు 199
భరత నాట్యం DVD	రు 199
జానపద నృత్యాలు Vol 1.2 each	రు.199

[illegible]

తెలుగు రైమ్స్ సిరిసిరిమువ్వలు	రు.99
తెలుగు రైమ్స్ యానిమేషన్	రు.99
సిరిసిరిమువ్వలు 4 సి.డి.ప్యాక్	రు.299
విక్రమాదిత్య 2 సి.డి.	రు.149
ఫ్రూట్ రైమ్స్ యానిమేషన్	రు. 99
యానిమల్ రైమ్స్	రు. 99
చిన్నారి లైవ్ వీడియో	రు. 99
English Rhymes Live	Rs 99
Kindergarten Live Video	Rs 99
K G 4 cds Combo Pack	Rs.299
Painting World PC Soft	Rs 199
My ABCD PC CD ROM	Rs 249
My 123 PC CD ROM	Rs 249

OCCULT SCIENCES

Learn Palmistry Eng/Tel	Rs 299
Learn Vaasthu Eng/Tel	Rs 299
Learn Astrology Eng/Tel	Rs 299

ENGLISH LEARNING

English Nerchukondi 2 Vol each	Rs.149
Learn Grammar Basics	Rs 149
Learn Grammar Adv	Rs 149
Spoken English VCD	Rs 199
Learn to Speak Eng	Rs 249
Cafe English 6 CD's	Rs.750
Telephone English	Rs 295
Good Hand Writing	Rs 199
Oxford Talking Dict.	Rs 399
Cambridge Adv Dict	Rs 399
English Hindi Dict.	Rs.150
Effective Resumes	Rs 149
1001 Business Letters	Rs 149
Word Yo	Rs 99
Flip Words	Rs 99
Power Vocabulary	Rs 149

[illegible]

వేమన నీతి పద్యాలు 2 సి.డి.	రు.199
సుమతి పద్యావళి 2 సి.డి.	రు.199
వేమన, సుమతి 4 సి.డి.	రు.299
డ్రాయింగ్ 2 సి.డి.	రు.199
చదరంగం	రు 199
తెలుగు వ్యాకరణము 3 సి.డి.	రు.299
మేజిక్	రు 199
కరాటే	రు 199
కుంగ్-ఫూ	రు 199
వ్యక్తిత్వ వికాసం	రు 199

మహిళలకు

బ్యూటీ-హోమ్ బ్యూటీషియన్	రు.199
ఎంబ్రాయిడరీ 2 సి.డి	రు.199
మగం ఎంబ్రాయిడరీ	రు 199
ఫ్యాబ్రిక్ పెయింటింగ్ 2 సి.డి.	రు 199
పాట్ పెయింటింగ్	రు.199
టైలరింగ్ కిడ్స్,లేడీస్,జంట్స్	రు 199
హోమ్ నర్సరీ	రు.199
వంటలు బిర్యాని స్పెషల్	రు. 99
వంటలు వెజిటేరియన్	రు. 99

ENTRANCE TEST RUNNER SERIES

BITSAT, AIEEE, EAMCET Eng, Med, PMT, GRE, PG Medical

Test Runner Series features: Unlimited simulated Model & Practice Tests, Strong & Weak Area Analysis, Test Review with more than 25 000 MCQ's in each CD

CHANDU Cliparts & Images

Telugu Cliparts & Image 15 CDs	Rs 1500
Images Collection Each CD	Rs 250

Sangeetha Saadhana Sudha (Book) - Complete Music Guide In English for Theory & Practice useful for Certificate Courses, Diploma, BA Music and MA Music Syllabus - by Manda Krishna Mohan

Published and Marketed by

SPHOORTHI

8, Surya Satya Apartments, Hotel Fortune Murali Park Road
Revenue Colony, Mogalrajapuram, Beside HP Gas, VIJAYAWADA-10
Ph: 0866-6666677, E-Mail. sphoorthipublications@gmail.com

BCi

RNI No. APTEL/2006/18069 Postal Reg. No. VJ/095/2007-09

KRSA10/M193

Panasonic
ideas for life

TRIPLE BENEFIT OFFER

ఎలక్ట్రిక్ కుక్కర్లలో సాటిలేనిది,
లక్షలాది గృహిణుల
విశ్వాసం పొందినది

పానాసోనిక్
ఆటోమేటిక్ కుక్కర్ కొనండి

2 సం॥ వారంటీ

SR - WA 18H / 22H

ముచ్చటగా
3
ఉచిత
బహుమతులు
పొందండి

Extra Cooking Pan
Rs. **300/-**

2 Dish Seperator Pan
Rs. **150/--**

Idly Stand
Rs. **215/-**

మొత్తం విలువ రు. 665/-

BC

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	**KRSA101M123**
పుస్తకం పేరు	కథాకేళి
తారీఖు	**23 February 2025**
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	101
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	1,2
తయారు చేసినది	vedavathi
పేజీలు విడదీసినది	vedavathi
స్కాన్ చేసినది	sharmila
పరీక్ష చేసినది	hema
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	GOOD